నాకు ఇవ్వబడిన ఆజ్ఞ

 సహోదరుడా, నీకు ధన్యవాదములు.

2 శుభ సాయంత్రము. (సహోదరుడా, నీకు ధన్యవాదములు.) ప్రతియొక్కరికి శుభ సాయంత్రము. ఈ రాత్రి ఇక్కడికి రావడం చాలా సంతోషంగా ఉంది; మంచిగా అనిపిస్తుంది. గడిచిన రాత్రి కూటము జరిగినప్పటి నుండి నాకు చాలా మంచిగా అనిపిస్తున్నది. ఆ దయనీయమైన గ్రుడ్డి స్త్రీ తన చూపును పొందడాన్ని చూడటం నాకు ఒక గొప్ప ఆశీర్వాదముగా ఉన్నది. మరియు ఇంకా చాలా మంది---

3 ఈ రోజు నాకు ప్రోత్సాహకరమైన ఒక ఉత్తరం వచ్చింది, బహుశా ఆ స్త్రీ ఇప్పుడిక్కడ ఉండవచ్చును, మొన్నటి రాత్రివేళ కూడిక తర్వాత నిన్న తన పరిసర ప్రాంతములో జరిగిన కొన్ని సంగతుల గురించి అందులో నాకు చెప్పున్నది, చాలా కాలంగా పూర్తిగా చెవిటిదైయున్న ఒక స్త్రీకి ప్రభువు ఏ విధంగా వినికిడిని తిరిగి అనుగ్రహించాడన్నది తెలిపినది, ఆమె——ఆమె, ప్రభువుయొక్క దూత ఆమె ఉన్న ఇంటిలోనికి వచ్చి ఆమెకు వినికిడిని అనుగ్రహించాడని చెప్పిందట. మరియు ఆమె చాలా---దానిని అక్కడ వెనుక వ్రాయడానికి, మేము ఆమె సాక్ష్యాన్ని పొందుకోవాలని కోరుతున్నాము. మరి కావున, అది చాలా మంచిది. మరియు అందుకు మాకు సంతోషంగా ఉంది, నిజంగా చాలా సంతోషంగా ఉంది.

4 మరియు కావున, మేము ఈ కూటమును ఆదివారం రాత్రితో ముగించాలని ప్రణాళిక చేసుకున్నాము, కానీ అలా చేయకపోవడం మంచిదని, బహుశా మనము ఇంకొన్ని రోజులు కొనసాగించడం మంచిదని మేము నిర్ణయించుకున్నాము. మేము---మేము కొనసాగించాలని---[సంఘము చప్పట్లు కొట్టారు——సంపా.] ధన్యవాదాలు. మీకు చాలా ధన్యవాదాలు. మీకు ఎంతో కృతజ్ఞతలు, అది నాకు మంచి అనుభూతిని ఇస్తున్నది.

5 నేను అలా చేయడానికి కారణం ఇక్కడ ఏ సహకారం లేదని కాదు, అయితే సహోదరుడు ఫ్రీమన్ పట్ల ఉన్న గౌరవం వలనేయైయున్నది, మీరు చూడండి, మరియు అతడు కూడికలు నిర్వహిస్తున్న అదే సమయంలో నేను కూడికలు నిర్వహించాలనుకోలేదు. మరియు ఏ విధంగానైనా నేను అతని కూడికకు ఆటంకం కలిగిస్తున్నాననే ఆలోచన నాకు వచ్చినట్లైతే, నేను అలా చేయను. అయితే కొద్దిసేపటి క్రితమే నాకు——నాకు——నాకు ఒక చిన్న సందేశం వచ్చింది, కాబట్టి అది——అది పర్వాలేదని దాని విషయమై, ఇప్పుడు నాకు చాలా ప్రశాంతంగా అనిపిస్తున్నది, కావున---మీకు ధన్యవాదములు. మీకు చాలా కృతజ్ఞతలు.

6 పరిచర్య చేస్తున్న కొంతమంది సహోదరుల మధ్య మా మీటింగులు నిర్వహించబడే విషయంలో చిన్న గందరగోళం ఏర్పడినది, ఫలితంగా మేము ఒకే సమయంలో ఒకే పట్టణంలోకి వచ్చాము. మరియు మేము అలా చేయగోరమని నేను నిశ్చయంగా చెప్తున్నాను. అయితే మేము తొందరపడి మీ మధ్యకు

వచ్చి మరొకరి కూడికల్లో జోక్యం చేసుకోడానికి ప్రయత్నిస్తున్నామని మీరు అనుకోకూడదని మేము కోరుతున్నాము.

7 అయితే అది ఎలాగుందని నేను అనుకుంటున్నానంటే, యాకోబు ఒక బావిని త్రవ్వాడని నేను నమ్ముతున్నాను, మరియు ఫిలిష్తీయులు అతణ్ణి వెళ్ళగొట్టారు, మరియు అతడు దానికి దుష్టత్వము అని పేరు పెట్టాడు; తర్వాత అతడు మరొక బావిని త్రవ్వగా, వారు అతణ్ణి తరిమివేశారు, మరియు అతడు దానికి కలహము అని పేరు పెట్టాడు; కాబట్టి అతడు మూడవ బావిని త్రవ్వాడు, అప్పుడు, "మనందరికీ ఇక్కడ విస్తారమైన స్థలము ఉన్నది" అని చెప్పాడు. కాబట్టి...మీకు ధన్యవాదములు. మీకు చాలా కృతజ్ఞతలు.

8 అయితే, సహోదరుడు ఫ్రీమన్ మరియు నేను ఆ చిన్న పట్టణమైనట్టి, చికాగోలో ఉన్నప్పుడు, మంచిది, నేను దానిని వదిలేశాను, అక్కడి నుండి వచ్చేశాను, మీకు తెలుసు కదా, మరియు మనము...కానీ ఇక్కడ క్యాలిఫోర్నియాలో మనందరికీ స్థలమున్నది, ఇక్కడ మనకు ఒక పెద్ద బావి ఉన్నది. సహోదరుడా, దేవుడు నిన్ను దీవించును గాక. ఈ పట్టణం నాలుగు వందల యాభై చదరపు మైళ్ళ విస్తీర్ణతలో ఉందని ఎవరో నాకు చెప్పారు. కాబట్టి ఇక్కడ చాలా స్థలం ఉన్నది, అవును కదా? అంతేగాక, అనేకమంది రోగులు కూడా, ఉన్నారు, కాబట్టి, వారిలో అనేకులు స్వస్థత కోసం ఇక్కడికి వస్తుంటారు. మరియు దేవుడు మా ఇద్దరికీ, ఇక్కడ గొప్ప కూడికను అనుగ్రహిస్తాడని, మరియు ప్రతి స్థలంలో జరుగుతున్న ఆరాధనలను, మరియు సువార్త ప్రచార సభలను మరియు ప్రతిచోటా సేవకులను ఆశీర్వదిస్తాడని నేను నమ్ముతున్నాను.

9 మరియు రేపు, విశ్రాంతి దినమైయున్నది, దేవుడు ఆయన మహిమార్థమై, దేశములన్నిటిలో, అంతటా అనేక ఆత్మలను అనుగ్రహిస్తాడని మనం ప్రార్థన చేద్దాము. తుదకు, మీకు తెలుసు కదా, మనము త్వరలోనే గృహమునకు వెళ్తున్నాము, మరియు మనమిప్పుడు సిద్ధపడుతున్నాము, కాబట్టి మనము అన్నివేళలా మనల్ని మనం శుభ్రంగా ఉంచుకుందాము, అది ఏ సమయంలో జరుగుతుందో మనకు తెలియదు.

10 మరియు మనం ఆయనను ప్రేమిస్తున్నాము; మీరు కూడా ఆయనను ప్రేమిస్తున్నారని నేను నిశ్చయంగా చెప్పగలను లేకపోతే మీరు ఇక్కడ ఉండేవారు కాదు. మరియు మీరు దేవుణ్ణి ప్రేమించేటటువంటి చిన్న తునక ఏదో మీ హృదయములో ఉన్నది, లేదంటే మీరు అసలు ఇక్కడికి వచ్చియుండేవారు కాదు, మీరు ఇంకెక్కడో ఉండేవారు. కాబట్టి, మీరు ప్రేమిస్తున్నారు గనుక మేము సంతోషిస్తున్నాము.

11 అయితే, నిన్న సాయంత్రం జరిగినది ఒక——ఒక గొప్ప కూడికయైయున్నది, మరియు——మరియు ఈ రాత్రి ఇది ప్రభువు కొరకు మరొక గొప్ప కూడికగా ఉంటుందని మనము ఆశపడుతున్నాము. ఆయన తన ఆశీర్వాదాలను జతచేయును గాక. మరియు ఇప్పుడు, రేపు మధ్యాహ్నం, ప్రభువు చిత్తమైతే, రేపు మధ్యాహ్నం, నేను——నేను మీతో మాట్లాడాలని కోరుతున్నాను, కేవలం, మంచిది, మీరు దానిని ప్రసంగం చేయడానికి ప్రయత్నించడం అని అనవచ్చును. నేను, ఇదివరకు ఒకసారి నేను మీతో చెప్పినట్లుగా, ఒక బోధకునిగా ఉండే విషయానికి వస్తే నేను ఒక అదనపు టైరు లాంటివాడిని, మీకు తెలుసు కదా. అది...మీకు

తెలుసు కదా, మీకు ఒక టైరు పంచర్ అయితే, మీరు వెళ్ళడానికి అదనపు టైరును బిగిస్తారు. కాబట్టి మనము...అయితే ఇక్కడ మనకు ఎటువంటి పంచర్లు కాలేదు; అయినప్పటికీ, ఎలాగైనా, వారు నన్ను ఉపయోగించబోతున్నారు.

12 కాబట్టి రేపు మధ్యాహ్నం...నేను ఎల్లప్పుడూ మధ్యాహ్న సమయములోనే మాట్లాడటానికి ప్రయత్నిస్తాను. మరియు విదేశీ రంగములలో విదేశీ మిషనరీలకు సహాయకరంగా ఉండే మిషనరీ కానుకను ప్రజలు నా కొరకు సేకరిస్తారు. స్వయంగా నేనే మిషనరీ సేవలో పాల్గొనేంతవరకు, మిషనరీలంటే ఏమిటో నాకు అసలు తెలియదు. అది మహిమకరముగా ఉంటుంది, కానీ, ఓ, మై, ఎవరికైనా సహాయం అవసరమైయుందంటే, అది ఆ దూరమైన ఆత్మీయ యుద్ధ రంగాలలో సువార్త ప్రకటిస్తున్న ఆ పేద మిషనరీలకేయైయున్నది, అక్కడ వారు ప్రతిదానికి వ్యతిరేకంగా వెళ్ళవలసియుంటుంది, మరియు ముఖ్యంగా మానవాతీత శక్తులతో పోరాడుతున్న వారికి సహాయం అవసరమైయున్నది.

13 మరియు కాబట్టి, రేపు మధ్యాహ్నం, రెండు గంటల-ముప్పై నిమిషాలకు అని నేను—నేను నమ్ముతున్నాను, సహోదరులారా, అంతే కదా, మనం ప్రారంభించేది...? రేపు మధ్యాహ్నం రెండు-న్నరకు. మీ సంఘంలో ఆ సమయంలో ఆరాధన లేకపోతే, మీరు వచ్చినట్లైతే మేము చాలా సంతోషిస్తాము...ఇప్పుడు, రేపు ఆదివారమైయున్నది, మరియు—మరియు మీ స్వంత సంఘాలలో కూడికలు ఉంటాయి, కాబట్టి మీ స్వంత కూడిక ఏదీ లేని పక్షాన, మీరు ఇక్కడికి వచ్చినట్లైతే, మేము చాలా సంతోషిస్తాము. అవును, మీ స్వంత సంఘంలో మీకు ఒక కూడిక ఉన్నట్లైతే, మీ కూడిక సమయములో మీ స్థానంలో నిలబడటం మీ విధినిర్వహణయై యున్నది, ప్రతి వ్యక్తి తన సంఘము వద్ద ఉండవలసియున్నాడు. కానీ మీకు ఏ సంఘము లేకపోతే, మరియు మీరు...లేదా మీ సంఘములో ఎటువంటి కూడిక లేకపోతే, వచ్చి మాతో ఉండండి. మరలా గుర్తుంచుకోండి, పట్టణమంతటా మరియు ప్రతిచోటా సభలు జరుగుతున్నాయి. మరియు దేవుడు...మరియు దేవుడు కోతలో ఎక్కువ కోతకోయువారిని పంపిస్తాడని ప్రార్థించండి, ఏలయనగా మనకు వారు నిశ్చయంగా అవసరమైయున్నారు.

14 మరియు మన ప్రియమైన ప్రజలలో చాలామంది తమతో కలిసి భోజనానికి రమ్మని నాకు ఆహ్వానాలు పంపుతున్నారు, మరియు—మరియు, ఓ, ప్రతియొక్కరితో నేను అలా చేయగలిగితే బాగుండునని, నేను నిశ్చయంగా కోరుతున్నాను. మరియు నేను ఆ విధంగా చేయడానికి ఇష్టపడతాను, కానీ అది, ఆ విధంగా చేయడం నాకు కొద్దిగా కష్టంగా ఉంటుంది, నేను ఒకరితో వెళ్ళి మరియు ఒకరితో వెళ్ళకపోతే, అది నేను ఆ ఒకరికంటే ఈ ఒకరికి ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చానని వారు అనుకునేటట్లు చేస్తుందేమోనని నేను భయపడుతున్నాను, నేను ఆ విధంగా చేయను. అయితే నేను—నేను మీ అందరినీ ప్రేమిస్తున్నాను, మీరు కూడా నన్ను ప్రేమించాలని నేను కోరుతున్నాను, మరియు మనం ప్రభువును ప్రేమిస్తే, మనము ఒకరి పట్ల ఒకరము ఆ విధంగా భావిస్తాము. కాబట్టి, పిదప మనము...ఏదో ఒక రోజు, నేను మీ అందరితో కలిసి భోజనానికి వెళ్ళబోతున్నాను. ఆమేన్. అది అద్భుతంగా ఉండదా? నేను ఆలోచిస్తూ ఉంటాను, పోరాటమంతా ముగిసిపోయి మరియు ఆ పాగలన్నీ

తొలగిపోయిన తర్వాత, మనము పైకి వచ్చి, మన ప్రియులైనవారిని కలుస్తాము, పిదప ఆయనను కలుస్తాము, ఆ బల్ల వద్ద ఒకరి ఎదుట ఒకరము కూర్చుంటాము. అది అద్భుతంగా ఉండదా? ఆ బల్ల దగ్గర ఒక చంక కర్రయైనా లేదా ఒక చక్రాల కుర్చీయైనా ఎన్నడూ ఉండదు, ఎన్నడూ ఉండదు...ఓ! అది అద్భుతంగా ఉండదా?

15 అప్పుడు మనమందరం ఆ బల్ల చుట్టూ కూర్చొని ఉండటాన్ని మనం చూసినప్పుడు, నేను బల్లకు అవతల ఉన్నవారిని చూసి, మరియు నేను, "మంచిది, సహోదరుడా, దేవుడు నిన్ను ఆశీర్వదించును గాక. మై!" అని అంటాను. మరియు అప్పుడు మనం——మనం కొద్దిగా ఏడుస్తాము. అలా జరుగుతుందని మీరు నమ్మరా? సాధ్యమైతే, ఆనందముతో మనం కొద్దిగా కన్నీళ్ళు విడుస్తాము.

16 మరియు పిదప బల్లయొక్క ప్రథమ స్థానము వద్ద మన రాజు తన మహిమా ప్రభావముతో ముందుకు వస్తాడు, ఆయన మనందరి ప్రక్కనుండి నడిచి వెళ్తుంటాడు, మరియు మనల్ని కౌగిలించుకొని, "నీవు ఎంతో శ్రమపడ్డావు, నా నిమిత్తం నీవు ఎంతో భరించావు," అని అంటాడు. కన్నులనుండి కన్నీరంతటినీ తుడిచివేసి, "ఇప్పుడు, ఇకమీదట ఎంత మాత్రము ఏడ్వవద్దు. మనము——మనము...అంతా అయిపోయినది," అని చెప్తాడు. ఓ, ఆ గొప్ప సమయం! దాని నిమిత్తమే కదా మనం ఇక్కడ ఉన్నాము, కాదంటారా? ఆయన కౌగలించుకొని మరియు, "ఇప్పుడు, ఇక ఏడ్వకుము. ఇక ప్రభువుయొక్క ఆనందములలోకి ప్రవేశించుము, నీవు మంచి పోరాటము పోరాడినావు" అని చెప్తుండగా, ఆయన హస్తముల స్పర్శను అనుభవించడం అద్భుతంగా ఉండదా. కాబట్టి మనము ఇక్కడ ఉండి మరియు ఈ అవకాశమును కలిగియున్నప్పుడే, మనము దానిని ఒక మంచి పోరాటముగాను, ఒక నిజమైన పోరాటముగాను మలచుకుందాము.

17 నేను కొంత లేఖనమును చదువగోరుతున్నాను, మరియు మనము నేరుగా ప్రార్థనా వరుసను ప్రారంభించబోతున్నాము, తద్వారా మనం ఒక మంచి సమయాన్ని కలిగియుండడానికి, ప్రజలను త్వరగా పంపివేయడానికి, ఉదయమున మీ ఆదివారపు పాఠశాలకు మీకు ఆలస్యమవ్వకుండా ఉండటానికైయున్నది. మరియు సాధ్యమైతే, త్వరగా ముగించి పంపివేయడాన్ని అలవాటు చేసుకోడానికి, మేము ప్రయత్నిస్తున్నాము, తద్వారా ప్రజలు పనులకు వెళ్ళి, మరియు మరుసటి రాత్రికి, మరలా తిరిగి రాగలుగుటకైయున్నది.

18 మొదటిసారిగా ఇప్పుడు ఇక్కడున్నవారు ఎంతమంది? మీ చేతులను లెక్కించుదాము, ఇక్కడ...మై! అద్భుతం! ఇక్కడ చేతులు పైకెత్తని, మనమందరము, చప్పట్లతో వారికి స్వాగతం పలుకుదాం...అద్భుతం! అది నిజము. మై, మీరు ఇక్కడికి రావడం మరియు మిమ్మల్ని కలిసి పరిచయం పెంచుకోవడం మాకెంతో సంతోషంగా ఉంది. నేను మీతో కరచాలనము చేసి మిమ్మల్ని స్వాగతించగలిగితే బాగుండునని నేను కోరుతున్నాను. అయితే పరిశుద్ధాత్మయే తన చేతులతో మిమ్మల్ని కౌగిలించుకొని, మరియు, "మీకు——మీకు స్వాగతం అని అంటున్నప్పుడు, అతని ఉద్దేశం ఇదే," అని తెలియజేయాలని నేను ప్రార్థిస్తున్నాను.

19 మరియు ఇప్పుడు, కూడికల విషయమైతే, సాధారణంగా, మనము హాజరయ్యే దైవిక స్వస్థత కూడికల కంటే, మా కూడికలు కొంచెం భిన్నంగా

ఉంటాయి, కొన్ని సంవత్సరాల క్రితం నన్ను కలిసిన ఒక సహజాతీతమైన ఉనికియొక్క నియంత్రణ క్రింద అది జరుగుతుంది. మరియు ఇది ఖచ్చితంగా ఒక బ్యాప్టిస్టు సిద్ధాంతమైయుండగా, నేను...ఒక బ్యాప్టిస్టునైయుండటం గురించి, నేను అనేకసార్లు ప్రస్తావించడాన్ని మీరు వింటూ ఉంటారు, ఇప్పుడు, నేను—నేను ఒక—ఒక బ్యాప్టిస్టును కాను, నేను ఒక—నేను ఒక క్రైస్తవుడను, అంతే. నేను ఒక బ్యాప్టిస్టునైయుండి కూడా, ఒక క్రైస్తవుడనైయుండగలను, అర్థమైందా.

20 అయితే—అయితే ఈ మధ్యనే లిటిల్ రాక్ వద్ద, నేను...ఊతకర్రలతో ఉన్న ఒక వ్యక్తి అక్కడున్నాడు, మరియు అతడు...అనేక సంవత్సరాలుగా వాటిపై ఆధారపడియున్నాడు, అతడు ప్రార్థనా వరుసలోకి వచ్చాడు, మరియు ప్రభువు అతణ్ణి స్వస్థపరిచాడు. ఓ, అతడు ఎంతో సంతోషించాడు! మరియు అతడు ఒక ఊతకర్రను మరొకదానిపై తగిలించి వీధిలో వెళ్తూ, కేకలు వేస్తూ, లిటిల్ రాక్ అంతటా, అందరికీ సాక్ష్యమిస్తూ వెళ్ళాడు.

21 మరియు మరుసటి రాత్రి, అతడు కూడికకు తిరిగివచ్చాడు, మరియు అతడు లేచి నిలబడడి, ఇట్లన్నాడు, "ఇదిగో, సహోదరుడా బ్రెన్హామ్, నీవు ఇట్లు చెప్పడాన్ని నేను విన్నాను...నాకు ఇది అర్థమవ్వడంలేదు." అతడు ఇట్లన్నాడు, "ఇప్పుడు," ఇట్లన్నాడు, "నీవు ప్రసంగించడాన్ని నేను విన్నప్పుడు, నీవు ఒక నాజరీనువని నాకు నిశ్చయత కలిగినది." అతడు అదేయైయున్నాడు. ఇట్లన్నాడు, "నీవు ఒక నాజరీనువని నాకు నిశ్చయత కలిగినది." ఇంకా ఇట్లన్నాడు, "పిదప ఎంతోమంది పెంతెకొస్తు ప్రజలు ఉండటం చూసి, 'కాదు, అతడు ఒక పెంతెకొస్తు' అని నేను అనుకున్నాను. మరి ఇక్కడేమో నీవు ఒక బ్యాప్టిస్టువని నీవు చెప్తున్నావు." అతడింకా ఇట్లన్నాడు, "నాకు—నాకు అది అర్థం కావడంలేదు."

అందుకు నేను ఇట్లన్నాను, "ఓ, నాన్న, అది చాలా సులభం!" నేను ఇట్లన్నాను, "నేను ఒక పెంతెకొస్తు- నాజరీను-బ్యాప్టిస్టును."

22 కావున, అది...అవును. దేవుడు మనందరినీ ప్రేమిస్తున్నాడు. ఆయనయొక్క కుమారుని ద్వారా, రాజ్యములో తిరిగి జన్మించడం ద్వారా మనమందరమూ కుమారులము మరియు కుమార్తెలమైయున్నాము.

23 మరియు కాబట్టి నేను...నిజంగా, నేను...అది...నేను మిషనరీ బ్యాప్టిస్టు సంఘములో అభిషేకించబడ్డాను, మరియు అప్పటినుండి వేరే ఏ సంఘములోను అభిషేకించబడలేదు. అయితే దైవిక స్వస్థత కూడికల విషయానికి వస్తే, నేను దానిని అందరి కొరకు సువార్త సమూహాల బేధము లేనిదిగా, సంఘశాఖ బేధము లేనిదిగా నిర్వహిస్తాను. అసలు...ప్రార్థనా వరుసలో నీవు ఒక మెథడిస్టువా, లేదా బ్యాప్టిస్టువా, లేదా క్యాథలిక్కువా, అని దేవుడు ఎన్నడూ ఎవరినీ ప్రశ్నించడు, మీరు స్వస్థత పొందేది మీ విశ్వాసము ద్వారనేయైయున్నది; మీరు స్వస్థపరచబడినది మీ విశ్వాసం ద్వారనేయైయున్నది.

24 మరియు, అయితే వరములు మరియు పిలుపులు మారుమనస్సుతో సంబంధం లేకుండానే కలుగుతాయని నేను చెప్పినప్పుడు, ఇప్పుడు ఇది కేవలం ఖచ్చితంగా ఒక బ్యాప్టిస్టు సిద్ధాంతమని మీరు అనుకోకూడదని నేను కోరుతున్నాను, అవి దేవునియొక్క ముందునిర్ణయం ప్రకారమైన చిత్తమని నేను నమ్ముతాను.

25 నేను ఒక చిన్న పిల్లవాడిగా ఉన్నప్పుడు...ఈ రోజు...నేను జన్మించినట్టి ఆ చిన్న గుడిసె చిత్రాన్ని గీసిన ఆ స్త్రీకి తెలియజేస్తున్నాను, అది ఎంతో చక్కగా ఉన్నది. మరియు నేను జన్మించినప్పుడు, ఒక సహజాతీతమైన రూపము ఆ గదిలోకి వచ్చినది, సరిగ్గా అక్కడున్న ఆ లైటు దీపములంత పరిమాణములో ఉన్నది. ఈ సమయము వరకు కూడా నా జీవిత దినములన్నిట అది నన్ను వెంబడించినది. అది ఏమిటో నాకు తెలియలేదు. నేను...నా పూర్వీకులు క్యాథలిక్కులైయున్నారు. ఇరువైపుల నుండి, నా తండ్రి మరియు నా తల్లి వైపునుండి నేను ఒక ఐరిష్ వాడనైయున్నాను; మరియు దానికి క్షమాపణ ఉన్నది. కాబట్టి, నేను——నేను—— నేను...మరియు ఎవరో ఇట్లన్నారు, "నీవు ఐరిష్ వాడవైయుండి మరియు కెంటకీకి కూడా చెందియున్నావు గనుక, ఓ, మై, అది విషయాన్ని భయంకరముగా చేస్తుంది." అయితే నేను...కానీ దేవుడు నా పై కరుణ చూపించాడు, మరియు తన కుమారుడైన యేసుక్రీస్తు ద్వారా నన్ను ఒక క్రైస్తవునిగా చేశాడు, మరియు నేనెంతో సంతోషంగా ఉన్నాను. మరియు పిదప నేను ఒక క్రైస్తవునిగా మారినప్పుడు...

26 నేను క్రైస్తవుడిగా మారకముందే, ఒక చిన్న పిల్లవాడిగా ఉన్నప్పుడు, ఇది నా దగ్గరకు వచ్చి, మరియు నాతో మాట్లాడి, మరియు జరగబోయే సంగతులను ముందుగానే నాకు చెప్పేది. సరి, అది నాకు, దాదాపు చచ్చేంత భయం కలుగజేసేది. దాని విషయములో నేను ఉద్రిక్తతకు గురై మరియు వణుకుతూ ఉండేవాణ్ణి. అయితే అది...మొదటిసారిగా ఒక పాదలో, ఒక పాదలో సుడులు తిరుగుతున్న ఒక సుడిగాలివలె అది నాతో మాట్లాడినది, మరియు అది, ఎన్నడూ మద్యపానమైనా, ధూమపానమైనా చేయవద్దని, లేదా ఏ విధంగానైనా నా శరీరాన్ని అపవిత్రపరచుకోవద్దని; నేను ఒక కార్యమును చేయవలసియుంటుందని నాతో చెప్పినది. మరియు నా జీవితమంతటి గుండా, నేను ఒక గౌరవప్రదమైన పురుషునిగా జీవించడానికి ప్రయత్నించాను, మరియు నేను అపార్థం చేసుకోబడ్డాను. మరియు నేను మిగతా బ్రెన్హామ్ల వలె త్రాగలేదు గనుక, మరియు——మరియు మొదలగువాటిని చేయలేదు గనుక, చివరికి నా తండ్రియే నన్ను ఒక పెద్ద ఆడంగివాడినని అన్నాడు. అయితే నన్ను త్రాగనివ్వనిది ఏదో నా హృదయములో ఉన్నది, అది క్రీస్తే. మరియు నేను ఒక ఆలోచనను కలిగియున్నాను, ఈ విషయములో నేను సరి కాకపోవచ్చును, తన ప్రజలు దీని ద్వారా మేలు పొందునట్లు, దేవుడు వారి కొరకు, దీనిని కాపాడుతూవచ్చాడని నేను భావిస్తున్నాను. వేరే ఏ కారణమైనా ఉండగలదని నాకు తోచడంలేదు, ఎందుకంటే స్వభావరిత్యా చూస్తే, నేను దీనికి విరుద్ధమైనవాడను. ఆ విధంగా, నా ప్రజలందరూ మద్యం త్రాగేవారు మరియు మొదలగునవి చేసేవారు. సరిగ్గా ఎలాగుందంటే మీరు ఒక మొక్కజొన్న విత్తనమును నాటితే, అది పసుపు మొక్కజొన్న విత్తనమైతే, అది పసుపు మొక్కజొన్ననే ఉత్పత్తి చేస్తుంది, చూడండి, అయితే ఒక మార్పు అనేది జరిగించబడితే తప్ప అది అట్లే ఉంటుంది, మరి ఈ సమయములో, దేవుడు దానిని చేశాడు.

27 మరియు కావున పిదప తర్వాత, అది——అది నా దగ్గరకు వచ్చేది, మరియు నాతో మాట్లాడి, జరగబోయే సంగతులను నాతో చెప్పేది. సరి, నేను దానికి దూరంగా ఉన్నాను. మరియు నేను మారుమనస్సు పొందిన తర్వాత, నా స్వంత సంఘములో, బ్యాప్టిస్టు సంఘములో, కొందరు సేవకులతో, మరియు

మొదలగువారితో నేను ఈ విషయాన్ని చర్చించాను, మరియు వారు దానికి దూరంగా ఉండమని నాకు సలహా ఇచ్చారు, ఇట్లు చెప్పారు, "దానితో ఎన్నడూ ఎటువంటి సంబంధమూ పెట్టుకోకు, అది తప్పెయున్నది. కాబట్టి, ఏదైనా నీ దగ్గరకు వస్తే," ఇట్లన్నారు, "మేము...ఆ సహజాతీతమైనవాటికి సంబంధించిన దినములు గతించిపోయినవి, మరియు అవి ఆవలి వైపునకు చెందినవి." ఇట్లన్నారు, "మనము వాక్యము ద్వారా జీవిస్తాము."

28 మరి నేను ఒక రోజు అక్షరము చంపును గానీ, ఆత్మయే జీవింపజేయును అన్నదానిని చదివాను. అయితే, నేను—నేను దానిని దూరపరచుకోడానికి ప్రయత్నించాను. నేను దానిని గుర్తించాను, కూర్చొని మరియు నాకు సాధ్యమైనంత శ్రేష్ఠమైన విధానములో దానిని పరిగణించడానికి ప్రయత్నించాను, మరియు నేను ఇట్లన్నాను, "ప్రభువా, నేను తప్పెయుంటే, నన్ను క్షమించుము." మరియు అది గదిలోకి వచ్చినది మరియు ఆ సమయంలో ఒక మానవుడిగా, నడుచుకుంటూ నా దగ్గరకు వచ్చినది, దాదాపు ఆరు అడుగుల ఎత్తు ఉన్నాడు, అయితే ఒలీవ-వర్ణపు చర్ముతో, భుజాల వరకు నల్లని తలవెంట్రుకలు కలిగియున్నాడు, మనుష్యుల బరువు ప్రకారం దాదాపు రెండు వందల పౌండ్ల బరువు ఉంటాడు, మరియు రోగుల కొరకు ప్రార్థించడానికి నేను ఈ లోకములోనికి తీసుకురాబడ్డానని నాతో చెప్పాడు, నేను వారు విశ్వసించేటట్లు చేయగలిగితే మరియు నేను ప్రార్థించేటప్పుడు యథార్థంగా ప్రార్థిస్తే, ఆ ప్రార్థన ఎదుట ఏదియు నిలబడదని నాతో చెప్పాడు.

29 నేను పేదవాడినైయున్నాను అనే ఒక కారణంగా, ఇంకా నేను, విద్యలేనివాడను గనుక, నేను ఆ వ్యక్తిని ప్రశ్నించాను, మరియు నేను, "ప్రజలు నన్ను నమ్మరు" అని అన్నాను. "ప్రజలు నన్ను నమ్మేలా నేను చేయలేను," అని నేను అన్నాను.

30 అప్పుడు నేను రాజుల కొరకు మరియు చక్రవర్తుల కొరకు, మరియు మొదలగువారి కొరకు ప్రార్థిస్తానని ఆయన చెప్పాడు; నేను దానిని నమ్మలేకపోయాను. ప్రాథమిక విద్య గల ఒక అబ్బాయి, మరి రాజుల కొరకు మరియు చక్రవర్తుల కొరకు ప్రార్థించడమంటే, అది నాకు అసలు నమ్మశక్యంగా అనిపించలేదు. అయినను, ఆయన నాకు ఎప్పుడూ ఒక్క తప్పు విషయాన్ని కూడా చెప్పలేదని నాకు తెలుసు, అయితే ఆయన నాకు దగ్గరగా నిలబడియున్నాడు. నేను ఆయన స్వరాన్ని విన్నాను, మరియు సూచకక్రియలను చూశాను.

31 దాదాపు పన్నెండు సంవత్సరాల క్రితం, ఆ సమయంలో నేను ఎక్కడైతే నివసించానో, లేదా మా ఇళ్ళు ఎక్కడైతే ఉండినదో అట్టి ఇండియానా, జఫర్సన్‌విల్ లో జరిగిన నా ఉజ్జీవ కూడికలలో, నేను నా మొదటి గుంపుకు బాప్తిస్మము ఇస్తున్నాను, మరియు ఓహియో నది ఒడ్డున నిలబడియున్నాను...[టేపులో ఖాళీగా ఉన్నది—సంపా.]...అందరూ కూడి వచ్చారు. మరియు నేను బాప్తిస్మమిస్తుండగా, మరి అది జూన్ మాసములో, సాయంత్రము రెండు గంటల సమయమైయున్నది, మరియు స్ప్రింగ్ స్ట్రీట్ అంచున ఓహియో నదిలోని నీటిలో నేను పదిహేడవ వ్యక్తికి బాప్తిస్మమిస్తున్నాను, మరియు ఏదో మాట్లాడటాన్ని నేను విన్నాను, మరియు ఏదో నన్ను ఆవరించడాన్ని నేను అనుభూతి చెందాను.

మరియు నేను పైకి చూశాను, మరియు నేను చూడగా, మహిమ నుండి దిగివస్తూ ఈ సుడిగాలి వంటిది నేను ఉన్న చోటుకు దిగి వచ్చినది.

32 *కొరియర్ జర్నల్* వార్తాపత్రిక దాని గురించి ఒక వ్యాసమును ప్రచురించినది, "నదిలో బాప్తిస్మమిస్తున్న ఒక స్థానిక బ్యాప్టిస్టు సంఘకాపరి మీద ఒక మర్మయుక్తమైన నక్షత్రం ప్రత్యక్షమైంది," అని దానిలో వ్రాయబడినది. అదేమిటో వారికి అర్థం కాలేదు. ఓ, అది నేను ఉన్న చోటుకు వచ్చి మరియు తిరిగి ఆకాశములోనికి వెళ్ళి, మరలా సరిగ్గా నేను ఉన్న చోటుకు తిరిగి వచ్చి, మరియు తిరిగి ఆకాశములోనికి వెళ్ళగా దాదాపు పదివేలమంది ప్రజలు దానిని చూశారు. సరే, నేను...దాని అర్థం ఏమిటని అనేకమంది నన్ను అడిగారు, మరియు నేను, "నాకు తెలియదు," అని చెప్పాను.

33 అయితే పిదప ఇది వచ్చినప్పుడు, మరి ఆయన నాతో చెప్పాడు... ఈసారి ఆయన చూడటానికి, ఆయన ఒక మనిషిగా ఉన్నాడు. ప్రజలు నన్ను నమ్మరేమోనని నేను భయపడుతున్నానని నేను ఆయనతో చెప్పినప్పుడు, నిర్ధారించడానికి, లేదా, వేరే మాటల్లో చెప్పాలంటే, మీకైనా, లేదా ఇంకెవరికైనా నేను సత్యమును చెప్తున్నానని తేటపరచడానికి, ప్రవక్తయైన మోషేకు ఇవ్వబడినట్లు నాకు రెండు సూచనలు ఇవ్వబడతాయని, ఆయన చెప్పాడు. చూశారా? అంతే.

34 ఇప్పుడు, మనుష్యులు ఏదైనా చెప్పవచ్చు, కానీ దేవుడు తిరిగి మాట్లాడి అది సత్యమని చెప్పకపోతే, అప్పుడది సత్యం కాదు; కానీ దేవుడు అది సత్యమని సాక్ష్యమిస్తే, అప్పుడు నేను దానిని నమ్ముతాను; దేవుడు అలా చెప్పినట్లైతే, నేను దానిని నమ్ముతాను. ఇప్పుడు, అది సత్యమని మీరు నమ్మాలని నేను కోరుతున్నాను.

35 మరియు మొదట, ఒక వ్యక్తియొక్క చెయ్యి పట్టుకోవడం ద్వారా నేను వారి వ్యాధులను తెలుసుకుంటానని ఆయన నాతో చెప్పాడు. నేను భక్తిగౌరవముతో ఉండి, అలాగే కొనసాగితే, అప్పుడు ఒక నిర్దిష్ట సమయంలో నేను ప్రజలు తమ గత జీవితంలో ఏమి చేశారనేది, మరియు——మరియు వారి ముందున్న సమయములో ఏమి జరుగుతుంది అనేది తెలుసుకోగలుగుతానని చెప్పాడు.

36 మరియు పిదప నేను కొద్దిసేపు అధ్యయనం చేయగా, నజరేయుడైన యేసు గురించి నేను అనేకసార్లు మాట్లాడే లేఖనాలను ఆయన ప్రస్తావించాడు, ఆయన అపార్థం చేసుకోబడ్డాడని ఎరిగియుండి, అలాగే నేనూ అపార్థం చేసుకోబడతానని నాకు తెలియజేశాడు; మరియు అనేకమంది నన్ను అపార్థం చేసుకున్నారు. అయినప్పటికీ అనేకమంది ఈ వర్తమానమును నమ్మారు గనుక నేను ఎంతో కృతజ్ఞుడనైయున్నాను. మరియు యేసు అపార్థం చేసుకోబడినాడు.

37 ఒకసారి ఒక వ్యక్తి ఆయన దగ్గరకు వచ్చాడు, నతనయేలు వెళ్ళి తన సహోదరుడిని తీసుకొనివచ్చాడు, ఆ విషయాన్నే ఆ దూత నాతో ప్రస్తావించాడు, లేదా——లేదా, ఫిలిప్పు వెళ్ళి నతనయేలును తీసుకొనివచ్చాడు, అతడు వచ్చినప్పుడు, యేసు ఇట్లన్నాడు, "ఇదిగో ఇతడు ఇశ్రాయేలీయుడు, ఇతనియందు ఏ దోషము లేదు!"

అప్పుడతడు ఇట్లడిగాడు, "రబ్బీ, నన్ను నీవు ఎలాగు ఎరుగుదువు?"

అందుకాయన ఇట్లు చెప్పాడు, "ఫిలిప్పు నిన్ను పిలువకమునుపే, నీవు అంజూరపు చెట్టు క్రింద ఉన్నప్పుడే నేను నిన్ను చూసితిని."

38 ఇప్పుడు అతని హృదయమును గమనించండి. ఇప్పుడు అతడు, వెనుకకు తగ్గి, మరియు, "ఇందులో ఏదో యుక్తి ఉన్నది" అని చెప్పియుండగలడు. అలా చేసియుంటే అతడు పొందుకున్న ఆ ఆశీర్వాదమును అతడు ఎన్నడును పొందియుండేవాడు కాదు. అయితే అతడు ఇట్లన్నాడు, "నీవు దేవుని కుమారుడవైన, క్రీస్తువు, ఇశ్రాయేలు రాజువు." మరియు అతడు ఆయనను ఆరాధించడానికి సాగిలపడి, మరియు దేవునికి స్తుతి చెల్లించాడు. యేసు తాను ఏమిటని చెప్పుకుంటున్నాడో ఆయన అదే అయ్యున్నాడని తననుతాను అతనికి నిర్ధారించుకున్న తర్వాత ఆయనను స్వీకరించడానికి అతని హృదయము సిద్ధంగా ఉన్నది.

39 పిదప ఒకసారి, ఒక స్త్రీ బావి యొద్ద ఆయన దగ్గరకు వచ్చినది; మరియు ఆమె ఆత్మను అనుసంధానించడం కొరకు ఆయన ఆమెతో కొంచెంసేపు మాట్లాడినాడు, మరియు ఆయన ఆమెతో మాట్లాడి, ఇట్లన్నాడు, "వెళ్ళి నీ భర్తను తీసుకురా."

ఆమె ఇట్లు చెప్పినది, "నాకు భర్త లేడు."

అందుకు ఆయన ఇట్లన్నాడు, "నీవు సరిగానే చెప్పావులే, నీకు ఐదుగురు ఉన్నారు మరియు ఇప్పుడున్నవాడు నీ భర్త కాడు."

40 అప్పుడామె, "నీవు ఒక ప్రవక్తవని నేను గ్రహిస్తున్నాను," అని మొదలగునవి చెప్పినది. ఆమె వెళ్ళి తన ప్రజలతో ఇట్లు చెప్పినది, "నేను చేసిన సంగతులన్నీ నాతో చెప్పిన ఒక మనుష్యుడిని, వచ్చి చూడండి." ఆమె కొంచెం ఉత్సాహభరితురాలైనది, ఆయన ఆమె చేసిన సంగతులన్నిటిని చెప్పలేదు, అయితే ఆయన ఎరిగియున్నాడు---ఇప్పుడు దీనిని గమనించండి: యేసు ఆ విషయం ఎరిగియున్నట్లైతే, ఆయన అన్నిటినీ ఎరిగియున్నాడని ఆమె గ్రహించినది. చూశారా? అది నిజమే. ఆయన దానిని ఎరిగియున్నట్లైతే ఆయన సమస్తమును ఎరిగియున్నాడు, దేవుడు ఆయనకు బయలుపరచగలడు.

41 ఇప్పుడు మీరు గమనించినట్లైతే, నా ప్రియమైన క్రైస్తవ స్నేహితుడా, దేవుని రాజ్యముకు చెందిన సహపౌరుడా, యేసు భూమి మీద ఉన్నప్పుడు ఆయన తనంతటతానే ఏమియు చేయలేదని, ఆయన కేవలం తండ్రి తనకు దర్శనము ద్వారా చూపించినదానిని మాత్రమే చేశాడని సాక్ష్యమిచ్చాడు. అది సత్యమేనా? అది నిజం. చూశారా? తండ్రి తనకు చూపించినదాని ద్వారా మాత్రమే పనిచేశాడు. చూశారా? ఆయన ఇట్లు చెప్పాడు, "నిశ్చయముగా, నేను మీతో చెప్పునదేమనగా, కుమారుడు తనంతటతాను ఏమియు చేయలేడు, కానీ తండ్రి తనకు దేనిని చూపించునో, కుమారుడు దానినే చేయును."

42 లాజరు మరణించినప్పుడు మీరు గమనించారా? యేసును, లాజరు కొరకు ప్రార్థించడానికి రమ్మని వారు ఆయనకు కబురు పంపారు, కానీ ఆయన రాలేదు, ఆయన కేవలం అలాగే కొనసాగాడు. ఎందుకని ఆశ్చర్యపోతుంటారు. లాజరు మరణించవలసియుందని ఆయనకు ఒక దర్శనము వచ్చినది. కాబట్టి ఆయన అలా కొనసాగినప్పుడు, మీరు గనుక లేఖనములను జాగ్రత్తగా గమనించినట్లైతే,

ఆయన అలాగే వెళ్తూ ఉంటాడు, వారు మరలా కబురు పంపారు, కానీ ఆయన అసలు రాలేదు, మరియు అలాగే కొనసాగుతూ ఉంటాడు. తర్వాత ఆయన... కొద్ది సమయం తర్వాత ఆయన, "మన స్నేహితుడైన లాజరు నిద్రించుచున్నాడు" అని అన్నాడు. లేదా, "అతడు మరణించాడు" అని అన్నాడు, స్పష్టమైన మాటలలో ఆయన వారికి చెప్పాడు. మరియు అయితే ఆయన ఇట్లు చెప్పాడు, "కానీ మీ నిమిత్తము, నేను అక్కడ లేకపోయినందుకు నేను సంతోషిస్తున్నాను, అయితే నేను వెళ్ళి అతణ్ణి నిద్ర లేపుదును."

43 ఇప్పుడు, యోహాను 5:19లో ఆయన మాటల ప్రకారంగా, జరగబోతున్నదానిని తండ్రి ముందుగానే ఆయనకు చూపించాడు, ఎందుకంటే, "తండ్రి తనకు చూపించినదానినే తప్ప కుమారుడు తనంతటతాను ఏమియు చేయలేడు" అని ఆయన చెప్పాడు. అది నిజమేనా? మరియు సమాధి వద్ద, ఆయన ప్రార్థనను గమనించండి. "మీరు రాయిని తీసివేయండి," అని ఆయన అన్నాడు. అయితే అతడు లేవబోతున్నట్లైతే, రాయిని తీసివేయడం ఎందుకు? ఆ స్త్రీలు చేయవలసింది ఏదో ఉన్నది, మీరు గమనించండి. "రాయిని తీసివేయండి," అని ఆయన చెప్పాడు.

44 మరియు ఆయన ఇంకా ఇట్లన్నాడు, "తండ్రీ, నీవు ఇదివరకే నా మనవి ఆలకించినందుకు నేను నీకు కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. అయితే చుట్టూ నిలబడియున్న వీరి నిమిత్తము నేను దీనిని చెప్పాను." కేవలం ఒక సాధారణ ప్రార్థన, మరియు ఎల్లప్పుడూ...కేవలం వారికి తెలియజేయడానికి దానిని చెప్పాడు, పిదప ఆయన లాజరును మృతులలో నుండి—నుండి పిలిచాడు.

45 ఇప్పుడు, అదే...మరియు మన బోధకుడు ఆ కార్యములను చేయడంలో, మరియు ఆ విషయాలను ముందుగా తెలియజేయడంలో, మరియు తండ్రి తనకు చూపించినదానిని మాత్రమే చెప్పడంలో, కేవలం...మరి ఒకసారి రెండు గాడిదపిల్లలు ఎక్కడ కట్టివేయబడియున్నవో ఆయన ఎరిగియున్నాడు; అలాగే ఒక మేడగది సిద్ధపరచబడవలసియున్నదని మరియు ఒక మనుష్యుడు నీటి కుండను మోసికొని వస్తుంటాడని ఆయన ఎరిగియున్నాడు.

46 సరి, నేను ఒక మృతాత్మవాదినని నాపై ఆరోపణలు చేశారు, నేను ఆత్మలకు మధ్యవర్తినని నాపై ఆరోపణలు చేశారు. మరియు ఈ మధ్యనే ఎవరో నాతో చెప్పారు...ఇట్లన్నారు, "నీవు దీనికి చెందియున్నావా..."

47 "**నేను ఉన్నవాడను**," అనే పేరు లేదా అటువంటి ఏదో ఒక పేరుగల సంఘపు గుంపు ఎప్పుడైనా ఉన్నదా?

"**నేను ఉన్నవాడనా**," అని ఎవరో నన్ను అడిగారు.

"కాదు, **ఆయన ఉన్నవాడు,** మరియు నేను ఆయనయొక్క సేవకుడను," అని నేను చెప్పాను.

అతడు ఇట్లన్నాడు, "ఆ **ఉన్నవాడు** అనే గుంపు ఉండిన చోటే నీవు కూటమును నిర్వహిస్తున్నావు కదా?"

అందుకు నేను, "**ఉన్నవాడు** ఇంకను ఉన్నాడు" అని చెప్పాను. **ఉన్నవాడు,** అది మన ప్రభువైన యేసు, మన—మన దేవుడు, ఆయనయొక్క తండ్రియై యున్నాడు, "**ఉన్నవాడను నేనే**."

48 ఇప్పుడు, ప్రియమైన క్రైస్తవ స్నేహితుడా, అది అపార్థం చేసుకోబడినది, దేవుని కృపను బట్టి, నేను—నేను—నేను—వాటిలో ఏదీ కాదు, నేను—నేను మీ సహోదరుడను, నేను మీ సహోదరుడను. ఏదో గొప్ప, శక్తివంతమైన బోధకునివలె నేను గంభీరంగా మాట్లాడి, అన్నిటిని పడద్రోసి, మళ్ళీ నిర్మించి, కుదిపివేయగలవాడిని కాకపోవచ్చును, అలాంటి బోధకుడినని నేను చెప్పుకోను. మరియు నా బిడియం విషయమైతే, దానికి నేను ఏమీ చేయలేను, దేవుడు నన్ను ఆ విధంగా చేశాడు, నేను—నేను కేవలం నేను ఏమైయున్నానో అలాగే ఉండవలసియున్నాను. అంతే. మరియు ఆయన నన్ను ఎలా ఉండాలని కోరుతున్నాడో, నేను అలాగే ఉండవలసియున్నాను. మరియి ఆయన చేయమని చెప్పినదానినే నేను చేస్తాను. మరియు, మొదట్లో, అది నాకు బాధ కలిగించేది...

49 ఒకసారి కొంతకాలం క్రితం క్లీవ్‌ల్యాండ్‌లో జరిగిన ఒక కూడికలో, ఒక నల్లజాతీయుడు నా దగ్గరకు వచ్చి, "నా జాతకం చెప్పించుకోవడానికి నేను ఒక ప్రార్థనా కార్డు పొందవచ్చా?" అని అడిగాడు.

50 ఓ, మై! నాకైతే, అది...ఆ దయనీయమైన సహోదరుని విషయంలో దేవుడు దానిని అతనిపై నేరముగా ఎంచకూడదని నేను ప్రార్థిస్తున్నాను, అతడు మత్తులో ఉన్నాడు, కానీ అతడు—అతడు...దేవుడు అలా చేయడని నేను నమ్ముతున్నాను. గుర్తుంచుకోండి, అక్కడ మీరు పరిశుద్ధాత్మను దూషించినట్లవుతుంది, మీరు చూడండి. చూశారా?

51 అయినను, స్నేహితులారా, దేవుడు కలిగియున్న దేనినైనా సరే మాదిరిగా చేసుకోడానికి, లేదా అనుకరించడానికి సాతానుడు ఏదో ఒకదానిని కలిగియుంటాడు, వాడు కలిగియున్నవాటన్నిటితో, వాడు వాటితో దేవుడిని అనుకరించాల్సిందే. అయితే ఒక—ఒక నకిలీ ఉందంటే, అది తయారు చేయబడటానికి దానికి ఆధారమైన ఒక అసలైనది ఎక్కడో ఒక దగ్గర ఖచ్చితంగా ఉండవలసియున్నది, లేదంటే అది ఒక నకిలీ అవ్వదు. అది నిజమేనా? మీ దగ్గర ఒక నకిలీ డాలరు ఉందంటే, మరి, ఎక్కడో ఒక దగ్గర ఒక అసలైన డాలరు ఉండవలసియున్నది, లేదా అలా కాకపోతే, అదే అసలైన డాలరు అవుతుంది, చూడండి, మరియు అది నకిలీ డాలరు అవ్వదు.

52 అయితే యేసు కూడా, అపార్థం చేసుకోబడ్డాడు. ఆయన సిలువవేయబడ్డాడు. వారు ఆయనను బయెల్జెబూలు అని పిలిచారు; మరియు బయెల్జెబూలు అంటే: ఒక సోదె చెప్పువాడైయున్నాడు, లేదా దయ్యమైయున్నాడు. బయెల్జెబూలు ఒక దయ్యమని మీకు తెలుసా? దయ్యములకు అధిపతియైయున్నాడు. మరియు ఆయన చేసే కార్యం గురించి, ఆయన—ఆయన జరగబోవు సంగతులను ముందుగా చెప్పడం మరియు జరుగబోయే సంగతులను ముందుగా చూడటం వంటి ఆయన క్రియలు గురించి, మరియు ఆయన దయ్యములను వెళ్ళగొట్టిన విషయం గురించి, దయ్యములకు అధిపతియైన, బయెల్జెబూలు శక్తి ద్వారా వాటిని చేశాడని వారన్నారు. ఆయన శక్తి ప్రవక్తలందరికంటే ఎంతో అధికమైనదని వారికి తెలుసు, ఆయన ప్రవక్తలందరికంటే ఎంతో ఉన్నతమైన స్థాయిలో ఉన్నాడని వారికి తెలుసు, ఎందుకంటే ఆయన సమస్తమును ఎరిగియున్నాడు మరియు గ్రహించాడు, మరియు ఆయన చెప్పినట్లే, తండ్రి ఆయనతో ఉన్నాడు మరియు

మొదలగునవి జరుగుతూ ఉన్నాయి, మరియు యేసు చెప్పేదంతా సత్యమని దేవుడు ధృవీకరిస్తూ ఉన్నాడు. కానీ "ఆయన బయెల్జెబూలు అయ్యున్నాడు, దయ్యములకు అధిపతి ద్వారా ఆయన దయ్యములను వెళ్ళగొడుతున్నాడు," అని అన్నది వెలుపలి సార్వత్రిక ప్రపంచమేయైయున్నది, మతసంబంధమైన ప్రపంచమేయైయున్నది.

53 అయితే మీరు గమనించారా? ఆ దయ్యములు ఆయనకు ఎదురైనప్పుడు, అవి, "నీవెవరో మాకు తెలుసు, నీవు దేవుని కుమారుడవు" అని చెప్పాయి. అది నిజము. మరియు అవి ఆయన అధికారమును తప్పక గుర్తించవలసియున్నది.

54 ఇప్పుడు, "వారు ఇంటి యజమానునికే బయెల్జెబూలు అని పేరు పెడితే, ఆయన శిష్యులకు వారు ఇంకెంత ఎక్కువగా పేరు పెడతారు?" నేను ఏమి చెప్తున్నానో మీకు అర్థమవుతుందా?

55 మరియు తప్పు చేయడానికి నేను—నేను ఇక్కడికి వచ్చాను అనే అభిప్రాయాన్ని నేను ఎవరికీ కలిగించలేదని ఆశిస్తున్నాను. నేను—నేను ఒక మోసగాడిగా ఉండటానికి ప్రయత్నించడం కంటే ఇంటికి వెళ్ళి అసలు ఏ ప్రయత్నమూ చేయకుండా ఉండటానికే ఇష్టపడతాను.

56 ఈ మధ్యనే ఒక రాత్రి ఒకరు ఈ భవనములో ఉన్నారు, నేను మోసగాడిననే, ఒక గొప్ప, బలమైన భావనను వారు కలిగియున్నారు. మరియు నేను దానిని ఎరిగియున్నాను, నేను దాని గురించి నా కుమారునితో చెప్పాను. మరియు ఈ రోజు దానిని నిర్ధారించినట్టి ఒక ఉత్తరము ఒక స్త్రీ నుండి వచ్చినది, నా కుమారుడు చూసి, "నాన్నా, దానిని చూడండి. మీరు చెప్పినట్లుగానే ఉంది..." అని అన్నాడు.

నేను ఇట్లన్నాను, "ఖచ్చితంగా. అది రాబోతుందని నాకు తెలుసు, చూడు, ఎందుకంటే అది వస్తున్నదని ఆయన నాకు చూపించాడు." నేను ఇంకా ఇట్లన్నాను, "ఆ రాత్రి ఆయన అక్కడ ఉన్నాడు."

57 ఆ వెనుక కూర్చునియున్న ఆ పురుషునితో, "నేను ఒక మోసగాడిని కాను," అని నేను గట్టిగా చెప్పడం మీరు విన్నారా? అతడు అలా అనుకుంటున్నాడని నాకు తెలుసు, నేను ఒక నకిలీవాడినని అన్నాడు. సరే, నేను నకిలీవాడినైతే, వచ్చి నేను తప్పు అని నిరూపించండి, అది—అది సరియైన విధానమైయున్నది. చూశారా?

58 సరిగ్గా మీరు ఒక క్రైస్తవుడైయున్నట్లే, నేను—నేను—నేను కేవలం ప్రభువుయొక్క సేవకుడిని తప్ప మరేమియు కాదు. చూశారా? మరియు నా అంతట నేను ఏమీ చేయలేను, ప్రభువు నాకు చూపించేదానిని మాత్రమే, నేను చేయగలను, ఆయన నాకు చేయమని చూపించినదానిని మించి నేను ఏమీ చేయలేను. మరియు ఈ దర్శనాలలో, జరుగనైయున్న సంగతులను ఆయన నాకు చూపిస్తాడు, ప్రజలు చేసిన విషయాలను ఆయన నాకు చూపిస్తాడు.

59 దాదాపు, మొదటి రెండు సంవత్సరాలు, లేదా, రెండు సంవత్సరాల కంటే కొంచెం ఎక్కువ, అంటే సుమారు మూడు సంవత్సరాల వరకు, నేను ఒక వ్యక్తియొక్క చెయ్యిని పట్టుకున్నప్పుడు మాత్రమే చెప్పగలిగేవాడిని మరియు అది చెయ్యి మీద ఒక వింతైన రూపాన్ని చూపించేది. మరియు బహుశా అది కొద్దిగా గందరగోళం కలుగజేస్తుందని దేవుడు ముందుగానే ఎరిగియున్నాడు. అది పర్వాలేదంటే నేను నా హృదయములోనుండి ఒక విషయమును చెప్పవచ్చా?

చూశారా? ఆ తర్వాత చాలా మంది ప్రజలు బయలుదేరి మరియు వారి చేతుల్లో వింతైన అనుభూతులను పొందారు, మీకు తెలుసు కదా, మరియు వారు మన చేతిలో కలిగే ఏదో ఒక అనుభూతి ద్వారా మనము ప్రజలను స్వస్థపరుస్తామని అనుకుంటూ తప్పుడు అభిప్రాయానికి వచ్చారు. అనేకులు నా దగ్గరకు వచ్చి, "సహోదరుడా బ్రెన్హామ్, నాలో స్వస్థపరిచే శక్తి ఉందేమో ఒక్కసారి ముట్టుకుని చూడండి" అని అడిగేవారు.

60 కలిగిలేరు, ఇప్పుడు నేను మీతో చెప్తున్నాను, మీరు దానిని కలిగిలేరు. ఉన్నటువంటి ఒకేఒక్క స్వస్థపరిచే శక్తి యేసుక్రీస్తులోనే ఉన్నది. అది నిజము. అంతే. ఇక అంతే! మీరు చేయగలిగే ఒకే ఒక్క పని ఏమిటంటే ప్రజలకు దానిని సూచించడమే. మరియు నేనైనా, లేదా ఇంకెవరైనా చేయగలిగే ఒకే ఒక్క పని ఏమిటంటే ప్రజలకు వారిని ఇదివరకే స్వస్థపరిచినట్టి యేసుక్రీస్తును చూపించడమే. కల్వరి వద్ద ఆయన మరణించినప్పుడు, ఆయన అత్యున్నతమైన మూల్యమును చెల్లించాడు. ఆయన చెల్లించాడు...కల్వరి వద్ద ఆయన వేటికొరకైతే మరణించాడో అట్టి విమోచనా ఆశీర్వాదములన్నిటికి ఇదివరకే దేవుని యెదుట వెల చెల్లించబడినది, ఆ ఋణము పూర్తిగా చెల్లించబడినది, మరియు దేవుని యెదుట మీరు క్షమించబడ్డారు, మీరు తాకట్టు దుకాణము నుండి విడిపించబడ్డారు. అది నిజము. మీరు చేయవలసిన ఒకేఒక్క పని ఏమిటంటే, క్రీస్తుయందు విశ్వాసమును అంగీకరించి, మరియు ఆ తాకట్టు దుకాణము నుండి బయటకు నడిచి రావడమే, అంతే.

61 ఆయనే మన బంధువుడగు విమోచకుడైయున్నాడు. అది నిజము కాదా? మన స్థానమును తీసుకోడానికి, మనకు ఒక బంధువుడవ్వడానికి దేవుడు శరీరములో ప్రత్యక్షపరచబడ్డాడు. రూతు గ్రంథములో, మరియు నిర్గమకాండములో, మరియు మొదలగువాటిలో ఉన్నట్లే ఉన్నది, మనం ఏ విధంగా దేవునికి బంధువులమౌతామో అవి బోధిస్తాయి, ఉపదేశిస్తాయి, మరియు దేవుడు దిగివచ్చి ఆయనయొక్క కుమారుడైన, క్రీస్తుయేసులో నివసించి, మనకు బంధువుడయ్యాడు. మరియు ఆయనే మన బంధువుడగు విమోచకుడైయున్నాడు. మరియు ఇశ్రాయేలు పురముల ఎదుట ఒక బహిరంగ సాక్షము ఇవ్వబడవలసియున్నది, బోయాజు తాను నయోమిని పూర్తిగా విమోచించాడని చూపించడానికి, తన చెప్పులను తీశాడు, మరియు నయోమిని విమోచించడంలో, వధువైయున్న రూతును అతడు పొందుకున్నాడు.

62 మరియు యేసు, ఆయన ఇశ్రాయేలును విమోచించినప్పుడు, ఆయన అన్య వధువును పొందుకున్నాడు. ఆయన బహిరంగ సాక్షమును ఇచ్చాడు: సరిగ్గా యెరూషలేము పురముల ఎదుట, ఆయన ఒక ధ్వజముగా ఆకాశముకు భూమికి మధ్యన పైకెత్తబడ్డాడు. మరియు అక్కడే ఆ గొప్ప వెల చెల్లించబడినది, అక్కడే మనము విమోచించబడ్డాము. మరియు పోగొట్టుకోబడిన మన స్వాస్థ్యమంతా, మన ఆరోగ్యము, మన బలము, మన రక్షణ, వెనుక అక్కడ పతనములో మనం పోగొట్టుకున్నదంతా కల్వరి వద్ద విమోచించబడినది. విషయం అదేయైయున్నది.

63 మరియు నా సహోదరుడా, సహోదరి, మీరు ఎంత అందంగా ప్రార్థన చేస్తారనేది, లేదా మీరెంతగా ప్రాయశ్చిత్త కార్యములను చేస్తారనేది కాదు గానీ, మిమ్మల్ని ముందుకు తెచ్చేది ఆయన మీ కొరకు దానిని చేశాడని నమ్మడానికి మీరు

కలిగియున్న విశ్వాసమేయైయున్నది. అది నిజము. ఈ రాత్రి ప్రతీ పాపి యెహోవా దేవుని దృష్టిలో రక్షించబడినవారేయై యున్నారు, కానీ మీరు దానిని అంగీకరించి, మరియు దానిని నమ్మి, మరియు దానిని ఒప్పుకునేంతవరకు అది మీకు ఏ మేలు చేయదు, మరియు అప్పుడు దేవుని ఎదుట దానిని సరిచేయడానికి ఆయన మీ ఒప్పుకోలునకు ప్రధానయాజకుడైయున్నాడు.

64 మరియు ఏ విమోచనా ఆశీర్వాదమైనా అంతే, మీరు అలసిపోయినట్లైతే: "మన అతిక్రమ క్రియలనుబట్టి ఆయన గాయపరచబడెను; మన దోషములనుబట్టి నలుగగొట్టబడెను; మన సమాధానార్థమైన శిక్ష ఆయన మీద పడెను; ఆయన పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలిగెను." అది ఇదివరకే జరిగించబడినది, మీరు కేవలం దానిని అంగీకరించండి.

65 ఇప్పుడు, ఒక సేవకుడు వాక్యమును తీసుకొని మరియు దానిని వివరించగలడు. నాకు విద్య లేదు, వాక్యము గురించి నాకు ఎక్కువగా తెలియదు, రక్షణ ప్రణాళిక గురించి మరియు దేవుడు నాకు బయలుపరచిన సంగతుల గురించి మాత్రమే నాకు తెలుసు. అవి నాకు సెమినరీ ద్వారా గాని లేదా బోధల ద్వారా గాని ఎన్నడూ రాలేదు, అవి ఆత్మయొక్క ప్రత్యక్షత ద్వారా మాత్రమే వచ్చాయి. మరియు నేను ఎరిగియున్నవి, మరి వాటిని దేవుడే నాకు ఇచ్చాడని నాకు తెలుసు. మరియు పిదప, వాక్యము గురించి ఎక్కువగా తెలియనందున, నేను మీతో సత్యమునే చెప్తున్నానని మీకు ధృవీకరణగా ఉండునట్లు దేవుడు ఈ ఇతర సంగతులను అనుగ్రహించాడు.

66 మరియు దేవునికి తెలుసు...నేను లక్షల కొలది ప్రజల ఎదుట బోధించాను, అయితే ఆ కార్యములో నా పాత్ర ఉందని నేను ఎన్నడూ చెప్పలేదు. మరి ఆ మహిమంతా, ఆ వెనుక మిమ్మల్ని విమోచించినట్టి, దేవుని కుమారుడైన యేసుక్రీస్తుకే చెల్లుతుంది. మరియు ఆయన మాట్లాడి చెప్పిన కొలది మాత్రమే నేను మాట్లాడి చెప్పగలుగుతాను. మరియు ఈ రాత్రి, నేను ఈ భవనమును విడిచి మరియు ఎన్నడూ తిరిగిరాని పరిస్థితి ఉన్నట్లైతే, కూడికలలో ఉన్న మీరు సాక్షమివ్వాల్సియుంటుందని నేను నమ్ముతున్నాను, దేశమంతటిలో ఎక్కడైనా లేదా దేశమునకు వెలుపల ఎక్కడైనా గాని ఈ విషయమును ఎరిగియున్నవారు, మరి అదేమిటంటే ఒక రోగితో నేను కూర్చున్నప్పుడు, వారు ఎవరైనా గానీ, ఎప్పుడైనా గానీ లేదా ఎక్కడైనా గానీ...

67 ఈ మధ్యనే ఇక్కడ ఒక పార్కులో నేను కలిసిన ఒక స్త్రీ విషయమువలె ఉన్నది, ఆమె పార్కులో అవతల నుండి వస్తున్నది, ఆమె ఇలినాయిస్ నుండి వచ్చినది, మరియు ఆమె ఎంతో అనారోగ్యముతో ఉన్నది, మరియు ఆమె పార్కులో అవతల నుండి ఇవతలకు వచ్చి, మరియు ఆమె, "ఓ, సహోదరుడా బ్రెన్హామ్," అని అన్నది, మరియు ఆమె అక్కడికి వచ్చినది, మరియు నేను ఆమె ప్రక్కన కూర్చున్నాను. మరియు అక్కడ పరిశుద్ధాత్మ గతంలోకి వెళ్ళి (మరి ఆమె ఇప్పుడు ఇక్కడ ఉండవచ్చును, ఆమె ఇక్కడున్నదని నేను అనుకుంటున్నాను.), మరియు గతంలోకి వెళ్ళి మరియు ఆమె జీవితం మొదలునుండి సమస్తమును ఆమెకు చెప్పాడు, అక్కడ పార్కులో కూర్చొనియుండగా అది జరిగింది, చూడండి, మరియు...

68 సరిగ్గా ఆ రోగితో విషయమేమిటి, మరియు వారి జీవితములో వెనుక జరిగిన సంగతులేమిటి, ఏమి సంభవించినది అనేవాటిని అది ఖచ్చితంగా చెప్పనటువంటి ఒక్క సమయమును కూడా, మీలో ఎవ్వరూ, ఎన్నడూ చూడలేదు. అది నిజమేనా? మరియు అది...అది సత్యమని ఎంతమందికి తెలుసు? ఇప్పుడు దానికి ఒక—ఒక నిర్ధారణగా, మీ చేతులను పైకెత్తండి. చూశారా? ఇప్పుడు స్వస్థపరిచేది అది కాదు, యేసుక్రీస్తు ఇక్కడ ఉన్నాడు అనేదానికి, అది కేవలం ఒక నిర్ధారణయైయున్నది.

69 మరియు స్నేహితులారా, గడచిన రెండు రాత్రులు, మేము ప్రజలను తమ స్వంత విశ్వాసము మీద ఆధారపడనిచ్చాము, మరియు వారిని ఈ వరుసగుండా తీసుకువచ్చాము, మరియు నేను కేవలం ఇక్కడ నిలబడి మరియు ముందుగా మొదలుపెట్టడానికి ప్రారంభించాను, మరియు, ప్రజలు వచ్చినప్పుడు, వారితో మాట్లాడే స్థితిలోకి వెళ్ళకుండా ఉండడానికి ప్రయత్నించాను, అయితే కేవలం వారి కొరకు ప్రార్థించి మరియు వారిని వరుసగుండా వెళ్ళనిచ్చాను, మరియు దేవుడు మన కొరకు అద్భుతమైన కార్యములను జరిగించాడు. మరియు దాని విషయమై నేను సంతోషంగాను ఉత్సాహంగాను ఉన్నాను, ఎందుకంటే ఆ విధంగా నేను ఎక్కువమంది ప్రజలను కలువగలుగుతాను. సాధారణంగా వారిని ఒకరి-తర్వాత-ఒకరిని, ఒకరి-తర్వాత-ఒకరిని తీసుకుంటాము, దానివలన...తగినంత మంది ప్రజలను తీసుకోవడానికి చాలా ఎక్కువ సమయం పడుతుంది. అయితే ఇప్పుడు నేను ప్రతి రాత్రి యాభై మంది ప్రజలకు ప్రార్థించే స్థితికి చేరుకుంటున్నాను. మరియు ఈ వారము, వచ్చే వారము, ప్రతి రాత్రి నేను వందమందిని లేదా అంతకంటే ఎక్కువమందిని తీసుకుంటానని నేను నమ్ముతున్నాను. దేవుడు చేయగలడని నేను నమ్ముతున్నాను...

70 మరియు మీలో ప్రతి ఒక్కరూ ఇలా చేయాలని నేను కోరుతున్నాను, మీరు ఈ వరుసగుండా వచ్చినప్పుడు, మీలో ప్రతిఒక్కరు, మీ పరిస్థితి ఏదైనా గానీ, మీరు యేసును మీ వ్యక్తిగత స్వస్థకునిగా అంగీకరించి, మరియు నమ్ముతూ ఇక్కడనుండి బయటకు వెళ్ళి, సాక్ష్యమిస్తూ, మీరు దానిని అనుభూతిని చెందకముందే లేదా అటువంటిదేదైనా జరుగకముందే మీ స్వస్థతపై హక్కు తీసుకోవాలని నేను కోరుతున్నాను.

71 ఇప్పుడు, నిన్న రాత్రి ఆ పెద్దావిడ గ్రుడ్డితనముతో ఉన్నది, దయనీయమైన స్థితిలో ఉన్న ఆమెను వారు వేదిక వద్దకు తీసుకొనివచ్చారు, అసలు...అవును, అభిషేకము ఎంతో తీవ్రంగా తాకుచున్నది, ఆమె వరుసలో సరిగ్గా ముందు స్థానములోనే ఉన్నది. మరియు "ఆమెను కూర్చోబెట్టండి," అని నేను చెప్పాను, కొన్ని క్షణ్ణాలో నేను ఆమెను చేరుకోగలను అని నేను అనుకున్నాను. ఆమె అక్కడున్న వస్తువులకు గుద్దుకోవడం వలన, ఆమె గ్రుడ్డిదని నేను చూశాను, మరియు—మరియు వారు ఆమెను కూర్చోబెట్టడానికి ప్రయత్నించారు. ఆమె వచ్చింది, మరియు నేను నా చేతులను ఆమెపై ఉంచి ఆమెను ఆశీర్వదించాను. మరియు ఆమె అక్కడనుండి వెళ్తున్నప్పుడు, ఆత్మ ఆమెను వెనుకకు త్రిప్పుచుండగనే, అది నన్ను కూడా అటువైపుకు లాగినది, ఇక అది ముగిసిపోయిందని అప్పుడు నాకు తెలిసినది, అదిగో ఆమె అక్కడ, తన చూపును పొందుకున్నది. అప్పటినుండి ఆమె ఆ వెనుక కూర్చొని చదువుతూ మరియు మొదలగునవి చేస్తున్నది ఎవరో నాకు చెప్పారు. దేవుడు ఆమెను ఎంతగా

ఆశీర్వదించాడో! మరియు మనమెంత కృతజ్ఞులమైయున్నామో!

72 మరియు వినికిడి లోపము గల ఇతరులు, మరియు మూగవారైన కొందరు, మరియు అన్ని భిన్నమైన జబ్బులు గలవారందరూ ఆ కూడికలో స్వస్థపరచబడ్డారు. ఇప్పుడు, మనము గొప్ప సంగతులు జరుగుతాయని ఎదురుచూస్తున్నాము. ఒక చిన్న స్త్రీ అనారోగ్యముతో ఇక్కడ కుర్చీలో కూర్చొనియుండటాన్ని నేను చూశాను. ఇప్పుడు, దేవుడు అందరి పట్ల కనికరము కలిగియుండును గాక.

73 ఇప్పుడు, నేను వెంటనే ఇప్పుడు ఒక లేఖనమును చదవగోరుతున్నాను, తద్వారా మనం మన ప్రార్థనా వరుసను కొనసాగించవచ్చును. ప్రార్థన చేపించుకోడానికి మీరు సిద్ధంగా ఉన్నారా? మీరు మీ హృదయమంతటితో నమ్మారా? ఓ, దేవుడు మిమ్మల్ని దీవించును గాక.

74 మా ద్వారములోనున్న అపరిచితులు, వ్యాధులను గూర్చిన ఆత్మసంబంధమైన వివేచనను మీరు ముందెన్నడూ చూసియుండకపోవచ్చును. పరిశుద్ధాత్మ ఏమి చేస్తాడో నాకు తెలియదు. ఆయన బహుశా వరుసలో ఎవరినైనా పట్టుకోవచ్చును, లేదా ఎవరో ఒకరు తమ జీవితములో తప్పు ఏమున్నదని, లేదా అటువంటిదేదైనా అడుగవచ్చును; పాపముతో నిండిన ఎవరో ఒకరు వేదిక మీదనుండి వెళ్ళవచ్చును, ఆయన సరిగ్గా అక్కడే నన్ను పిలిచి మరియు దానిని ఆపవచ్చును. సాధారణంగా, ప్రజలు నా కూడికలకు వచ్చి మరియు అటువంటి అనేక విషయాలు బయలుపరచబడటం చూసిన తర్వాత, వారు వేదిక మీదకు రాకముందే పశ్చాత్తాపపడి, మరియు తమనుతాము సిద్ధపరచుకుంటారు, ఎందుకంటే వేదిక మీదనుండి, ఘోరమైన అనేక సంగతులు, మరియు మొదలగునవి ప్రజలకు చెప్పబడ్డాయి. మరియు ఆ సంగతులన్నిటికీ మీరే సాక్షులు.

75 ఇప్పుడు, నేను వెంటనే కొంత లేఖనమును చదువగోరుతున్నాను, తద్వారా...నా మాటలు విఫలమవుతాయి, నేను ఒక మనుష్యుడను, కానీ *ఈ* వాక్యములు విఫలముకావు; ఇది దేవుని వాక్యమైయున్నది, అది విఫలమవ్వదు.

76 ఇప్పుడు, ఇక్కడున్నవారిలో ఎంతమంది యేసులో విశ్వాసమును కలిగియున్నారు? మీ చేతులను చూద్దాము. ఓ, అద్భుతము! మంచిది. ఆయన నిన్ను ఉన్న రీతిగానే ఈరోజు మరియు ప్రతిరోజు ఉన్నాడని ఎంతమంది నమ్ముతున్నారు? ఓ, అది మంచిది. నేను కోరుతున్నాను...ఇప్పుడు, అది మీ విశ్వాసమైయున్నది. మరియు మీరు ఈ రాత్రి ఇంకేమి కలిగియుండాలని నేను కోరుతున్నానో నేను మీకు చూపించగోరుతున్నాను. పరిశుద్ధ యాకోబులో 2వ అధ్యాయములోని 14వ వచనము, మరియు నేను 26వ వచనము వరకు కూడా చదువుతాను. ఇప్పుడు చదవబడుతున్నదానిని జాగ్రత్తగా వినండి:

> *నా సహోదరులారా, క్రియలు లేనప్పుడు ఎవడైనను తనకు విశ్వాసము కలదని చెప్పినయెడల, ఏమి ప్రయోజనము? అట్టి విశ్వాసమతని రక్షింపగలదా?*

అది రక్షించలేదు. దేవుడు నిన్ను రక్షిస్తాడని నీవు నమ్మినట్లైతే, నీవు దానిని నమ్మి మరియు పిదప ఆయన దానిని చేశాడని దానిని ఒప్పుకోవలసియున్నావు, అది రాకముందు...పిదప అది నీతిక్రియలను జరిగిస్తుంది, మీరు చూడండి.

సహోదరుడైనను సహోదరియైనను దిగంబరులై, మరియు—మరియు ఆనాటికి భోజనము లేకయున్నప్పుడు,

మీలో ఒకడు, శరీరమునకు అవసరమైనవాటిని ఇయ్యక...సమాధానముగా వెళ్ళుడి, చలి కాచుకొనుడి మరియు తృప్తిపొందుడని చెప్పినయెడల; ఏమి ప్రయోజనము?

అలాగే, విశ్వాసము క్రియలు లేనిదైతే, అది ఒంటిగా ఉండి, మృతమైనదగును.

అయితే, ఒకడు, నీకు విశ్వాసమున్నది, నాకు క్రియలున్నవి: క్రియలు లేకుండా నీ విశ్వాసము నాకు కనుపరచుము, నేను నా క్రియలచేత నా విశ్వాసమును నీకు కనపరతును, అని చెప్పును.

దేవుడొక్కడే...అని నీవు నమ్ముచున్నావు; నీవు ఆలాగు నమ్ముట మంచిదే: దయ్యములను నమ్మి, వణుకుచున్నవి.

కానీ ఓ వ్యర్థుడా, క్రియలు లేని విశ్వాసము నిష్ఫలమైనదని, తెలిసికొనగోరుచున్నావా?

ఏమిటి...మన పితరుడైన అబ్రాహాము, తన కుమారుడైన ఇస్సాకును బలిపీఠము మీద అర్పించినప్పుడు, అతడు క్రియల వలన నీతిమంతుడని తీర్పుపొందలేదా?

విశ్వాసము...క్రియలతో కూడి కార్యసిద్ధి కలుగజేసెననియు, క్రియల మూలముగా అతని విశ్వాసము పరిపూర్ణమైనదనియు గ్రహించుచున్నావు గదా?

మరియు అబ్రాహాము దేవుని నమ్మెను, అది అతనికి నీతిగా ఎంచబడెను, అను లేఖనము నెరవేర్చబడెను: మరియు దేవుని స్నేహితుడని అతనికి పేరు కలిగెను.

మనుష్యుడు విశ్వాసమూలమున మాత్రము కాక, క్రియల మూలమునను నీతిమంతుడని యెంచబడునని మీరు దీనివలన గ్రహించితిరి.

అటువలెనే రాహాబను వేశ్య కూడ, వర్తమానికులను చేర్చుకొని వేరొక మార్గమున వారిని పంపివేసినప్పుడు, క్రియల మూలముగా నీతిమంతురాలని యెంచబడెను గదా?

ఇప్పుడు చివరి వచనము, జాగ్రత్తగా వినండి:

ప్రాణములేని శరీరమేలాగు మృతమో, ఆలాగే క్రియలు లేని విశ్వాసమమును మృతము.

77 ఇప్పుడు, విశ్వాసము కలిగియుండి, మరియు దానిని క్రియలో పెట్టడానికి భయపడుతున్న మీ అందరికీ చెప్తున్నాను, అది ఎటువంటి మేలు చేయదు. అటువంటప్పుడు విశ్వాసము కాని ప్రతిదానిని ఎందుకని ప్రక్కన పెట్టకూడదు, ఎందుకని ప్రక్కన పెట్టకూడదు? నమ్మండి మరియు మీరేమి నమ్ముతున్నారో దాని ప్రకారము ప్రవర్తించండి, మీకు ఏమి—మీకు ఏమి అనుభూతి కలుగుతున్నదో దాని ప్రకారము కాదు, లేదా ఇంద్రియములు దేనికి సాక్షమిస్తున్నాయో

దాని ప్రకారము కాదు, కానీ మీ విశ్వాసము దేనికి సాక్షమిస్తున్నదో దాని ప్రకారము ప్రవర్తించండి. అది సరియేనా? మీరు దేవునియందు విశ్వాసమును కలిగియుండండి, మరియు పిదప మీకు దేవునియందు విశ్వాసమున్నట్లే ప్రవర్తించండి.

78 ఇప్పుడు, అబ్రాహాము గనుక, "నేను దేవునిలో విశ్వాసమును కలిగియున్నాను" అని చెప్పి, తన కుమారుడైన ఇస్సాకును అర్పించడానికి భయపడితే, అప్పుడతని విశ్వాసము ఏ మేలు చేయదు. పౌలు అబ్రాహామును విశ్వాసము ద్వారా నీతిమంతుడని తీర్పుతీర్చాడు, పౌలు అబ్రాహాములో దేవుడు ఏమి చూశాడో దాని గురించి మాట్లాడుతున్నాడు; కానీ యాకోబు అతణ్ణి క్రియల ద్వారా నీతిమంతుడని తీర్పుతీర్చాడు, యాకోబు అబ్రాహాములో మనుష్యులు ఏమి చూశారో దాని గురించి మాట్లాడుతున్నాడు. చూశారా? దేవుడు మీ విశ్వాసమును చూస్తాడు, మనుష్యులు మీ క్రియలను చూస్తారు. మరియు మీరు గనుక విశ్వాసమును కలిగియున్నారని చెప్పి మరియు దాని ప్రకారంగా క్రియలను చేయకపోతే, అప్పుడది మీకు ఎటువంటి మేలు చేయదు, అది మీకు ఎన్నడూ ఏ మేలు చేయదు. మీరు దానిని నమ్మవలసియున్నారు, మీరు దానిని అంగీకరించవలసియున్నారు, మరియు మీరు దానివలె ప్రవర్తించవలసియున్నారు, కాదా?

79 ఇప్పుడు, నాకు తెలిసినంతవరకు, అపొస్తలుల దినముల తర్వాతనుండి ఇప్పటివరకు, అటువంటిది ఏదియు, ఎన్నడూ జరుగకపోగా, ఆ దూత నా దగ్గరకు వచ్చినప్పుడు, నేను వచ్చి, వేలకొలది ప్రజల యెదుట, మరియు కొన్నిసార్లు ఒక్క కూడికలోనే ఇరువై-ఐదు మరియు ముప్పై వేలమంది ప్రజల యెదుట నిలబడి మరియు లుక్, లైఫ్, టైమ్, కొలియర్స్ కి చెందినవారు, విమర్శకులు, వైద్యులు మరియు అందరూ అక్కడ కూర్చొని దానిలో ఒక్క తప్పునైనా కనుగొనడానికి ప్రయత్నిస్తుండగా, దానిని చెప్పడం...మరియు అటువంటి ఒక సవాలును చేయడం నాకు ఒక సులువైన విషయముగా ఉందని మీరు అనుకుంటున్నారా? అది సులభంగా ఉందని మీరు అనుకుంటున్నారా? కానీ సహోదరుడా మరియు సహోదరి, నేను దేవుడిని నమ్ముతాను, కేవలం ఆయన నాకు చెప్పినదానిని నమ్ముతాను, మరియు అది ఆ విధంగా ఉంటుంది.

80 మరియు నేను అక్కడ నిలబడి మరియు రాజులు మరియు దేశదేశములయొక్క చక్రవర్తులు తమకొరకు ప్రార్థించడానికి నన్ను పిలుస్తారని నేను చెప్పినప్పుడు, అది...ఆయన నాకు ఆలాగు చెప్పాడు గనుకనే నేను దానిని నమ్ముయున్నాను. మరియు వచ్చి తన కొరకు ప్రార్థించమని ప్రపంచములోనే అత్యంత గొప్ప రాజు సముద్రతంతుల ద్వారా నాకు సందేశం పంపించాడు, మరి అతడు ఇంగ్లాండ్ యొక్క జార్జ్ రాజైయున్నాడు, మరియు ఇంకా అటువంటి భిన్నమైనవారు, మరియు దేశములంతటా గొప్ప వ్యక్తులు పిలిచారు.

81 ఇక్కడ, సరిగ్గా ఇక్కడే ఒక గొప్ప వ్యక్తి ఉన్నాడు, ఎంతో కాలంగా చంకకర్రలు ఉపయోగించిన ఒకాయన సరిగ్గా ఇక్కడ కూర్చొనియున్నాడు, అమెరికా సంయుక్త రాష్ట్రముల కాంగ్రెస్ కు చెందిన కాంగ్రెస్ సభ్యుడు, ఇక్కడ కూర్చొనియున్న మిస్టర్. అప్షా అప్పుడు ఇక్కడ కూర్చున్నాడు, గాయపడి, చాలా, చాలా సంవత్సరాలుగా అంగవైకల్యముతో ఉన్నాడు. మరియు ఇదిగో ఈ రాత్రి అతడు ఇక్కడ అతని

చంకకర్రలు లేకుండా, అతని చక్రాల కుర్చీ లేకుండా, అటువంటిదేదైనా లేకుండా ఉన్నాడు, సజావుగా నడుస్తున్నాడు. పరిశుద్ధాత్మ నిజమైనవాడు. దేవుడు...మీలో ఎవరైనా అతణ్ణి ఎన్నడూ చూడనట్లైతే, అదిగో తన చేతులను పైకెత్తిన వ్యక్తి అతడే, ఇక్కడున్నది అతడే. ఎంతమంది...కాంగ్రెస్ సభ్యుడైన అప్షాని, ఆ కాంగ్రెస్ సభ్యుడిని ఎన్నడూ చూడనివారు ఎంతమంది ఉన్నారు? మనం చూద్దాము మీ చేతులను పైకెత్తండి. మంచిది, అరవై-ఆరు సంవత్సరాలుగా అతడు అంగవైకల్యముతో ఉన్నాడు, అతడు క్రింద పడ్డాడు. మరియు ఇక్కడ వేదిక మీద నిలబడియుండగా, నేను నడిచివెళ్ళినప్పుడు...నా తీర్పరియైన, నిత్యుడగు దేవుడు, నేను అతణ్ణి నా జీవితములో ఎన్నడూ చూడలేదని లేదా అతని గురించి ఎన్నడూ వినలేదని, అతని గురించి నాకేమియు తెలియదని ఎరిగియున్నాడు. నాకు విద్యలేదు, నాకు కొంచెమైనా విద్య ఉన్నట్లైతే, నేను ఈ వ్యక్తిని ఎరిగియుండేవాణ్ణి, నేను గ్రంథాలయాలకు వెళ్ళి మరియు పుస్తకాలను చదివియుంటే ఎరిగియుండేవాణ్ణి, మరియు...అతడు 1926 లో, ప్రెసిడెంటు పదవికి పోటీ చేశాడని, నేను అనుకుంటున్నాను. మరియు అతడు...జార్జియా నుండి వచ్చిన ఒక గొప్ప వ్యక్తియైయున్నాడు, కానీ నాకు అతడు అసలెన్నడూ తెలియదు.

82 మరియు ఒక రాత్రి, నేను ఇక్కడ వేదిక మీదకు వచ్చాను, మిస్టర్. బ్యాక్సటర్ అప్పుడే వేదిక మీదనుండి వెళ్ళాడు, సరిగ్గా ఇక్కడే వ్రేలాడటాన్ని, నేను చూశాను, మరియు నేను వైట్ హౌస్ ను చూశాను, దాని గురించి అంతా చూశాను, మాట్లాడటం మొదలుపెట్టాను, మరియు ఎవరన్నది నాకు తెలియలేదు, మరియు నేను మిస్టర్. బ్యాక్సటర్ కి చెప్పాను. కొన్ని క్షణాల్లోనే, అది దిగి వచ్చినది మరియు ఆ వ్యక్తి ఎక్కడ కూర్చున్నాడో నేను చూశాను, అది అతడేనని నేను చూశాను, అతడు ఒక చిన్నపిల్లవాడిగా ఉన్నప్పుడే అతనికి గాయమవ్వడం చూశాను. మరియు అతడు అప్పటినుండి కుంటివాడిగా ఉన్నాడు...మరియు నేను వెళ్ళిపోతుండగా, మరి దేవుని ఆత్మ కుమ్మరించబడటం మొదలైనది, మరియు ఒక చక్రాల కుర్చీలోనుండి ఒక స్త్రీ లేచినది, మరియు పరిశుద్ధాత్మ వారికి బయలుపరుస్తుండగా మరికొన్ని సంగతులు సంభవించాయి, మరియు నేను వెళ్ళిపోతుండగా, ఇక్కడున్న మిస్టర్. కాప్, ఆ, సహోదరుడు కాప్, ఆ సంఘకాపరి అక్కడికి పరిగెత్తి వచ్చాడు, మరియు "వెళ్ళి ఆ కాంగ్రెస్ సభ్యుడిని దేవుడు స్వస్థపరిచాడని అతనికి చెప్పు. అతడు నడుచుకుంటూ వెళ్ళిపోడాన్ని, నేను చూశాను," అని నేను చెప్పాను.

83 అతడు ఇక్కడ...కాంగ్రెస్ సభ్యుడా, ప్రజలు నిన్ను చూడగలుగునట్లు, నీవు లేచి నిలబడతావా? ఇదిగో అతడు ఇక్కడున్నాడు, అరవై-ఆరు సంవత్సరాలుగా కుంటివాడిగా ఉన్న అమెరికా కాంగ్రెస్ సభ్యుడు. "ప్రభువు స్తుతింపబడును గాక," అని మనమందాము. నా సహోదరుడా, దేవుడు నిన్ను దీవించును గాక.

84 "మరియు నలభై సంవత్సరాలుగా ద్వారము వద్ద పడియున్నవాడు వారితో కూడా నిలబడియున్నాడు గనుక, వారు దాని గురించి ఏమియు తప్పుగా మాట్లాడలేకపోయారు," మరియు ఈ వ్యక్తి అరవై-ఆరు సంవత్సరాలుగా అంగవైకల్యముతో ఉన్నాడు. యేసుక్రీస్తు నిన్నా, నేడు, మరియు నిరంతరం ఒక్కటేరీతిగా ఉన్నాడు...

85 మిస్టర్. అప్షా ఏ విధంగా...? నా జీవితంలో నేను అతణ్ణి ఎన్నడూ చూడలేదు, నాకు అతని గురించి ఏమీ తెలియదు, మరి అతడు కాంగ్రెస్ సభ్యుడని మరియు అతడు ఎవరన్నది నాకు ఎలా తెలిసింది? అయితే ఇక్కడ వేదిక వద్ద పరిశుద్ధాత్మ దానిని బయలుపరిచాడు. చూశారా? ఆయన దానిని బయలుపరిచాడు. ఆయన...ఆయనయొక్క రహస్యములను తెలియజేస్తాడు...ఇప్పుడు, దానితో నాకు ఎటువంటి సంబంధమూ లేదు. చూశారా? నేను, నేను కేవలం ఆ ఉద్దేశము కొరకు జన్మించడం జరిగినది. చూశారా? సరిగ్గా ఆ కోనేరువలె మరియు బేతెస్డ నీటివలె ఉన్నది, "నేను ఎంత గొప్ప నీటినో చూడండి," అని అది చెప్పలేదు. ఏలయనగా దూత ఆ నీటి మీదనుండి వెళ్ళిపోయినప్పుడు, అది కేవలం నీరు మాత్రమేయైయున్నది. అది సరియేనా? అది సరియే.

86 ఇప్పుడు, దేవుని కృప ద్వారా, నేను కేవలం మీ సహోదరుడనైయున్నాను, కానీ ప్రభువుయొక్క దూత కదిలి దిగివచ్చినప్పుడు మాత్రం, అప్పుడు అది మీకు దేవుని స్వరము అవుతుంది. బహుశా, దానిని చెప్పడంవలన నేను మీకు అభ్యంతరం కలిగించియుంటే, నన్ను క్షమించండి, అయితే, అది కొందరికి కోపము తెప్పించినట్లు నేను అనుభూతిచెందాను, కానీ నేను మీకు దేవుని స్వరమునైయున్నాను. చూశారా? నేను దానిని మరలా చెప్తున్నాను, నేను దానిని ప్రేరేపణ క్రింద చెప్పాను, మీరు చూడండి, మరియు మొదటిసారి దానిని చెప్పినప్పుడు నేను——నేను దాని గురించి బాధపడ్డాను, కానీ అది దానిని మరలా పలికినది. ఇప్పుడు చూడండి, నాయంతట నేను ఏమీ చెప్పలేను గానీ, ఆయన నాకు ఏమి చూపిస్తాడో, నేను దానినే చెప్తాను. మీరు దానిని నమ్మండి, మరియు ఏమి జరుగుతుందో చూడండి. చూడండి, అతడు నమ్మాడు.

87 గొప్ప సమావేశములలో కూర్చున్న తర్వాత...ఇప్పుడు ఇక్కడ చూడండి, ఇక్కడ మిస్టర్. అప్షాయైతే మిస్టర్. ఫ్రీమాన్ ప్రసంగము క్రింద కూర్చుంటాడు. మరియు మిస్టర్. ఫ్రీమన్ గారు, ఓ, మై, లేఖనములలో ప్రావీణ్యముగల శక్తివంతమైన వ్యక్తియైయున్నాడు. సహోదరుడు ఫ్రీమన్ నాకు వ్యక్తిగతంగా తెలియదు, కేవలం అతని ఫోటోను చూసినదానిని బట్టే తెలుసు. అయినప్పటికీ నిస్సందేహముగా, అతడు ఒక అద్భుతమైన దేవుని మనుష్యుడైయున్నాడు. మరియు ఓరల్ రాబర్ట్స్, మై, అతడు...ఓరల్ నాకు తెలుసు, మరియు ఓరల్ ఒక అద్భుతమైన దేవుని మనుష్యుడైయున్నాడు, ఒక గొప్ప బోధకుడైయున్నాడు. మరియు సహోదరుడు ఓగ్లివీ, నేను అతణ్ణి రెండుసార్లు కలిశాను, ఒక అద్భుతమైన వ్యక్తియైయున్నాడు. మరియు సహోదరుడు అప్షా అక్కడ కూర్చొనియున్నాడు, మరియు వారందరూ అతని కొరకు ప్రార్థించారు. అయితే ఏమి జరిగింది? అది కేవలం అది జరుగవలసిన సమయమైయున్నది. మరియు ఆ సమయము వచ్చినప్పుడు, మరియు ఆ——ఆ సహజాతీతమైనది కదలడాన్ని అతడు చూసినప్పుడు...చూశారా? అది అద్భుతమైనది కదా? దేవుడు తన వాక్యమును పంపిస్తాడు, పిదప దానిని బలపరచడానికి దానిని నిర్ధారించుటకు ఆయన ఏదో ఒక దానిని పంపిస్తాడు, మీరు చూడండి. కాబట్టి, మనము వాటన్నిటినీ కలిగియున్నాము, మరియు దాని నిమిత్తము మనము కృతజ్ఞులమై యుండవలసిన్నాము, మీరలా అనుకోవడంలేదా?

88 ఇప్పుడు, అతడు తన సాక్ష్యములో చెప్పాడు, నేను కలిగియున్నానని...నా

ద్వారా దేవుని వాక్యము మాట్లాడుతున్నదని అతడు నమ్ముతున్నాడని అతడు చెప్పాడు. కాబట్టి, అతని చంకకర్రలు మరియు అటువంటివన్నీ వెళ్ళిపోయినవి, మరియు అతడు సజావుగా మరియు ఆరోగ్యవంతముగా, వెళ్ళిపోయాడు. చూశారా?

89 మొదటిగా, దేవుడు నాకు దానిని చెప్పాడని నేను ఎరిగియుండకపోతే, నేను దానిని ఆ వ్యక్తికి చెప్పియుండేవాణ్ణి కాదు. చూశారా? అది నిజము. మరియు నేను ప్రతియొక్కరితోనూ నాకు తెలిసినంత యదార్థముగా ఉండటానికి ప్రయత్నిస్తాను. మరియు నేను...ఒకవేళ...యేసు ఇట్లు చెప్పాడు, "భూమి మీద మీరు దేనిని బంధింతురో అది పరలోకమందును బంధింపబడును: భూమి మీద మీరు దేనిని విప్పుదురో అది పరలోకమందును విప్పబడును." ఇప్పుడు, తండ్రి అనుమతించిన కొలది మనము దానిని చేయవచ్చును. ఇప్పుడు, ప్రభువైన యేసు మిమ్మల్ని ఆశీర్వదించును గాక.

90 మరియు ఇప్పుడు, ఇక్కడ మీలో కొందరు అపరిచితులకు చెప్తున్నాను, ఇప్పుడు ఇక్కడ ఉన్నట్టి, ప్రభువుయొక్క ఆత్మ, జనసమూహములో ఉన్నవారి గురించైనా, ఇంకేంటి, లేదా—లేదా ప్రార్థనా వరుసలో ఎవరి గురించైనా ఏదైనా తెలియజేయకపోతే లేదా ఏదైనా చెప్పకపోతే, అది సత్యమని ఈ ప్రజల ద్వారా, అది—అది ఇదివరకే, నిర్ధారించబడినది, ఎందుకంటే ఈ రాత్రి...ప్రతీ రోజు...ఈ రోజు నేను...నేను కేవలం సంతోషంగా ఉండటానికి, మరియు—మరియు ప్రార్థించడానికి, మీకు తెలుసు కదా, మరియు—మరియు అటు ఇటు వెళ్ళడానికి, మరియు సంతోషించడానికి ప్రయత్నించాను. నేను అభిషేకము క్రిందకు వచ్చినప్పుడు, నేను తగ్గుతాను...ఆ అభిషేకము క్రింద ఉన్నప్పుడు సగటున రోజుకి దాదాపు రెండు పౌండ్ల బరువు తగ్గుతున్నాను. నేను ఈ సమావేశములకు వచ్చినప్పటి నుండి, నేను ఆరు పౌండ్లు తగ్గానని, నేను నమ్ముతున్నాను, లేదా అంత ఎంతో తగ్గానని, నేను అనుకుంటున్నాను, కాబట్టి, ఈరోజు నేను కేవలం నన్ను నేను విశ్రాంతిపరచుకోడానికి, మరియు బయటకు వెళ్ళడానికి ప్రయంతించాను. మానవ భాగమును నా నుండి తీసివేసే విధంగా, అది నాకు చేసే విషయం ఏదో ఉన్నది, మరియు తద్వారా మనమెంతో కాలం జీవించలేమని మనకు తెలుసు. మరియు ఇప్పుడు మీరు ప్రార్థించండి, మరియు నేను ప్రార్థిస్తాను, మరియు ప్రార్థన వరుస కొరకు మనము ప్రజలను వరుస కట్టించినప్పుడు, దేవుడు, ప్రార్థనను విని జవాబునిస్తాడని, నేను నిశ్చయత కలిగియున్నాను.

మనము మన తలలు వంచుకుందామా.

91 ప్రియమైన పరలోకపు తండ్రి, ఈ రాత్రి ఈ క్రైస్తవుల గుంపుతో లెక్కించబడే ఈ భాగ్యమును కలిగియున్నందుకు నేను ఎంతో కృతజ్ఞుడనైయున్నాను, వీరు దేవునిచేత రక్షించబడిన గుంపైయున్నారు, నక్షత్రాలకు ఆవలిన, సమస్త అనారోగ్యమునకు, సమస్యలకు ఆవలిన ఉన్నట్టి ఆ గొప్ప, సంతోషకరమైన ప్రాంతమునకు ఈ రాత్రి తమ దారిలో ఉన్న దేవుని కుమారులు మరియు కుమార్తెలైయున్నారు. ప్రభువా, క్రీస్తుయొక్క కృప ద్వారా, వారి సహోదరునిగా ఉండటానికి నీవు నన్ను పిలిచినందుకు, నేనెంతో కృతజ్ఞుడనైయున్నాను. నేను ఎంతో కృతజ్ఞుడనైయున్నాను!

92 ఇప్పుడు, ప్రియమైన తండ్రీ, ఆరంభము నుండి నీవు ప్రజలకు ఎంతగానో సాక్ష్యమిచ్చినందుకు నేను ఎంతో కృతజ్ఞుడనైయున్నాను, మరియు నీ దీనమైన, నిరక్షరాస్యుడైన సేవకుడు ఏ సంగతులనైతే పలుకడానికి నీవు అనుమతించావో, మరి, వాటిని పలుకుచున్నది నీవే గానీ, ఒక దీనమైన, విద్యలేని వ్యక్తి కాదని చూపించావు, ఎలాగంటే గొప్ప వ్యక్తులు మరియు భూరాజుల విషయాలను మొదలగువాటిని నీవు నెరవేర్చావు---మరియు ఇంకా మరెన్నో కార్యాలు జరుగబోతున్నాయని నేను నమ్ముతున్నాను.

93 మరియు ఇప్పుడు, తండ్రీ, ఏ స్థలములోనైతే అంతటా గొప్ప కూడికలు జరుగుతున్నాయో అట్టి క్యాలిఫోర్నియాలో ఈ రాత్రి ఉండటం నా భాగ్యమైయున్నది. నీ సేవకుడైన, సహోదరుడు ఫ్రీమెన్, దిగువున ఆ మూలన ఉన్నాడు, నీవు అతనితో ఉన్నావు గనుక అతడు ఎక్కడున్నాడో నీకు తెలుసు. మరియు ఈ రాత్రి అక్కడ నీవు అనేకమందిని స్వస్థపరచాలని నేను ప్రార్థిస్తున్నాను. ప్రభువా, దానిని అనుగ్రహించుము, ఆ పేద ప్రజలు అనేకులు, మా నల్లజాతి స్నేహితులు అనేకులు అక్కడ ఉన్నారు. దేవా, ఈ రాత్రి నీవు వారిని ఆశీర్వదిస్తావని మరియు వారిని స్వస్థపరుస్తావని నేను ప్రార్థిస్తున్నాను, ఇది ఒక గొప్ప రాత్రిగా ఉండును గాక. మరియు ఇక్కడ ఆలయము వద్ద, ఆ---[టేపులో ఖాళీగా ఉన్నది—సంపా.]---మరి నీ సేవకుడు, మిస్టర్. మెక్‌ఫర్సన్---[టేపులో ఖాళీగా ఉన్నది.]---ఈ రాత్రి విడిపించబడటానికి వచ్చే ఆ దీన వ్యాధిగ్రస్తులలో ప్రతీ ఒక్కరిని తాకుము---[టేపులో ఖాళీగా ఉన్నది.] ప్రభువా, దానిని అనుగ్రహించుము.

94 మరియు ప్రపంచమంతటా, ఈ రాత్రి నీ పిల్లలందరినీ జ్ఞాపకము చేసుకొనుము, తండ్రీ, వారిని స్వస్థపరచుము. ప్రతీ సేవకుడిని మరియు నీ దాసురాళ్ళందరినీ, మరియు ఈ గొప్ప కోత పాలములో నీ కొరకు ఏదైనా చేయడానికి ప్రయాసపడుతున్నవారిని ఆశీర్వదించుము. వారందరినీ ఆశీర్వదించుము.

95 మరియు పిదప, తండ్రీ, ఈ రాత్రి ఈ చిన్న గుంపులో ఇక్కడున్న మమ్మల్ని ఈ రాత్రి జ్ఞాపకము చేసుకొనుము, అనేకులు స్వస్థపరచబడాలని, అనేకులు రక్షించబడాలని, ప్రభువా, నీ సన్నిధిని గూర్చి అనేకులు ఒప్పించబడాలని, మేము ప్రార్థిస్తున్నాము. మరియు మేమందరము, నీ సేవకుడు, మరియు సేవకులందరు, మరి ఇక్కడున్న మేమందరము కూడా, తండ్రీ, మేము లోపలికి వచ్చినప్పుడు ఉన్నదానికంటే శ్రేష్ఠమైన క్రైస్తవులుగా, నీలో మరియెక్కువ విశ్వాసము గలవారిగా, మరియు నీ కొరకు మరియెక్కువ ప్రేమగలవారిగా ఈ ఇంటియొక్క గుమ్మము దాటివెళ్ళుదుము గాక. ఈ చక్కని ఆశీర్వాదములను, వాటిని అనుగ్రహించుము.

96 మరియు ఈ రాత్రి అది నీ దైవికమైన చిత్తమైనట్లైతే, ప్రభువా, అంగవైకల్యము గలవారు ఎవరైనా వేదిక మీదకు వస్తే, బయట జనసమూహములో ఉన్న ప్రజలు చూసి మరియు గొప్ప విశ్వాసముతో నమ్మగలుగునట్లు, ఒక ఆశ్చర్యకార్యముగా, వెంటనే వారికి స్వస్థతను అనుగ్రహించడం, నీ చిత్తమైనట్లైతే, అది ఆ విధంగా జరగాలని నేను ప్రార్థిస్తున్నాను, మరి అది నీ చిత్తమని నేను నమ్ముతున్నాను. కానీ ఏది ఏమైనను, అది అలా కాకపోతే, మేము నిన్ను అడిగినప్పుడు, మేము అడిగినదానిని మేము పొందియున్నామని మేము నమ్ముతాము. మరియు తండ్రీ, నీవు వారికి గొప్ప విశ్వాసమును ఇస్తావని నేను ప్రార్థిస్తున్నాను, తద్వారా

వారు నిరుత్సాహపడకుండా, సంతోషంగా, ఆనందంగా ఇక్కడనుండి వెళ్ళి, ఏ సమయములోనైనా అది జరుగుతుందని ఎదురుచూస్తూ, వారి జీవితములోని ప్రతి నిమిషము శ్రేష్ఠముగా నడవడానికి, లేదా చూడటానికి, లేదా వారి సమస్య ఏదైనా దానిని అధిగమించడానికి ప్రయత్నించుటకైయున్నది.

97 మరియు వారిలో ఎవరైనా ఈ స్థితిలో ఉండటానికి కారణమైనట్టి, వారి హృదయ రహస్యాలను బయలుపరచడం నీ దైవికమైన చిత్తమైతే, ప్రభువా, నీ దీన సేవకునితో మాట్లాడుము. ఈ రాత్రి నీవు నీ ప్రజలతో మాట్లాడగలుగుటకు నేను ఒక మార్గముగా ఉండునట్లు, క్రీస్తుయొక్క రక్తము నా పాపములన్నిటి నుండి నన్ను శుద్ధిచేస్తుందని నమ్ముతూ ఇదిగో, నేను ఇక్కడ నిలబడుతున్నాను. తండ్రీ, నా హృదయముయొక్క యథార్థతయంతటితో నేను దానిని అడుగుతుండగా, నా ప్రార్థనను ఆలకించుము, నీ కుమారుడైన యేసు నామములో. ఆమేన్.

98 ఇప్పుడు, ప్రియమైన క్రైస్తవ స్నేహితులారా, బయట అక్కడున్న మీరందరూ నాతో కలిసి ప్రార్థనలో ఉండాలని నేను కోరుతున్నాను. మీరందరూ, బహుశా మీలో అనేకమంది ప్రార్థనా వరుసలో ఉండకపోవచ్చును, మరియు, ప్రార్థనా వరుసలో ఉండగోరుతున్నవారందరికీ; నేను—నేను ప్రార్థించగలిగితే బాగుండునని నేను—నేను కోరుతున్నాను. విశ్వాసము కట్టబడుతుండగా, ప్రభువు చిత్తమైతే, రేపు రాత్రి, మేము దాదాపు ఒక వందమందికి ప్రార్థించడానికి ప్రయత్నించబోతున్నామని, నేను నమ్ముతున్నాను. మరియు పిదప వివేచనలు ఎక్కువగా జరుగకపోతే, మేము వందమంది కొరకు కొనసాగించగలిగితే, అప్పుడు నేను దానిని బాగానే చేయగలుగుతాను, మీరు చూడండి. కానీ నేను...ఆ—ఆ వివేచన ప్రారంభమైనప్పుడు, అనేక విషయాలు బయలుపరచబడుతుంటాయి...

99 ఇప్పుడు, అతడు అక్కడ ఆ సంగీతమును వాయించడం ప్రారంభించిన వెంటనే, అది దిగి రావడాన్ని నేను అనుభూతి చెందగలుగుతాను. అదిగో అది వచ్చినది. చూశారా?

100 చూడు, క్రైస్తవ స్నేహితుడా, ఆ ఫోటోలలో ఒకటి...ఎక్కడున్నదో నాకు తెలియదు. అయితే మీరు, మీరందరూ దానిని చూశారు, మీరు చూశారా? మీలో దాదాపు అందరూ ఆ ఫోటోను చూశారు, అది ఆ వెనుక కౌంటరు బల్ల వద్ద ఉన్నది. అమెరికా కలిగియున్నట్టి అత్యుత్తమ పరిశీలకులైన FBI చేత పరిశీలించబడి, శాస్త్రీయ ప్రపంచముచేత అది దేవుని దూత అని ఋజువు చేయబడినది.

101 ఇప్పుడు, ఆయన ఇప్పుడు వేదిక వద్ద ఉన్నాడు. ప్రియమైన స్నేహితుడా, అది సత్యము, మీరు దానిని నమ్మేలా ఎలా చేయాలో నాకు తెలియదు, కానీ అది—అది నిజము. మరియు మీరు గనుక మీ సహోదరుడైన, ఆ మనుష్యుడిని చూడకుండా, నేను ఎవరి గురించైతే మాట్లాడుతున్నానో, అట్టి ప్రభువైన యేసును చూసినట్లైతే, మరియు వేదిక వద్దనున్న ఆయనయొక్క స్వస్థత దూతను చూసినట్లైతే...

102 దేవుడు తాను ఆజ్ఞాపించినట్టి స్వస్థతా దూతలను కలిగియున్నాడని మీరు నమ్ముతున్నారా? అలాగైతే ఆ ఇత్తడి సర్పము మీద ఉన్నది ఏమిటి? అది పరలోకమునుండి దిగివచ్చిన దూత కాకపోతే బేతెస్ద కోనేరులోని నీటి వద్ద

ఉన్నది ఏమిటి. చూశారా? చూశారా? నేను దేవుని వరమును కాదు, ఆ దూతయే దేవుని వరమైయున్నాడు; అది పరలోకము నుండి వచ్చినది, నేను భూమి నుండి వచ్చాను. మరియు భూలోక ప్రజలతో మాట్లాడటానికి ఒక భూసంబంధమైన పాత్రను ఆవరించడానికి, లేదా ధరించడానికి ఆయన పరలోకము నుండి దిగివచ్చాడు, మీరు చూడండి, తద్వారా——తద్వారా వారు...మీరు ఆయనను నమ్ముటకైయున్నది, నన్ను కాదు, నేను ఎవరి గురించి మాట్లాడుతున్నానో ఆయనను నమ్ముటకైయున్నది, మరియు దానిని చేయడం ద్వారా, దేవుడు మిమ్మల్ని స్వస్థపరుస్తాడు.

103 ఇప్పుడు మనం మన ప్రార్థన వరుసను పిలుద్దాము. (కుమారుడా, నీవు ఏ——ఏ——ఏ సంఖ్యలను, లేదా, ఏ అక్షరాలను మరియు సంఖ్యలను ఇచ్చావు? యాభై-ఒకటి నుండి వందవరకు. మరియు ఆ అక్షరము ఏమిటి? U. ఇంకను U'ల లోనే ఉన్నాము.) మంచిది. యాభై-ఒకటినుండి వందవరకు. ఇప్పుడు మనము చూద్దాము, ఎంతమంది...? మనము చూద్దాము, యాభై-ఒకటవ ప్రార్థన కార్డువారు, ఇక్కడ ఉన్నారా? ఎవ్వరైనా చెయ్యి పైకెత్తండి, యాభై-ఒకటవ ప్రార్థన కార్డు ఉన్నవారు, కేవలం మీ చెయ్యిని పైకెత్తండి. సరిగ్గా అక్కడున్నారు, యాభై-ఒకటవ, ప్రార్థన కార్డేనా? యాభై-రెండు ఇక్కడున్నారా? మంచిది. యాభై-మూడు ఇక్కడున్నారా? ఇప్పుడు, మీరు ఆ——ఆ విధంగా రావలసియున్నారు. ఇప్పుడు, ఆ——ఆ విధంగా వారిని బయటకు తీసుకురావలసియున్నారు. ఇప్పుడు, నేను...

104 మీరు కోరినట్లైతే, మనము ఆ ప్రజలను ఇక్కడ పైకి తీసుకురావచ్చును, మరియు దేవుడు సరిగ్గా వారి సమస్య ఏమిటన్నది చెప్తాడు, లేదా జనసమూహములోనుండి ఒకరిని, లేదా ప్రార్థన కార్డును కలిగిలేని ఒకరిని నేను పిలువగలను, అభిషేకము ఇక్కడున్నది, స్వస్థపరచడానికి పరిశుద్ధాత్మయొక్క అభిషేకము ఇప్పుడు ఇక్కడ ఉన్నది.

ఇప్పుడు, ఎంతమంది...? ఇప్పుడు పిలుద్దాము...మనం చూద్దాము, ఎంతమంది...? అంతెందుకు, మనము ఒకేసారి ఆ గుంపందరినీ పిలువవచ్చును.

105 మీరందరూ విశ్వాసమును కలిగియుండండి. ఇప్పుడు గుర్తుంచుకోండి, వస్తున్న మీరు, మీరు సరిగ్గా ఇక్కడికి రండి, మరియు మీరు ఇక్కడనుండి వెళ్తున్నప్పుడు, మీరు స్వస్థత పొందబోతున్నారని నమ్మండి. మిగిలిన మీరందరూ, కేవలం కొద్దిసేపు కూర్చొనియుండండి. మరియు మంచం మీదనున్న ఆ స్త్రీ, సహోదరీ, నీ దగ్గర కూడా, ఒక ప్రార్థనా కార్డు ఉన్నది, అవును కదా? హహ్?

106 ఒక్క క్షణం, నా కుమారుడు ఇప్పుడే నాకు ఒక విషయం చెప్పాడు... ఇప్పుడు, ప్రార్థనా వరుసలో పిలువబడనైయున్నవారిలో, మంచములపై మరియు చక్రాల కుర్చీలలో లేదా అటువంటివాటిలో ఉన్నవారు, నేను...మేము మీ సంఖ్యను పిలిచినప్పుడు మీరు సరిగ్గా ఈ దిగువనే వరుస కడితే చాలు, నేనే క్రిందకి వచ్చి మీకు ప్రార్థన చేస్తాను, మీకు వేదిక మీదకు రావాలని లేకపోతే, లేదా వారు మిమ్మల్ని ఎత్తుకొని రావాల్సిన పరిస్థితి ఉంటే మిమ్మల్ని వేదిక వద్దకు తీసుకురావాల్సిన అవసరం కూడా లేదు...

ఇక్కడున్న ఆ చిన్న స్త్రీ ని నేను చూస్తున్నాను ఒక——ఒక...ఆమె ఒక కుర్చీలో కూర్చొనియున్నట్లు కనిపిస్తున్నది.

107 ఇప్పుడు యాభై-మూడు, యాభై-నాలుగు, యాభై-ఐదు, యాభై-ఆరు, యాభై-ఏడు, యాభై-ఎనిమిది, యాభై-తొమ్మిది, అరవై. మీరు ఇక్కడ వరుస కట్టండి, సరిగ్గా మీరున్నట్లే సంఖ్యా క్రమములో నిలబడండి. మంచిది. మంచిది, అరవై. అది...?

108 సరి, ఒక్క క్షణం ఆగండి, ఎక్కడో ఏదో సమస్య ఉన్నదని నేను నమ్ముతున్నాను. ఓ, ఎవరో పొందుకోడానికి ప్రయత్నిస్తున్నారు...ఆ చిన్న అమ్మాయి, ఆమె...? ఒక్క క్షణం ఆగండి. ఎవరైనా ఆమెను ఎత్తుకొని అక్కడికి తీసుకెళ్ళాలని కోరుతున్నదా? ఆ చిన్న అమ్మాయిని అక్కడే కూర్చోనివ్వండి. ప్రియా, నీ దగ్గర ఒక ప్రార్థనా కార్డు ఉన్నదా? ప్రార్థింపబడటానికి నీకు హక్కు ఉన్నది. ఒక్క క్షణం, ఆమెను ఆ కుర్చీలోనే కూర్చోనివ్వండి.

109 ప్రియా, దీని గురించి నీవు ఏమనుకుంటున్నావు? ఇది సత్యమని నీవు నమ్ముతున్నావా? ఇప్పుడు నిన్ను ఆవరిస్తున్న ఆ విచిత్రమైన అనుభూతి ఏమిటని నీవు అనుకుంటున్నావు? అది పరిశుద్ధాత్మయైయున్నది, కాదా? ప్రియా, నీవు దానిని నమ్ముతున్నావు, అవునా? సహోదరుడు బ్రెన్హామ్ చెప్పినది సత్యమని, ఈ సంగతులను ఎరుగుటకు దేవుని దూత నన్ను పంపాడని నీవు నమ్ముతున్నావా? నీవు దానిని నమ్ముతున్నావా? నీకు——నీకు అంగవైకల్యము లేదా అటువంటిదేదో ఉన్నదని నేను చూస్తున్నాను, నీ కాలు ఒకటి తీసివేయబడిందని నేను నమ్ముతున్నాను. అది నిజమేనా? అది సరియేనా? అవును, అది...ప్రియా, నీవు నాకు తెలియదు, నాకు తెలుసా?

110 ఒక సహోదరుడు అక్కడికి నడిచి వచ్చాడు, మరియు చూడండి, అది ఆ దర్శనముకు, అంతరాయం కలిగించింది. ఇప్పుడు, ఒక్క నిమిషం, ఇప్పుడు ఒక్క క్షణం మరలా అందరూ భక్తిపూర్వకముగా ఉండండి.

111 ఇప్పుడు, ప్రియా, మళ్ళీ ఇటువైపు చూడు, నేను కేవలం అనుసంధానం అవ్వాలని కోరుతున్నాను. చూడండి, నమ్మడానికి ప్రయత్నిస్తున్నవారు అనేకమంది ఉన్నారు, మరియు అది...ఇప్పుడు, అవును, అహ్-హహ్. నీవు...నీకు...క్యాన్సరు నీకు ఆ స్థితిని కలిగించినది, ప్రియా, అంతే కదా? నీవు...దాని కారణంగా నీ కాలును తొలగించవలసి వచ్చింది. అది ఇంకను నీ శరీరములో ఉన్నది, ఇంకను వ్యాపిస్తూ ఉన్నది. అది నిజము కాదా? ప్రియా, సరిగ్గా ఇప్పుడే నేను నీ కొరకు ప్రార్థించబోతున్నాను.

112 మా పరలోకపు తండ్రీ, అక్కడ కూర్చొనియున్న ఆ చిన్న పాప, ప్రియమైన దేవా, నీవు ఆమెను బ్రతుకనివ్వబోతున్నావని నేను నమ్ముతున్నాను. ఆ బిడ్డ మీద, ప్రియమైన, ఆ చిన్నదాని మీద కరుణ చూపుము. సరిగ్గా ఇప్పుడే ఆమెకు స్వస్థతను దయచేయుము. దేవుని కుమారుడైన, యేసుక్రీస్తు నామములో, ఈ ఆశీర్వాదము కొరకు నేను ప్రార్థిస్తున్నాను. ఆమేన్.

113 ప్రియా, దేవుడు నిన్ను దీవించును గాక. ఇప్పుడు నీవు బాగవ్వబోతున్నావని నీవు నమ్ముతున్నావా? నీవు నమ్ముతున్నావా? నీవు దానిని ఇప్పుడు

అంగీకరిస్తున్నావా? దేవుడు నిన్ను దీవించును గాక, అది మంచిది. నీవు అంగీకరించావు. అది నిజము, ఆయన నిన్ను కలుసుకున్నాడు.

[సహోదరుడు బిల్లీ పాల్ బ్రెన్హామ్, "నాన్న?" అని అంటున్నాడు.—సంపా.]

(మ్-హమ్?)

["బయట అక్కడ అంతమంది ప్రజలు ఉన్నారు, మరి వారిలో ఇరవైమంది మాత్రమే వరుసలోకి వచ్చారు. వారందరూ, U, యాభై-ఒకటి నుండి వందవరకు; వారిలో ప్రతి ఒక్కరు ఉండవలసియున్నారు."]

(ఏమంటున్నావు?)

["U, యాభై-ఒకటి నుండి వంద వరకు, రావాలని కోరుతున్నాను, కానీ అక్కడ కేవలం ఇరవైమంది మాత్రమే ఉన్నారు."]

(ఓ. ఓ, సరే.)

114 యాభై-ఒక్కటి నుండి వందవరకు, వరుసగా నిలబడండి, యాభై-ఒక్కటి నుండి వందవరకు, ఆ వైపున వరుస కట్టండి. ప్రతి ఒక్కరూ మీకు సాధ్యమైనంత భక్తిపూర్వకంగా ఉండండి, మీ పూర్ణ హృదయముతో నమ్మండి.

115 అయ్యా, ఏమిటి? [ఆ చిన్న పాప కార్డు గురించి ఒక సహోదరుడు వ్యాఖ్యానించాడు—సంపా.] ఓ, అవును. అది స్వస్థపరచదు, అది కేవలం...అయితే నా హృదయమంతటితో నేను నమ్ముతున్నాను...నేను చూడలేకపోయాను, ప్రజలు కదులుతూ ఉన్నారు. నేను ఆ అమ్మాయికి దగ్గరగా వెళ్ళబోతున్నాను...నేను నమ్ముతున్నాను...ఏమిటి...? వారు స్వస్థపరచబడినప్పుడు, నాకు ఒక తెల్లని వెలుగు కనబడుతుంది. అదే వెలుగు వెళ్తూ ఆశీర్వదిస్తుంది, అది ఒక ఆశీర్వాదముగా ఉన్నది, నాకు అది కనబడుతుంది. మరియు ఆ చిన్న అమ్మాయి బాగవ్వబోతున్నదని నేను నమ్ముతున్నాను. సహోదరీ, ఆమె బాగానే ఉన్నదని నేను నమ్ముతున్నాను. చూశారా? ప్రియా, నీవు కంగారుపడవలసింది ఏమీ లేదని నేను నమ్ముతున్నాను, నీవు బాగవ్వబోతున్నావు.

116 మంచిది. ఇప్పుడు, అందరూ...ఇప్పుడు, వారు, కొద్దిగా...ఇప్పుడు, వారు సంఖ్యా క్రమములో వచ్చునట్లు సహాయకులు జాగ్రత్త వహిస్తారు, ఎందుకంటే ఈ సంగతులు ఏ విధంగా జరుగుతాయో నాకు తెలియదు. ప్రభువు నడిపించిన ప్రకారమే...నేను కొనసాగవలసియున్నాను.

117 ఇప్పుడు, అందరూ భక్తిమర్యాదలతో ఉండండి. ఇప్పుడు, ఆ వెనుక ప్రార్థనా వరుసలో ఉన్న మీలో ఎంతమంది, ఇప్పుడు, మీరు—మీరు బాగవ్వబోతున్నారని మీ హృదయమంతటితో నమ్మబోతున్నారు? మీరు బాగవ్వబోతున్నారని, మీ హృదయమంతటితో దానిని నమ్మండి. ఇప్పుడు మిమ్మల్ని మీరు ప్రభువైన యేసుకు అప్పగించుకొని, మరియు, "నా పరలోకపు తండ్రీ, ఇప్పుడు నేను నిన్ను, నా స్వస్థకునిగా అంగీకరిస్తున్నాను. మరియు ఏమి జరిగినా గాని, ఈ రాత్రి నీ కృపచేత, నేను ఆ ప్రార్థనా వరుసగుండా వస్తున్నప్పుడు, నేను నీ ఆశీర్వాదములను స్వీకరిస్తాను. మరియు నాపై చేతులు ఉంచబడినప్పుడు నేను స్వస్థత పొందుతానని నేను నమ్ముతున్నాను. ఇకమీదట నేను ఎన్నడూ ప్రతికూల సాక్ష్యమును కలిగియుండను. నేను ప్రభువును నమ్మబోతున్నాను" అని చెప్తారా?

మీరు మీ చెయ్యి పైకెత్తి, మరియు, "నేను దానిని నమ్ముతున్నాను, మరియు నేను ఇప్పుడు దానిని ఒప్పుకుంటున్నాను" అని చెప్తారు? దేవుడు మిమ్మల్ని దీవించును గాక.

118 ఒకసారి ఒకరు నాతో ఇట్లన్నారు, నాతో కాదు, అయితే మరొక సహోదరునితో అన్నారు, ఒక—ఒక సేవకుడు అతనిపై విరుచుకుపడ్డాడు, "ఓ, అది సిగ్గుచేటు! ఏదైనా జరుగకముందే విశ్వసించమని అతడు ప్రజలకు చెప్తుంటాడు," అని అన్నాడు.

119 మీరు విశ్వాసము ద్వారా కాకుండా మరి ఏ విధంగా స్వస్థత పొందగలరు? దేవుడు శారా ద్వారా తనకు ఒక కుమారుణ్ణి అనుగ్రహించబోతున్నాడని అబ్రాహాము దేవుడిని నమ్మాడు, మరైతే ఇరువై-ఐదు సంవత్సరాల వరకు అది అసలు జరుగనేలేదు, అయినప్పటికీ అది తప్పక జరుగబోతున్నదని నమ్ముతూ అతడు ఎల్లవేళలా విశ్వాసములో మరింత బలవంతుడయ్యాడు. మరియు మనము అబ్రాహాము సంతానమైయున్నాము. అది నిజమేనా?

120 మంచిది. ఇప్పుడు ప్రతియొక్కరు ఎంతో భక్తిమర్యాదలతో ఉండండి. ఇప్పుడు, పరిశుద్ధాత్మ---ఒక్క క్షణము. ఇప్పుడు, నేను గాఢమైన అభిషేకము క్రిందకు రాగలుగుటకు ముందు బహుశా అది నాకు కొద్దిగా వివేచనను ఇస్తుందేమో, కేవలం ఒక్క క్షణం, మరియు—మరియు పిదప---పిదప ప్రజలు వరుసలో రావచ్చును. మరియు నీటి కొలనులోనికి దిగినట్లుగానే, వారు కేవలం ఇక్కడికి వచ్చి మరియు విశ్వసిస్తే చాలని నేను నమ్ముతున్నాను, ప్రభువుయొక్క దూత ఇప్పుడు ఈ వేదికపై ఉన్నాడు, మరియు ఆయన దానిని చేస్తాడు.

ఇప్పుడు మనం ప్రార్థించుకుందాం.

121 తండ్రీ, నీవు సమస్త విషయములను ఎరిగియున్నావు; నాకు ఏమియు తెలియదు. అయితే నీవు ఇప్పుడు గొప్పగా దర్శించి మరియు నీ ప్రజలను ఆశీర్వదిస్తావని మేము—మేము ప్రార్థిస్తున్నాము, మరియు ప్రభువా, సరిగ్గా ఇప్పుడే, వారితో మాట్లాడుము, మరియు వారిని స్వస్థపరచుము. మరియు నీవు ఇప్పుడిక్కడ ఉన్నావని, మరియు---నీ సేవకుడితో ఉన్నావని ఒక కార్యరూపణను అనుగ్రహించుదువు గాక. ప్రభువా, దానిని అనుగ్రహించుము. మరియు ప్రతీ ఒక్కరు స్వస్థపరచబడుదురు గాక. యేసుక్రీస్తు నామములో. ఆమేన్. ఆమేన్.

మంచిది, ఇప్పుడు ప్రార్థనలో ఉండండి. మరియు మీరు గనుక---

122 ఇప్పుడు, మీరు, మీ రోగిని తీసుకొనిరండి. ఇప్పుడు ఒక్క క్షణం. ఇప్పుడు, సరిగ్గా ఏమిటో నాకు తెలియడంలేదు. అమ్మా, నీవు ఎలా ఉన్నావు? వస్తున్న వ్యాధిగ్రస్తులు, మీకు తెలుసా, ఇంకేంటి, వారు—వారు విన—వినగలుగునట్లు నేను దీనిని పైకి జరుపుతున్నాను, నా ఉద్దేశ్యమేమిటంటే బయట ఉన్న ప్రజలకు వ్యాధిగ్రస్తుల మాటలు వినబడుటకైయున్నది, మీరు చూడండి, అదే నా ఉద్దేశ్యము. మరియు నీవు, నీవు ప్రార్థించబడటానికి వచ్చావు. మరియు నీవు, స్వయంగా నీ గురించి, కొంత తెలుసుకోవాలని కోరుతున్నావు, ఎందుకంటే నేను—నేను—నేను దానిని అనుభూతి చెందుతున్నాను, అది నీవు తెలుసుకోవాలని ఆశపడుతున్న ఏదో విషయమైయున్నది, అది నీ—నీ పరిస్థితుల గురించైయున్నది.

123 నీవు ఉద్రిక్తతతో ఉన్నావు, కాదా? తీవ్రమైన ఉద్రిక్తతతో ఉన్నావా. అంతే కాకుండా, నీవు చాలావరకు బరువు తగ్గావు కదా? నీ కంటే చాలా లావుగా ఉన్న ఒక స్త్రీ నా ఎదుట నిలబడటాన్ని నేను చూస్తున్నాను. మరియు, హే, నీవు ఒక సేవకురాలివి కాదా, లేదా వాక్యమునకు సంబంధించిన అటువంటిదేదో అయ్యున్నావు కదా? నీవు ఉపదేశిస్తావు కాదా, లేదా అక్కడ అటువంటిదేదో చేస్తావు కదా? అవును, నీవు అదేనని నేను అనుకున్నాను. అహ్-హహ్. ఇప్పుడు నీవు నమ్ముతున్నావా? నీవు ఎల్లవేళలా తీవ్రమైన ఒత్తిడిలో బిగుసుకుపోయిన స్థితిలో ఉన్నావు. అది ఏమిటంటే, నిన్ను నీవు తీవ్రమైన ఒత్తిడికి గురిచేసుకున్నావు; ఏదేమైనప్పటికీ, నీవు చాలా ఒత్తిడిలోనుండి వెళ్ళావు. కొంతకాలం నుండి నీవు ఆందోళన చెందడం ప్రారంభించావు, మరియు నీకు ఏదో సంఘటన జరిగింది, దాని ద్వారా నీవు మొత్తం బిగుసుకుపోయిన స్థితిలోకి వెళ్ళిపోయావు. ఇప్పుడు, అది నిన్ను అడ్డగించడానికి ప్రయత్నిస్తున్న దయ్యము తప్ప మరేదీ కాదు, ఇప్పుడు అది, సాతానుడు నిన్ను శపించడానికి మరియు ఆ విషయాలను నీ ఎదుట అడ్డుగా వేయడానికి ప్రయత్నించడమైయున్నది. మరియు...కానీ నీవు దానిని అంగీకరించకూడదు, నీవు దానిని క్రింద పడవేసి మరియు——మరియు ఇప్పుడు నమ్మవలసియున్నావు. అది నిజమేనా? సరే, ఒక్క క్షణము ఇక్కడికి రమ్ము.

124 ఓ తండ్రీ, నీ కనికరములను బట్టి మరియు నీ దయాళుత్వమును బట్టి నేను నీకు కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను, మరియు సరిగ్గా ఇప్పుడే నీవు మా ప్రియ సహోదరిని స్వస్థపరచుమని నేను నిన్ను ప్రార్థిస్తున్నాను.

125 దయ్యమా, ఆ స్త్రీని విడిచిపెట్టుము, ఆమె నుండి బయటకు రమ్ము, యేసుక్రీస్తు నామములో, ఆమెను విడిచిపెట్టుము!

126 ఇప్పుడు సహోదరీ, ఇటు చూడు, ఇప్పుడు నీవు దానిని స్వీకరిస్తున్నావా? మంచిది. ఆనందముతోను సంతోషముతోను వెళ్ళుము, మరియు ప్రభువుయొక్క పనిలో ప్రవేశించుము.

127 ఇప్పుడు, మనమందరం ఇట్లు చెప్దాము, "ప్రభువుకు స్తోత్రము." ఆ సహోదరి బాగవబోతున్నది, ఆమె క్షేమముగా ఉంటుంది.

128 ఇప్పుడు ఒక్క క్షణము. ఇప్పుడు, ఇక్కడ నా ప్రక్కన ఇంకొకరు నిలబడియున్నారు. ఇప్పుడు ప్రతియొక్కరు...

129 అయ్యా, ఇక్కడికి రా. [ఆ సహోదరుడు ఇట్లంటున్నాడు, "అయ్యా, నా సమస్య ఏమిటి?"——సంపా.] ఏమిటయ్యా? ["అయ్యా, నా సమస్య ఏమిటి?"] సరే, నీవు ఇటువైపు చూసి మరియు నేను దేవుని సేవకుడినని నమ్మినట్లైతే... ఇప్పుడు, ఈ జీవిత యాత్రలో మనము——మనము అపరిచితులమైయున్నాము, నా సహోదరుడా, నీవు అక్కడ నిలబడియుండటం తప్ప, నీవు ఎవరివో నాకు——నాకు తెలియదు. మరియు నీవు ఇక్కడికి వచ్చినప్పుడు, నీలో ఒక స్వాగతించే ఆత్మ ఉందని నేను గ్రహిస్తున్నాను. మరియు నీవు కూడా, బాధపడుతున్నావు. అది నిజము. నీకు——నీకు కడుపు సంబంధమైన సమస్య ఉన్నది, కాదా? అవును, అయ్యా, అది నిజము, నీవు బాధను అనుభవిస్తున్నావు. ఆహారము నీ ముందుకు వచ్చి మరియు పిదప దూరంగా వెళ్ళిపోవడం నాకు కనిపిస్తున్నది, కాబట్టి నాకు తెలుసు. హే, నీవు కూడా, ఒక సేవకుడివి కదా? నీవు కూడా, ఒక సువార్త

సేవకుడివి. అది నిజము కాదా? అవును, అయ్యా. మరియు——మరియు నీవు——నీవు ఒక విశ్వాసివి, సహోదరుడా, నీవు కాదా? మరియు నీవు స్వస్థపరచబడాలని కోరుతున్నావు, నీవు కోరడంలేదా? సహోదరుడా, ఇప్పుడు ఒక్క నిమిషము నీవు ఇక్కడికి రా.

130 మా పరలోకపు తండ్రీ, ఈ రాత్రి నేను నీ సేవకునిపై నా చేతులను ఉంచుతున్నాను, ప్రభువా. మరియు వారు రోగుల మీద చేతులు ఉంచినట్లైతే వారు స్వస్థత పొందెదరు అని బైబిలు చెప్పినది.

131 సాతానా, ఈ మనుష్యుడిని విడిచిపెట్టుము, నీవు అతడిని బంధించడానికి ప్రయత్నిస్తున్నావు, యేసుక్రీస్తు నామములో, అతడిని విడిచిపెట్టుము!

132 ఇప్పుడు, నా సహోదరుడా, నీ కడుపు సమస్యను కలుగజేసినది ఇప్పుడే ఇక్కడ నుండి వెళ్ళినట్టి ఆ సహోదరి పరిస్థితి వంటిదే, అది ఒక ఉద్రిక్తత సమస్యయైయున్నది. నీవు చాలా కాలంగా ఉద్రిక్తతతో ఉన్నావు, మరియు ఇటీవల అది ముందెన్నటి కంటెను ఎక్కువైపోయినది. అది నిజము కాదా? అవును అయ్యా. మరియు పిదప దీనిని కలుగజేసిన అనేక ఇబ్బందులు, మరియు మొదలగునవి నీకు ఎదురైనవి. ఇప్పుడు, నీవు నేరుగా వెళ్ళుము...నేను నీకు సత్యమును చెప్పాను. అది నిజమేనా? నీవు ఒక సేవకుడవైయున్నావు. అది నిజమైతే నీ చెయ్యిని పైకెత్తు. అది——అది నిజమే. మంచిది. ఇప్పుడు నీవు...యేసుక్రీస్తు ద్వారా తప్ప, నేను దానిని తెలుసుకునే మార్గమే లేదు. అది నిజమేనా? నీవు, ఇప్పుడు, అక్కడ ఒక——ఒక సువార్త సేవకుడ్డెయుండుటను బట్టి, సరిగ్గా ఇక్కడ ఏదో వింతగా ఉండటాన్ని నీవు అనుభూతి చెందుతున్నావు, లేదా, ఒక——ఒక ప్రేమ అనుభూతిని పొందుచున్నావు, మరియు...అది నిజమేనా? ఇప్పుడు, అది నిజమేనని ప్రజలు చూసేటట్లు, నీ చెయ్యిని పైకెత్తు. అవును.

133 ఇప్పుడు, ఆయన అతనితో మాట్లాడినాడని అతడు సాక్షమిస్తున్నది, ప్రభువుయొక్క దూతయైయున్నాడు. ఇప్పుడు, ఇది ప్రభువుయొక్క ఆత్మ గాక, మరియేమిటి? ఆ వ్యక్తి గురించి నాకు ఏమీ తెలియదని పరలోకమందున్న దేవునికి తెలుసు...అయితే ఇప్పుడే ఇక్కడ వేదిక వద్ద నిలబడియుండగా, అతడు వస్తున్నప్పుడు, ఒక స్వాగతించే ఆత్మను నేను అనుభూతి చెందాను. "నీవు ఒక క్రైస్తవ విశ్వాసివి," అని నేను చెప్పాను. ఇప్పుడు, అది మన యజమానుడిలోనుండి నతనయేలుతో ఇట్లు చెప్పిన అదే ఆత్మయైయున్నది, "ఇదిగో ఇతడు నిజముగా ఇశ్రాయేలీయుడు, ఒక విశ్వాసియైయున్నాడు, ఒక ఇశ్రాయేలీయుడు ఇతనియందు..."

మరియు అందుకతడు ఇట్లన్నాడు, "నీవు నన్ను ఎప్పుడు ఎరుగుదువు?"

134 మరియు ఇక్కడ, నేను అతణ్ణి చూసాను, అతని సమస్తను, అతని పరిస్థితులను మరియు అతని కడుపు సమస్యను, మరియు మొదలగువాటిని చూశాను, అవి నిజమేయైయున్నవి, అతడు ఆత్మయొక్క సాక్ష్యాన్ని అనుభూతి చెందుతున్నాడు. అది అంత్యదినములలో ఇక్కడ ఉంటుందని ప్రభువైన యేసుక్రీస్తు మనకు వాగ్దానము చేసినట్టి అదే ఆత్మయైయున్నదా?

135 నా సహోదరుడా, దేవుడు నిన్ను దీవించును గాక. వెళ్ళుము మరియు నీవు ఒక ఆరోగ్యవంతమైన వ్యక్తిగా ఉండబోతున్నావు. దేవుడు నిన్ను దీవించును గాక,

మరియు నీతో ఉండును గాక...

మనమందరము, ప్రతియొక్కరము ఇట్లు చెప్దాము, "ప్రభువుకు స్తోత్రము," మరియు విశ్వసించేవారందరినీ బాగుచేయడానికి దేవుడు ఇక్కడ ఉన్నాడని మీ హృదయమంతటితో నమ్మండి.

136 సరే, సహోదరి, ఇప్పుడు రండి. నీవు ఆ కుర్చీలో కూర్చొనియుండగనే స్వస్థతపొందావని నేను నీతో చెప్పినట్లైతే ఏమిటి? సహోదరీ, నీవు స్వస్థపరచబడ్డావు. నీ మార్గమున వెళ్ళి ఆనందించుము మరియు స్వస్థత పొందుము. ఆమేన్.

137 ఇప్పుడు, జనసమూహములో ఉన్నవారు గ్రహించునట్లు, కొందరు ప్రజలు... అక్కడ ప్రార్థనా కార్డులు లేని మీలో కొందరు ఇటు వైపు చూడాలని నేను కోరుతున్నాను, మీరు నమ్మాలని నేను కోరుతున్నాను.

138 మధుమేహముతో మరియు మొదలగువాటితో బాధపడుతూ ఇప్పుడే అక్కడి నుండి వెళ్ళినట్టి ఆ చిన్న సహోదరి, ఇప్పుడు ఆమె బాగవ్వబోతున్నది, ఆ రక్తహీనత కూడా తగ్గిపోతుంది.

139 ఇప్పుడు, కేవలం విశ్వాసం కలిగియుండండి. ఇప్పుడు ఆగండి, ఇక్కడ మంచం మీదనున్న ఒక స్త్రీ నా వైపు చూస్తున్నది. ఇప్పుడు, అమ్మా, కేవలం నీతో మాట్లాడటం ద్వారా నేను నిన్ను అనుసంధానించాలని అనుకుంటున్నాను. నీ దగ్గర ఎటువంటి ప్రార్థనా కార్డు లేదు, మరియు నీవు ఒక అపరిచితురాలవు; మరియు నాకు నీవు తెలియదు, అయితే నీవు కీళ్ళవాతంతో బాధపడుతున్నావు. అది నిజము కాదా? అది నిన్ను, క్రుంటిదానిలా కూడా చేసేసింది. అది నిజము కాదా? మరియు ఇప్పుడు, నీవు నీ హృదయమంతటితో నమ్మినట్లైతే, మరి ఈ వేదికపై దేవుని అద్భుతములు, లేదా, అటువంటి కార్యాలు జరగడం మొదలైనప్పుడు, నేను మీ స్థానములో ఉంటే మాత్రం, "యేసుక్రీస్తూ, ఇప్పుడు నేను నిన్ను అంగీకరిస్తున్నాను," అని నేను చెప్తానని నేను నమ్ముతున్నాను. ఇక్కడ నేరుగా చక్రాలకుర్చీలో కూర్చొనియున్న ఆ స్త్రీకి అడ్డంగా ఒక వ్యక్తి దృష్టిని లాగుతున్నాడు తద్వారా ఏమి జరుగుతుందో నేను స్పష్టంగా చూడలేకపోతున్నాను. కానీ నీవు కేవలం నీ—నీ హృదయమంతటితో ఆయనను అంగీకరించినట్లైతే, దేవుడు నిన్ను ఆ బంధకముల నుండి విడిపిస్తాడని, మరియు నీవు లేచి ఈ భవనం నుండి బయటకు వెళ్ళి ఒక ఆరోగ్యవంతమైన వ్యక్తిగా ఉండగలుగుతావని నేను నమ్ముతున్నాను. ఇప్పుడు దాని గురించి ఆలోచించు. నీవు విశ్వాసమును కలిగియుండటానికి ప్రయత్నిస్తున్నావు, అవును కదా? నీవు దానిని కలిగియుండటానికి ప్రయత్నిస్తున్నావు. నీ హృదయములో, నీవు ఒక కోరికను కూడా కలిగియున్నావు, అవును కదా? దేవునికి దగ్గరగా నడవాలి, ఆయన ప్రక్కన, మరింత సన్నిహితంగా నడవాలి అనే కోరిక నాకు కనిపిస్తున్నది, నీ పైన, నీ మీద చుట్టూ ఒక నీడవంటిది కదులుతున్నట్లు నాకు కనబడుచున్నది.

140 ఇంకొకరు ఇప్పుడే...ఇప్పుడు ఒక్క క్షణం, దేవుని ఆత్మ కదలాడుచున్నది. అది సరిగ్గా అక్కడ కూర్చున్న ఆ స్త్రీ అని నేను నమ్ముతున్నాను, లేదా, సరిగ్గా ఇక్కడున్న ఆ పురుషుడు కావచ్చును, కాదు, అది వెనుక ఆ సీటులో కూర్చున్న ఆ స్త్రీ అని నేను నమ్ముతున్నాను. ఏదో తప్పు ఉన్నది, రక్తము, సహోదరి, అది నిజము కాదా? నీకు

రక్తహీనత ఉంది కదా లేదా–...అవును, సరిగ్గా అదే. అది నిజము కాదా? నీ కాళ్ళపై నిలబడుము. యేసుక్రీస్తు నిన్ను బాగు చేస్తాడు. ఆ...ఆమేన్. ఆ స్త్రీయే...అవును.

141 సరిగ్గా ఆమె వెనుకనే, ఇంకొకరు కూడా ఉన్నారు. అది సరియే. అమ్మా, లేచి నిలబడు. అది నిజం, నీవు దాని నుండి కోలుకోబోతున్నావు.

142 ఇప్పుడు ఒక క్షణం ఆగండి, ఆ స్త్రీ, అక్కడ నీ ప్రక్కనే కూర్చున్న నీ స్నేహితురాలు, క్యాన్సరుతో బాధపడుతున్నది, సరి, సహోదరి, లేచి నిలబడము. నీవు కేవలం నమ్మినట్లైతే ప్రభువైన యేసు ఆ క్యాన్సర్ నుండి నిన్ను బాగుచేస్తాడు. ఆమేన్.

ఇప్పుడు ప్రతియొక్కరు ఎంతో భక్తిగౌరవముతో ఉండండి. మంచిది, కుమారుడా, ఆ స్త్రీని తీసుకురా.

143 సహోదరి, నీవు ఒక విశ్వాసివా? పరిశుద్ధాత్మ ఇప్పుడు ఇక్కడ ఉన్నాడని నీవు నమ్ముతున్నావా? నీవు అనుభూతి చెందుతున్న ఈ విషయము ఆయనే అని నీవు నమ్ముతున్నావా? నా——నా సహోదరీ, యేసుక్రీస్తు నామములో, నీ స్వస్థత కొరకు నేను నిన్ను ఆశీర్వదిస్తున్నాను. వెళ్ళి ఆరోగ్యముగా ఉండుము. దేవుడు నిన్ను ఆశీర్వదించును గాక.

ఇప్పుడు విశ్వాసం కలిగియుండండి, ప్రతియొక్కరు మీ పూర్ణ హృదయముతో నమ్మండి.

144 ఇప్పుడు, చిన్న సహోదరీ, ఈ మధ్యాహ్నము దాని గురించి నీకు ఏ విధంగా అనిపిస్తున్నది? నీవు ఒక విశ్వాసివేనా? నీ కొరకు దీనిని చేయడానికి దేవుడు నన్ను పంపించాడని నీవు నమ్ముతున్నావా? నీవు——నీవు నీ హృదయమంతటితో నిజంగా దానిని నమ్ముతున్నావా? నీవు నమ్ముతున్నావు. నేను నీ గురించి ఏమాత్రం ఎరుగకయుండగనే, నీ సమస్య ఏమిటో నీతో చెప్పగలిగితే, దాని గురించి నీవు ఏమనుకుంటావు? అది అద్భుతంగా ఉంటుంది, కాదా? ఇప్పుడు చూడు, ఇది ఖచ్చితంగా నిజమని నీవు తెలుసుకోడానికి చెప్తున్నాను, నీవు చాలా కాలంగా ఈ స్థితిలో ఉన్నావు, అవును కదా? అది నిజం, చిన్నప్పటినుండే ఇలా ఉన్నావు. మరియు అవును ఇప్పుడు, నీ కళ్ళకు అస్టిగ్మటిజం ఉంది, దాని కారణంగానే, నీకు మంచి కంటిచూపు లేదు. అది నీ సమస్యలలో ఒకటైయున్నది, మొత్తమంతా అది మాత్రమే కాదు. పిదప నీవు, ఇంకా...నీవు దేవునికి సేవ చేయడానికి ప్రయత్నించిన విధానములో నీవెన్నడూ పూర్తిగా తృప్తి పొందలేదని నేను చూస్తున్నాను, నీవు ఎల్లప్పుడూ దేవునితో మరింత లోతైన నడకను కోరుకున్నావు, ఎందుకంటే ఒక నీడ నీ మార్గమును వెంబడించడాన్ని నేను చూస్తున్నాను. నీవు ఒక గుండెజబ్బుతో కూడా, బాధపడుతున్నావు, (అది నిజము కాదా?), అది నిన్ను ఇబ్బంది పెడుతున్నది. అది నిజము కాదా? ఇప్పుడు, ఒకవేళ...అది సత్యమేనా? నేను నీకు సత్యమునే చెప్పానా?

145 ఇప్పుడు, దేవుని సేవకునిగా నా మాటను నీవు అంగీకరిస్తావా? అది గనుక... నీ జీవితంలో ఏమి జరిగిందో నాకు తెలిస్తే, నీ జీవితంలో ఏమి జరగబోతుందో కూడా నాకు తెలుసా? నీవు ఆయనను నీ స్వస్థకునిగా అంగీకరిస్తున్నావని, మరియు మార్గమున నీ తల ఎత్తుకొని, సంతోషిస్తూ, దేవుడిని స్తుతిస్తూ వెళ్తావని, మరియు ఆయనకు సాధ్యమైనంత సమీపంగా జీవిస్తావని, మరియు శ్రేయస్సు గల

స్త్రీగా ఉంటావని ఇప్పుడు నీవు దేవుని ఎదుట చెప్తావా? దానిని చేయడానికి నీవు ఇష్టపడుతున్నావా? ముందుకు రా.

146 మా పరలోకపు తండ్రీ, ఈ యవ్వన స్త్రీని నేను ఆశీర్వదిస్తున్నాను, పరిస్థితులన్నిటినీ తీసివేయుము. ప్రభువా, ఆమె ఆ లక్ష్యము వైపుకు తీవ్రంగా చొచ్చుకొనివస్తున్నది, అక్కడికి చేరుకోడానికి ప్రయత్నిస్తున్నది. సాతానుడు ఆమెను అకాల మరణము ద్వారా సమాధిలోకి పంపాలని నిశ్చయించుకున్నాడు, కానీ ఆమెను స్వస్థపరచడానికి నీవు ఇక్కడ ఉన్నావు. ప్రభువా, ఈ గుండె జబ్బు ఆమెను విడిచిపెట్టాలని, మరియు ఆమె ఒక—ఒక శ్రేయస్సు గల స్త్రీగా ఉండాలని, నేను ఆమెను ఆశీర్వదిస్తున్నాను. యేసుక్రీస్తు నామములో. ఆమేన్.

147 ఇప్పుడు, నీవు దానిని నమ్ము. మంచిది. సహోదరీ, నీవు నీ కళ్ళజోడును కూడా, తీసివేయవచ్చును, మరియు వేదిక దిగి వెళ్ళి ఆరోగ్యవంతముగా ఉండవచ్చును. నీవు దీవించబడుదువు గాక.

మనమందరం కలిసి, "ప్రభువుకు స్తోత్రము," అని చెబుదాము.

148 మంచిది. ఇప్పుడు, ఈమె వంతు. ఇప్పుడు నేను చూస్తున్నాను, నీ...నీ కళ్ళ పరిస్థితి చాలా దారుణంగా ఉంది, నీకు గ్రుడ్డితనము కలుగుతున్నది. మరియు దేవుడు నిన్ను స్వస్థపరుస్తాడని నీవు నమ్ముతున్నావా? నీ పూర్ణ హృదయముతో నమ్ముతున్నావా?

149 చూడండి, అక్కడ నిలబడియున్న ఎవరో, నాకు అడ్డుగా వచ్చారు. అది ఆటంకముగా ఏర్పడకముందే నేను దానిని పట్టుకున్నాను. ఏమిటో నేను చూస్తున్నాను...

150 ఇప్పుడు, నీవు చూపును కోల్పోతున్నావు. మరియు అమ్మా, నీకు చూపును ఇవ్వడానికి యేసుక్రీస్తు ఇక్కడ ఉన్నాడు. నీవు దానిని నమ్ముతున్నావా? నీ హృదయమంతటితో నమ్ముతున్నావా? ఇప్పుడు, అమ్మా, నీవు కొద్దిగా వృద్ధురాలవు కావచ్చును, కానీ దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు. నేను నీ చెయ్యిని పట్టుకున్నప్పుడు, ఈ రాత్రి ఇంట్లో నా కొరకు ప్రార్థిస్తున్న నా స్వంత తల్లి గురించి నేను ఆలోచిస్తున్నాను; ప్రతీ రాత్రి ఆమె ప్రార్థిస్తుంది. అయితే నీవు కలిగియున్న రక్షణకు వెలుపల, నీవు పొందుకోగల అత్యంత గొప్ప మాతృ దినోత్సవపు ఆశీర్వాదములలో ఒకటి, ఏమిటంటే, నీవు బాగా చూడగలిగి మరియు స్వతహాగా అటు ఇటు వెళ్ళగలగడమే. అది అద్భుతంగా ఉండదా? ఇప్పుడు, ప్రియమైన అమ్మా, ఈ దినములలో ఏదో ఒక రోజు నీవు మరియు నేను మన ప్రభువైన యేసుయొక్క సన్నిధిలో నిలబడబోతున్నామని నాకు తెలుసు. ఇప్పుడు, నిన్ను స్వస్థపరచమని నేను ఆయనను అడుగబోతున్నాను, మరియు నేను ఆయన గురించి చెప్పినది సత్యమని నీవు నమ్ము. మరియు ఇప్పుడు నీవు నీ తలను వంచాలని నేను కోరుతున్నాను.

151 నా తండ్రీ, ఒక ప్రియమైన తల్లి నా భుజంపై తన తలను ఆనించి, ఏడుస్తూ ఉన్నది, అంధురాలిగా ఉన్నది, సాతానుడు ఆమెకు ఈ దుష్ట కార్యాన్ని చేశాడు, ఆమె కన్నుల నరాలు పాడైపోయినవి, మరియు ఆమె అంధురాలైనది. అయితే తండ్రీ, ఆమెకు చూపును తిరిగి అనుగ్రహించడానికి నీవు ఇక్కడ ఉన్నావు. ఈ రాత్రి ఆమె ఎంతో దీనంగా మరియు లోబడుతూ నిలబడియున్నది, నేను

పూర్వకాలపు శారా గురించి ఆలోచిస్తున్నాను, ద్వారము వద్దనున్న గ్రుడ్డి బర్తిమయి గురించి ఆలోచిస్తున్నాను, నీవు ఎవరి మీదనైతే ఉమ్మివేసి అతని కన్నులను అభిషేకించావో ఆ వ్యక్తి గురించి ఆలోచిస్తున్నాను. ఇప్పుడు, తండ్రి, ఈ రాత్రి నీవు గనుక ఒక మాంసపు శరీరములో ఇక్కడ మా మధ్యన కూర్చొనియుంటే, ఆమె పరిగెత్తి వచ్చి, తన తలను నీ భుజంపై ఆనించేది, ప్రియమైన తండ్రీ, నీవు ఆమెను ఆశీర్వదించేవాడవు. మరియు నాకు తెలుసు...నేను ఎంతో అల్పమైన ప్రత్యామ్నయమునైయున్నాను, అయితే, ప్రియమైన దేవా, నీవు నీతిని వెదుకుచున్నట్లైతే, అది ఎక్కడ కనుగొనబడుతుంది? కాబట్టి తండ్రీ, నీవు ఆమెకు మరలా తన చూపును అనుగ్రహిస్తావని, నేను ఆమెను ఆశీర్వదిస్తున్నాను. నీ కుమారుడైన యేసు నామములో, ఈ గ్రుడ్డి ఆత్మ ఈ వృద్ధ తల్లిని విడిచిపోవు గాక, మరియు ఆమె ఇప్పుడు చూడగలుగును గాక. యేసుక్రీస్తు నామములో. ఆమేన్.

152 ఇప్పుడు, అమ్మా, నీవు ఇక్కడ నా వైపు చూడాలని నేను కోరుతున్నాను. నేను నీకు కనబడుతున్నానా? నేను నీకు బాగా కనబడుతున్నానా? కేవలం నీకు తెలియడం కోసం, నీవు నా ముక్కు మీద నీ వ్రేలును పెట్టాలని నేను కోరుతున్నాను...నీకు నా వ్రేళ్ళు కనబడుతున్నాయా? [ఆ సహోదరి ఇట్లు చెప్తున్నది, "ఎలాగైనా, నాకు కొంతవరకు కనిపిస్తున్నది."—సంపా.] మంచిది, ఇప్పుడు నీకు నా వ్రేళ్ళు కనబడుతున్నాయా? ["ఓ, అవును కనిపిస్తున్నాయి."] నీకు అవి కనబడుతున్నాయా? నేను ఎన్ని వ్రేళ్ళను చూపిస్తున్నాను? ["ఒకటి."] మరి, ఇప్పుడు ఎన్ని? ["రెండు."] అదిగో, అమ్మా, నీవు నీ చూపును పొందుకున్నావు.

153 ఏమి జరిగిందంటే, సాతానుడు, ఒక గ్రుడ్డి ఆత్మ...ఇప్పుడు, "ఆ చెవిటి మరియు మూగ ఆత్మ..." అని, బైబిలు గ్రంథము చెప్పినది. ఇప్పుడు, అది—అది మీ చెవియొక్క కర్ణభేరి పనిచేయకపోవడం వలనే అని, లేదా మీ కళ్ళు, ఆ నరాలు పనిచేయకపోవడం వలనే అని వైద్యుడు చెప్తాడు, మీకు తెలుసు కదా. కానీ వినండి, అది ఏమిటంటే, ఆ నరం పనిచేయడంలేదు అని మాత్రమే, అతడు చెప్తాడు. అయితే దానిని పనిచేయకుండా చేసినది ఏమిటి? సహజాతీతముగా ఏదో దానిని పట్టుకుంటున్నది, మీ శరీరమంతటిలో అవి పనిచేయకుండా పోలేదు, కేవలం అక్కడ మాత్రమే పనిచేయడం ఆగిపోయింది. మంచిది. ఇప్పుడు, నా చెయ్యి చుట్టు ఒక పారదర్శకమైన పట్టీ కట్టినట్లైతే, అది నా చెయ్యిని ఆ విధంగా పట్టుకొనియుండగా, అది రక్తప్రసరణను ఆపివేస్తుంది. చూశారా? మరి అప్పుడు, నేను వ్రేళ్ళపై ఎంత మందు రాసినా ప్రయోజనం ఉండదు, చేయాల్సిన పని ఏమిటంటే సహజమైన రక్తప్రసరణ మరలా ప్రవహించునట్లు ఆ పట్టీని విప్పడమే. అది సరియేనా? అదే విధంగా, ఆ చూపుకు సంబంధించిన శక్తి, ఆ దృష్టి నాడిలోనుండి మీ కంటిలోకి ప్రవహించడంలేదు, ఎందుకంటే ఒక అతీంద్రియమైనది, ఒక దయ్యము, ఒక గ్రుడ్డి ఆత్మ మీ నరమును పట్టుకొని మరియు దానిని పట్టియుంచుతున్నది. చూశారా? ఇప్పుడు వాడు వెళ్ళిపోయాడు, ఆ కారణంగానే నీవు బాగుగా చూడగలుగుతున్నావు.

154 నీవు బాగవ్వబోతున్నావు. ఇప్పుడు నీకు మంచిగా, స్పష్టంగా కనిపిస్తుందా? కనబడుతున్నదా...? ఆమెకు ఇప్పుడు బాగుగా కనబడుతున్నదని ఆమె చెప్తున్నది. నా తల్లి, దేవుడు నిన్ను దీవించును గాక. ఆనందిస్తూ దేవుని స్తుతిస్తూ, నీయంతట నీవే వేదిక మీదనుండి వెళ్ళు. మనమందరం ఇట్లు చెప్దాము, "దేవునికి

స్తోత్రము కలుగును గాక."

155 సహోదరీ, నీవు ఎలా ఉన్నావు? ముందుకు రా. నీవు కూడా, నీ కంటి సమస్య నుండి స్వస్థపరచబడాలని కోరుతున్నావు, నీవు కోరడంలేదా. నీవు దేవుడిని నమ్ముతున్నావా? ఆయన దాదాపు పూర్తిగా అంధురాలైన ఆ స్త్రీని, మరి నిన్న రాత్రి పూర్తిగా గ్రుడ్డిదిగా ఉన్న ఆమెను చూడగలిగేలా చేసినట్లైతే, సహోదరి, ఆయన నీకు నీ చూపును అనుగ్రహించగలడా? ఇప్పుడు, సమీపముగా ఉన్న ఈ సన్నిధి నిన్ను స్వస్థపరచడానికే ఇక్కడ ఉన్నదని నీవు నమ్మాలని నేను నిన్ను కోరుతున్నాను. ఇప్పుడు, దేవుడు దానిని చేస్తాడని నీ హృదయమంతటితో నీవు నమ్మినట్లైతే, ఆయన నేరుగా నీ వద్దకు దిగివచ్చి మరియు నిన్ను స్వస్థపరచి, నిన్ను ఆశీర్వదించి, మరియు దానిని నీ నుండి తీసివేస్తాడు. నీ కళ్ళు క్రమంగా పాడవుతున్నాయి, అవి రోజు రోజుకు మరింత చెడిపోతున్నాయి. అది నిజము కాదా? అది అదేయైయున్నది, సహోదరీ, అది దయ్యముయొక్క శక్తియైయున్నది, దానిని మూసివేస్తున్నది...వైద్యులు దాని విషయంలో ఇంకేమియు చేయలేరు, ఎందుకంటే, చూడండి, దాని—దాని పనైపోయినది, వైద్యుడు కూడా దానిని చెప్పేశాడు. ఇప్పుడు, అది...అది అక్కడ ఆ నరమును, ఆ దృష్టి నరమును మూసివేస్తున్నది, ఆ శక్తి ఇక ఎంతమాత్రమూ దానిలోనుండి ప్రవహించదు.

156 ఇప్పుడు, ఆ నరము నీ చేతిలో మూసుకుపోలేదు, లేదా—లేదా ఇంకెక్కడా మూసుకుపోలేదు, అది నీ కంటిలోనే మూసుకుపోయినది; అది నీ చెవులలో మూసుకుపోయియుంటే, నీకు వినబడదు. ఇప్పుడు, వైద్యుడు, ఆ నరము పనిచేయడం ఆగిపోయింది అని చెప్తాడు, అవును అతడు ఐదు ఇంద్రియాలపై మాత్రమే పనిచేస్తాడు. కానీ యేసు, "చెవిటి ఆత్మ ఆ మనుష్యుని వదిలిపోయినప్పుడు" అని అన్నాడు, చెవిటి ఆత్మ. "గ్రుడ్డి ఆత్మ ఆ మనుష్యుని వదిలిపోయినప్పుడు." చూశారా? అతడు...అది ఒక ఆత్మయైయున్నది, సహజాతీతమైనది.

157 ఇప్పుడు, దేవుని వాక్యముయొక్క అధికారమును బట్టి ఆ ఆత్మను నీ నుండి వెళ్ళగొట్టి, మరియు నిన్ను బాగుచేయునట్టి విశ్వాస సహితమైన ప్రార్థనను నీ కొరకు ప్రార్థించడానికి నేను ఇక్కడికి పంపబడ్డానని నీవు నమ్ముతున్నావా? నా సహోదరీ, ముందుకు రా.

158 ఓ దేవా, వీధిలో తన చేతిలో ఒక తెల్లని సహాయపు కర్ర పట్టుకొనియుండటం గురించి ఆలోచించుము. ఇదే ఘడియయైయున్నది. ఓ దేవా, వారు ఆమెను వదిలేశారని మరియు ఏదైనా చేయడం అసాధ్యమని ఒక దర్శనములో చూస్తున్నాను, కానీ ప్రభువా నీవు ఆమెను స్వస్థపరచగలవు.

159 యేసుక్రీస్తు నామములో, సాతానా, ఈ స్త్రీని విడిచిపెట్టు, గ్రుడ్డి ఆత్మా, ఆమెనుండి బయటకి రా! ఆమేన్.

160 ఇప్పుడు నీవు నమ్ముతున్నావా? ఇంకేంటీ, నీ కళ్ళజోడు తీసివేసి వెళ్ళు. మ్-హమ్.

అదిగో ఆమె తన కళ్ళజోడు తీసివేసి వెళ్తుంది. మరియు ఆమె...మంచిది. ఇప్పుడు అందరూ ముందుకు రండి; అందరూ మీ హృదయమంతటితో నమ్మండి.

161 సహోదరీ, ఎలా ఉన్నావు? నీవు కూడా, కళ్ళజోడు పెట్టుకొనియుండటాన్ని నేను చూస్తున్నాను. అవును, అమ్మా. ఇప్పుడు, మనం---ఇప్పుడు, నీవు నా వైపు చూడాలి. ఇప్పుడు, మనం అపరిచితులమైయున్నాము, సహోదరీ, అవునా? నేను ప్రయత్నించడంలేదు---నీలో ఏమి సమస్య ఉందో నేను చూడగలిగేంతవరకే మాట్లాడుతున్నాను, ఆ తర్వాత మనం కొనసాగిస్తాము. ఇప్పుడు, అనుసంధానం ఏర్పడడానికి చాలినంత వరకు మాత్రమే నేను నీతో మాట్లాడగోరుతున్నాను. కాదు, అయితే నీవు ఆసక్తి కలిగియున్నది నీ కళ్ళ విషయములో కాదు. నీకు కీళ్ళవాతం ఉంది, కదా? అది నిజము కాదా? మంచిది. ఒక్క క్షణం నీవు ఇక్కడికి రావాలని నేను కోరుతున్నాను.

162 మా పరలోకపు తండ్రీ, సాతానుడు మా సహోదరిని బంధించాడు, కానీ ఆమెను విడిపించడానికి నీవు ఇక్కడ ఉన్నావు.

163 సాతానా, ఆమెను విడిచిపెట్టు, యేసుక్రీస్తు నామములో, ఈ స్త్రీలోనుండి బయటకు రా!

164 ఇప్పుడు, దేవుని సేవకునిగా నాకు నీవు లోబడతావా? ప్రభువైన యేసు నామములో, నీ చేతులను పైకెత్తు, నీ పాదములతో *ఈ* విధంగా పైకి క్రిందకి బలంగా తొక్కు. కీళ్ళవాతం తొలగిపోయినది, నీవు---ఆమేన్. ఇప్పుడు, ఇక్కడ---?---

165 కీళ్ళవాతం వలన ఆమె ఇకపై ఎంతమాత్రమూ బిగుసుకుపోవడంలేదు, దాని నుండి దేవుడు ఆమెను స్వస్థపరిచాడు. అంతేకాదు గాని, ఆమె కళ్ళు కూడా స్వస్థపరచబడ్డాయి, మరి అది చూపు మసకబారడమైయున్నది, అది తొలగిపోయింది, కంటి వెనుకనున్న శుక్లాలు తొలగిపోయినవి. ఇప్పుడు అందరూ భక్తిపూర్వకముగా ఉండి మీ హృదయమంతటితో నమ్మండి. దేవునియందు విశ్వాసం కలిగియుండండి, మరియు దేవుడు దానిని నెరవేరుస్తాడు.

166 మంచిది, ఇప్పుడు ఆ స్త్రీని తీసుకురండి. మంచిది. సహోదరీ, నీవు ఎలా ఉన్నావు? నీవు ఇక్కడ ఒక పత్రికను చదవడాన్ని నేను——నేను చూస్తున్నాను, అది, దానిలో ఉన్న కాంగ్రెస్ సభ్యుని సాక్ష్యం గురించియున్నది. అది అద్భుతంగా ఉంది, అవును కదా, అమ్మా? అది చాలా చక్కగా ఉన్నది. అవును, అమ్మా. నీకు అనేక సమస్యలు ఉన్నాయి. అది నిజము కాదా? కొంతకాలంగా మూత్రపిండాల సమస్య నిన్ను బాధిస్తున్నది, అలాగే స్త్రీ సంబంధమైన ఒక సమస్య మరియు అటువంటివి ఉన్నాయి. మరియు పిదప నీకు, కీళ్ళవాతం కూడా ఉంది, సహోదరి, అవును కదా? ఉదయమున నీవు మంచం మీదనుండి లేవడానికి ప్రయత్నించడాన్ని నేను చూస్తున్నాను, రాత్రివేళ నీవు బిగుసుకుపోతుంటావు. అది నిజము కాదా? అది నిజం. నీ చేతులను పైకెత్తు. సహోదరీ, యేసుక్రీస్తు సరిగ్గా ఇప్పుడే నిన్ను స్వస్థపరుస్తాడు. అవును. నీ పాదాలతో *ఈ* విధంగా పైకి క్రిందికి అడుగులు వేయుము. వాటితో గట్టిగా అడుగులు వేయుము---భయపడవద్దు. నీ పాదాలను ఆ విధంగా పైకి క్రిందకి కదిలించు. నీవు నీ స్వస్థతను పొందగలవు---అలాగే, అమ్మా. "ప్రియమైన యేసూ, నీకు కృతజ్ఞతలు," అని చెప్తూ వేదిక మీదనుండి వెళ్ళు, అది ముగిసిపోయినది.

మనము ఇట్లు చెప్పుదాము, "దేవునికి స్తోత్రము కలుగును గాక." మన సహోదరి స్వస్థపరచబడినది. అది నిజము. ఇప్పుడు మీరు వస్తుండగా ప్రతియొక్కరు భక్తిపూర్వకముగా ఉండండి.

(సరే, ఒక్క క్షణం. మీరు ఓపికతో ఉన్నట్లైతే, వివేచన క్రింద, ఈ మరొక్కదానిని కూడా చూడనివ్వండి.)

167 ఏదేమైనా, నేను ఆ మాటను చెప్పాలనే నీవు కోరుకున్నావు. నీవు ఆలోచిస్తున్నావు. ఇప్పుడు, ఉద్రిక్తత చెందవద్దు, నీవు చూడు; నీవు కొంతకాలంగా ఉద్రికతతో ఉన్నావు. ఇప్పుడు, సహోదరీ, నీవు అనుభూతి చెందుతున్నట్టి ఇది, అది నీకు హాని చేసేదేదో కాదు, అది నీకు సహాయం చేయడానికైయున్నది. చూశావా? అది నీకు సహాయం చేసేదైయున్నది, అది దేవునియొక్క దూతయైయున్నది. మరి అవును, అది నీ ప్రాణమునకు భయము కలుగజేస్తుంది.

168 ఇప్పుడు, నీవు చాలా ఉద్రిక్తతతో ఉన్నావు, అవును కదా? నీకు నెలసరి ఆగిపోయినప్పటి నుండి నీకు ఈ సమస్య ఉన్నది; కొంతకాలంగా నీవు దానిని కలిగియున్నావు. అది నిజము కాదా? ఖచ్చితంగా నిజమే. బాగా అలసటతో కూడిన భావాలు నిన్ను కమ్ముతుంటాయి. అది నిజము కాదా? ఇంకా మరొక విషయం, నీ రక్తములో మధుమేహం కూడా, ఉంది కదా? అది నిజమేనా? అదే నిజమే. సరే, నిన్ను బాధిస్తున్న మూత్రపిండాల సమస్య కూడా ఉంది, నీకు నొప్పిగాను అలసటగాను అనిపిస్తుంది. సాయంత్రం బాగా పొద్దుపోయాక, నీవు వెళ్ళి ఒక కుర్చీలో కూర్చుంటావు---అది నిజము కాదా? అమ్మా, దేవుడు నిన్ను దీవించును గాక. వేదిక మీదనుండి వెళ్ళి మరియు ప్రభువైన యేసు నామములో బాగవ్వుము.

169 మనం ఇట్లు చెప్పుదాము, "ప్రభువుకు స్తోత్రం." మంచిది. అందరూ భక్తిగౌరవములతో ఉండండి. ఇప్పుడు ఒక్క నిమిషం. [టేపులో ఖాళీ ఉన్నది—సంపా.]---ఇప్పుడు ఈ జనసమూహము మీదుగా, పాల-వలె కనిపిస్తున్నట్టి, కొద్దిగా మీగడ-రంగులో ఉన్నది ఒకటి ఈ భవనములో వ్రేలాడుతున్నది. ఏమిటీ, అది పరిశుద్ధాత్మయే. మరియు—మరియు స్నేహితులారా, అది మీ మీదంతటా ఉన్నది. మరియు మీరు కేవలం దానిని నమ్మితే చాలు మీరు స్వస్థత పొందుకోగలరు. ఇప్పుడు, నాకు సాధ్యమైతే, దేవుడు నాకు సహాయం చేస్తే, నేను జనసమూహము కొరకు ప్రార్థించడానికి ప్రయత్నించబోతున్నాను.

170 మరియు ఇక్కడ క్రింద చక్రాల కుర్చీల్లో కొంతమంది ఉన్నారని నేను చూస్తున్నాను, నేను క్రిందకు వచ్చి మీ కొరకు ప్రార్థించబోతున్నాను. (ఇప్పుడు, నేను కుర్చీలలో ఉన్న ఆ ప్రజల దగ్గరకు చేరుకోకముందే నన్ను అంతగా బలహీనపడనివ్వకండి.)

171 ఇప్పుడు, ఇప్పుడు, సహోదరీ, నీవు అక్కడ ఆ మంచం మీద ఉండగా, ప్రయత్నం---నాకు సాధ్యమైతే, నిన్ను చూడటానికి నేను ప్రయత్నిస్తున్నాను. ఏమి జరిగిందో నాకు తెలియదు, ఇక్కడ మధ్యలో---ఇద్దరు ఉన్నారు, నీవు చూడు, అది నన్ను అడ్డుకుంది. ఇప్పుడు, నీ హృదయమంతటితో నమ్మడానికి ప్రయత్నించు.

172 మరియు అక్కడ కుర్చీలో, చంకకర్రలతో ఉన్న, నా సహోదరుడా, ఇప్పుడు విశ్వాసము కలిగియుండుము, నీ హృదయమంతటితో నమ్ముము.

173 ఇప్పుడు, మనం ప్రార్థిస్తుండగా ఈ ప్రజల కొరకు ప్రార్థించడానికి అందరూ నాకు సహాయం చేస్తారా?

174 తండ్రీ, ఈ రాత్రి మా ప్రియ సహోదరిని ఆశీర్వదించుము, ఇప్పుడే ఆమె స్వస్థపరచబడి, మరియు ఆరోగ్యముగా ఈ భవనము నుండి వెళ్ళును గాక. యేసుక్రీస్తు నామములో. ఆమేన్.

175 ఇక్కడి నుండి రండి. తరువాతి వ్యక్తి, నీవు రా. చిన్న సహోదరీ, నీవు ఎలా ఉన్నావు? ఓ, మై, నేను...ఏమిటి...నీ సమస్య ఏమిటో నీకు తెలుసా...? నేను నీ సమస్య ఏమిటో నీకు చెప్పనా? అది వెన్నెముక వంకరగా ఉండటమైయున్నది. అది నిజమేనా? సరే.

176 దేవా, ఈ దయనీయమైన చిన్న అమ్మాయిని ఆశీర్వదించుము, మరియు యేసుక్రీస్తు నామములో, ఆమె బాగవ్వును గాక.

ఓ! దేవా, తండ్రీ, ఈ చిన్న అమ్మాయిని ఆశీర్వదించుము. నీవు ఆమెను స్వస్థపరచి మరియు బాగు చేస్తావని నేను ప్రార్థిస్తున్నాను. యేసుక్రీస్తు నామములో. ఆమేన్.

ఆమె బాగవుతుందని మీరు నమ్ముతున్నారా?

సహోదరీ, రమ్ము.

తండ్రీ, నీవు మా సహోదరిని ఆశీర్వదించి, ఆమెను బాగుచేస్తావని నేను ప్రార్థిస్తున్నాను. యేసుక్రీస్తు నామములో, నేను దానిని అడుగుతున్నాను. ఆమేన్.

సహోదరీ, దేవుడు నిన్ను దీవించును గాక.

మంచిది. స్త్రీ, రమ్ము.

తండ్రీ, నేను మా సహోదరిని ఆశీర్వదిస్తుండగా నీవు ఆమెను ఆశీర్వదించి మరియు ఆమెను బాగుచేస్తావని నేను ప్రార్థిస్తున్నాను. యేసుక్రీస్తు నామములో. ఆమేన్.

177 సహోదరి, నీవు ఎలా ఉన్నావు? అవును. నీకు——నీకు విశ్వాసం ఉంది, ఉంది కదా? సహోదరీ, ఆ కీళ్ళవాతం ఇదివరకే నిన్ను విడిచిపెట్టిందని, నీవు నమ్ము.

178 మంచిది. సహోదరి, నీవు కూడా అలాగే నమ్ము. ఇప్పుడు, నీ హృదయమంతటితో నమ్ముతూ వెళ్ళు మరియు ప్రభువైన యేసుక్రీస్తు నామములో, దానిని పొందుకో.

179 ప్రతియొక్కరు మీ హృదయమంతటితో నమ్మండి. మంచిది.

నేను అడిగితే అది అతణ్ణి విడిచిపెడుతుందని నీవు నమ్ముతున్నావా?

యేసుక్రీస్తు నామములో, ఈ చిన్నవాడు, మరియు తన తల్లి కూడా, స్వస్థత పొందెదరు గాక.

ఇప్పుడు వెళ్ళండి, అతడు బాగవ్వబోతున్నాడు, ఆ సమస్య అతణ్ణి విడిచిపెట్టబోతున్నది, అతడు క్షేమంగా ఉంటాడు.

మన ప్రభువైన యేసుక్రీస్తు నామములో, నా సహోదరియొక్క స్వస్థత కొరకు, యేసు నామములో నేను అడుగుతున్నాను.

ప్రియమైన సహోదరీ, దేవుడు నిన్ను దీవించును గాక.

సహోదరీ, నీవు, నీ హృదయమంతటితో నమ్ముతున్నావా?

యేసుక్రీస్తు నామములో, ఆమె స్వస్థత పొందాలని, నేను అడుగుతున్నాను.

180 ఇప్పుడు, అది---సహోదరి, రమ్ము. నీవు ఆయనను నీ హృదయమంతటితో నమ్ముతున్నావా? మంచిది. నీవు నమ్మినట్లైతే, నీవు ఆ గుండె జబ్బు నుండి బయటపడునట్లు దేవుడు అనుమతిస్తాడు.

181 యేసుక్రీస్తు నామములో, నేను ఆమె స్వస్థత కొరకు అడుగుతున్నాను. ఆమేన్.

182 నా సహోదరుడా, నీవు నమ్ముతున్నావా?

183 ఓ దేవా, నేను నా సహోదరుణ్ణి తన శరీరముయొక్క స్వస్థత కొరకు ఆశీర్వదిస్తున్నాను. దేవుని కుమారుడైన, యేసుక్రీస్తు నామములో. ఆమేన్.

184 సహోదరుడా, నీవు ఇప్పుడు, నీ హృదయమంతటితో నమ్ముతున్నావా? ఏదో జరిగినది. నేను నీకు దీనిని తప్పక చెప్పవలసియున్నాను, చూడు, ఎందుకంటే నేను నీకు దానిని చెప్తేనే తప్ప——చెప్తేనే తప్ప నీవు——నీవు దానిని అధిగమించలేవు. మరియు నేను నీకు చెప్పినట్లైతే, నీవు నన్ను దేవుని ప్రవక్తగా అంగీకరిస్తావా? నీవు వదిలేయకుండా, పట్టుకొని వేలాడుతున్న ఒక విషయాన్ని నీవు కలిగియున్నావు (అది నిజము కాదా?), అది నీవు కలిగియున్నదై నీవు తప్పక వదిలిపెట్టాల్సిన ఒక అలవాటైయున్నది. ఖచ్చితంగా. వెళ్ళు. దేవుడు నిన్ను దీవించును గాక.

మంచిది. నా సహోదరీ, నీవు నమ్ముతావా?

సహోదరీ, నీ స్వస్థత కొరకై, యేసుక్రీస్తు నామములో, నేను నిన్ను ఆశీర్వదిస్తున్నాను.

ఇప్పుడు నమ్ముతూ వెళ్ళు, మరియు నీవు నీ స్వస్థతను పొందుకుంటావు.

185 మంచిది. నా సహోదరీ, నీవు నమ్ముతున్నావా? అనేక విషయాలు ఉన్నాయి: అలసట, చిన్న వయస్సులోనే నెలసరి ఆగిపోవడం, కీళ్ళవాతం, మరియు అసలు, ఇంకా---అది నిజము కాదా? చాలా దారుణమైన పరిస్థితి. సహోదరీ, మన ప్రభువైన యేసు నామములో, వెళ్ళు మరియు స్వస్థత పొందుకో.

మంచిది. ప్రియ సహోదరీ, రమ్ము.

పరలోకపు తండ్రీ, మా సహోదరిని ఆశీర్వదించుము మరియు సరిగ్గా ఇప్పుడే ఆమెను స్వస్థపరచుము. నేను దానిని, యేసుక్రీస్తు నామములో అడుగుతున్నాను.

మంచిది. సహోదరీ, నీవు నమ్ముతున్నావా?

యేసుక్రీస్తు నామములో, నీ స్వస్థత కొరకు నేను నిన్ను ఆశీర్వదిస్తున్నాను.

వెళ్ళు, "ప్రభువైన యేసూ, నీకు కృతజ్ఞతలు," అని చెప్తూ, ఇప్పుడు ఆనందించు.

మంచిది. సహోదరీ, ఇప్పుడు నీవు నమ్ముతున్నావా?

సరిగ్గా ఇప్పుడే నిన్ను స్వస్థపరచమని, మరియు బాగుచేయమని, ప్రభువైన యేసుక్రీస్తు నామములో నేను ఆయనను అడుగుతున్నాను.

వెళ్ళి, "ప్రభువా, నీకు కృతజ్ఞతలు" అని చెప్పుము.

186 ఇప్పుడు, జనసమూహమా, అహ్, ప్రజలారా, మీరు——మీరు ఇక్కడి నుండి వెళ్ళగానే దేవునికి కృతజ్ఞతలు చెల్లించడం మొదలుపెట్టండి, "ప్రభువా, నీకు కృతజ్ఞతలు. ప్రభువా, నీకు కృతజ్ఞతలు," అని చెప్పండి. ప్రతియొక్కరు భక్తిపూర్వకంగా ఉండండి.

ఇప్పుడు, సహోదరీ, నీవు నమ్ముతున్నావా?

ప్రభువైన యేసు నామములో, మా సహోదరిని నీ మహిమార్థమై స్వస్థపరచుము. ఆమేన్.

187 మంచిది. ఇప్పుడు, సహోదరీ, దాని విషయమై నీవు ఏమనుకుంటున్నావు? నీవు నీ హృదయమంతటితో నమ్ముతున్నావా? ఒక్క క్షణము, అది ఒక విధమైన---అక్కడ ఎవరో మాట్లాడుతున్నారు, అది నాకు కొద్దిగా అంతరాయం కలిగిస్తున్నది. ఒక్క క్షణం ఇటువైపు చూడు. ఏదో వింతైనది నీపై పనిచేయడాన్ని నేను చూస్తున్నాను, అది---నీకు కొంచెము భయంగా ఉంది, అవును కదా? నీవు---మంచిది, అది ఏమిటంటే, ప్రస్తుతం నీవున్న జీవిత దశయైయున్నది, నీకు స్త్రీ సంబంధమైన సమస్య ఉన్నది. కాబట్టి, యేసుక్రీస్తు నామములో, ఇప్పుడు నీవు వెళ్ళి స్వస్థత పొందుకోవాలని నేను నిన్ను కోరుతున్నాను. ఆమేన్.

మంచిది. మంచిది. సహోదరీ, నీవు నమ్ముతున్నావా?

యేసుక్రీస్తు నామములో, నేను నీ స్వస్థత కొరకు అడుగుతున్నాను. ప్రభువా, దానిని అనుగ్రహించుము.

ఇప్పుడు ఆనందిస్తూ, సంతోషిస్తూ వెళ్ళు.

188 మంచిది. సహోదరీ, నీవు నమ్ముతున్నావా? నీవు మునుపటిలాగా తినగోరుచున్నావా (అది నిజం కాదా?) మరియు మరలా మంచి జీర్ణ శక్తిని కలిగియుండగోరుతున్నావా? దేవుడు నిన్ను దీవించును గాక. యేసుక్రీస్తు నామములో, వెళ్ళి నీవు చేయగోరినట్లే చేయుము, ఆమేన్.

189 మంచిది. సహోదరీ, నీవు ఆ స్త్రీ సమస్యనుండి బయటపడి, మరియు బాగవ్వాలని కోరుతున్నావు, అవును కదా? అలాగే కానివ్వు. దేవుడు నిన్ను దీవించును గాక. ఆమేన్.

మనం ఇట్లు చెప్పుదాము, "ప్రభువుకు స్తోత్రము." (నేను అసలు దాదాపు---)

190 మంచిది. సహోదరుడా, దేవుడు నిన్ను దీవించును గాక. వెళ్ళి ఇప్పుడు నీవు తినాలనుకున్నదానిని తిను, మరియు ధైర్యంగా ఉండు, మరియు దేవుడు నిన్ను దీవించి మరియు నిన్ను బాగుచేయబోతున్నాడు.

191 మంచిది. ఇప్పుడు రమ్ము. సహోదరుడా, మంచిది. నీవు నీ హృదయమంతటితో నమ్మినట్లైతే, నీవు బాగవుతావు మరియు నీ కనుదృష్టి నీకు మంచిగా తిరిగివస్తుంది.

192 యేసు నామములో, దేవా మా సహోదరుడిని దీవించుము.

193 మంచిది. సహోదరీ, దేవుడు నిన్ను దీవించును గాక. ఇప్పుడు రమ్ము. నీకు బాగవ్వాలని ఉంది, నీ గుండె జబ్బునుండి బయటపడాలని ఉంది, అవును కదా?

194 యేసుక్రీస్తు నామములో, ఆమె స్వస్థత పొందును గాక.

(ఇప్పుడు దాని విషయం ఏమిటి? అందరూ...ఏమంటారు? నేను అక్కడికి రావాలని మీరు కోరుతున్నారా? అందరూ వీరేనా, లేదా ఇంకా కొంతమంది మిగిలి ఉన్నారా?)

195 ఇప్పుడు, వారు ఆ ప్రజలను చక్రాల కుర్చీలలో కూర్చోబెట్టారు, వారు వరుస కట్టబోతున్నారు, మరియు నేను క్రిందికి వచ్చి, ఈ మిగిలినవారి కొరకు ప్రార్థన చేయబోతున్నాను. మరియు మీరు స్తుతిస్తూ అలాగే కొనసాగండి. మిగిలినవారిని ఈ వరుసగుండా తీసుకువద్దాము...?...అతడు మిగిలినవారిని తీసుకురాబోతున్నాడు. మంచిది, ఆ స్త్రీని నేరుగా ముందుకు తీసుకురండి.

ప్రియమైన సహోదరీ, రమ్ము. మంచిది.

పరలోకపు తండ్రీ, యేసుక్రీస్తు నామములో నీవు మా సహోదరిని ఆశీర్వదించి మరియు ఆమెను బాగుచేస్తావని నేను ప్రార్థిస్తున్నాను. ఆమేన్.

అది నీ చేతిమీద ఎంత కాలంగా ఉన్నది...?...

196 సహోదరీ, రమ్ము. నీవు మునుపటిలాగా తినగలిగి మరియు తిరిగి సాధారణంగా ఉండాలని కోరుకోవడంలేదా? నీకున్న సమస్య అదేనని నాకెలా తెలిసింది? యేసుక్రీస్తు ద్వారా మాత్రమే తెలుస్తుంది. అది నిజమేనా? ఇప్పుడు నీవు వెళ్ళు, నీవు దేవునిచేత దీవించబడ్డావు, మరియు సహోదరీ, నీవు బాగవ్వబోతున్నావు. ప్రియ సహోదరీ, దేవుడు నిన్ను దీవించును గాక. ఆమేన్.

197 మంచిది, నా సహోదరీ. ఓ, నీవు అనేక విషయాలతో బాధపడుతున్నావు, గుండెజబ్బు ఉన్నది, మరియు విపరీతమైన నరాల ఉద్రిక్తతను కలిగియుంటున్నావు.

198 ఓ ప్రియమైన దేవా, యేసుక్రీస్తు నామములో, నీవు మా సహోదరిని స్వస్థపరచి మరియు ఆమెను బాగుచేస్తావని నేను ప్రార్థిస్తున్నాను. ఆమేన్.

అవును, అందుకే నీ నరాలు...?...

199 సరే. ఓ, మై! ప్రియమైన సహోదరుడా, నీవు ఊతకర్రతో ఉండటాన్ని నేను చూస్తున్నాను. దీని గురించి నీవు ఏమనుకుంటున్నావు? ఇది సత్యమని నీవు నమ్ముతున్నావా? నీవు నమ్ముతున్నావు. ఇప్పుడు, నా సహోదరుడా, నేను——నేను నిన్ను స్వస్థపరచలేను, కానీ నేను దేవుని ప్రవక్తనని నీవు నమ్మినట్లైతే, నీ సమస్య ఏమిటో నేను తెలుసుకోగలుగుతాను. నీవు నీ హృదయమంతటితో దానిని నమ్ముతున్నావా? నీవు నమ్ముతున్నావా? నీవు ఇప్పుడు అనుభూతి చెందుతున్న ఆ సన్నిధి, మరియు ఆ ఆత్మ, అది దేవునియొక్క దూతయైయున్నది.

200 నీ సమస్య ఏమిటో మానవుడికి అంతు చిక్కనిదైయున్నది. నీవు చాలా బలహీనమైపోతావు, అవును కదా? ఊరకే బలహీనమైపోతుంటావు, చాలా బలహీనమైపోతుంటావు. మరియు నీవు దాని సహాయంతో కొద్దిసేపు మాత్రమే నడుస్తావు, మరియు పిదప నీవు అలసిపోయి కూర్చుండిపోతావు. అది నిజమేనా? అది నిజమే. నీవు అలా చేస్తున్నావని నాకు ఎలా తెలిసింది? నేను తెలుసుకోగలిగే ఏకైక మార్గం కేవలం దర్శనము ద్వారానేయైయున్నది, ఎందుకంటే నీవు ఎవరివో నాకు తెలియదు. అది నిజమేనా? అది ఏమిటంటే,

సహోదరుడా, నీ వెన్నెముకలో, నీ నరముల వ్యవస్థ బలహీనమైపోయింది. ఇప్పుడు ఒక్క క్షణం ఇక్కడికి రా.

201 ఓ, దేవా, ఈ మనుష్యుడిని ఆశీర్వదించుము, అతనికి బలమును దయచేయుము, "బలహీనుడు, 'నేను బలాఢ్యుడను' అని చెప్పవలెను" అని నీవన్నావు. ప్రభువా, నేను అతణ్ణి దీవించుచుండగా, దానిని అనుగ్రహించుము. యేసుక్రీస్తు నామములో. ఆమేన్.

202 నీవు ఈ వేదిక మీదనుండి నడుచుకుంటూ వెళ్ళి, నీ పాత ఊతకర్రను తీసి మరియు దానిని అక్కడ క్రిందకు విసిరేసి మరియు అలాగే ఇంటికి వెళ్ళాలని నేను కోరుతున్నాను---?---

203 మంచిది. సహోదరీ, నీవు వచ్చి మరియు ఇప్పుడు, యేసుక్రీస్తు నామములో నీ కంటి సమస్యనుండి, స్వస్థతను పొందుకో. ఆమేన్. సహోదరీ, దేవుడు నిన్ను దీవించును గాక.

మంచిది. నా సహోదరుడా, నీవు నమ్ముతున్నావా?

మా ప్రభువైన యేసు నామములో, నా సహోదరుడిని స్వస్థపరచుము. ఆమేన్.

సహోదరుడా, నమ్ముతూ వెళ్ళు.

సహోదరీ, నీవు నమ్ముతున్నావా?

ప్రభువైన యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.

సహోదరీ, నీవు నమ్ముతున్నావా?

యేసుక్రీస్తు నామములో, నీ స్వస్థతను పొందుకో. ఆమేన్.

నా సహోదరి, యేసుక్రీస్తు నామములో, నీ స్వస్థతను పొందుకో.

ఇప్పుడు, సంతోషిస్తూ వెళ్ళు.

సహోదరి, నీవు ఆయనను నమ్ముతున్నావా?

యేసుక్రీస్తు నామములో, నీ స్వస్థతను పొందుకో. ఆమేన్.

204 ప్రభువును స్తుతించండి! మంచిది, మనమందరం కలిసి ఇట్లు చెప్పుదాము, "ప్రభువును స్తుతించండి." మన చేతులను పైకెత్తి ఆయనను స్తుతించుదాము. మంచిది. ఇప్పుడు, మనమింకను చేరుకోని ఒక గుంపు ప్రజలు దిగువున ఇక్కడ చక్రాల కుర్చీలలో ఉన్నారు. ఇప్పుడు, ప్రతి ఒక్కరూ నాతో కూడ ప్రార్థించాలని నేను కోరుతున్నాను. ఇప్పుడు, ఈ ప్రజలు ప్రార్థనా కార్డులను కలిగిలేరు, మరి ఏదేమైనా, నేను వారి కొరకు ప్రార్థించడానికి క్రిందకు వెళ్తున్నాను, ఎందుకంటే వారు—వారు ఇక్కడ కూర్చొనియున్నారు; వారిలో కొంతమంది, బహుశా ఒకరు లేదా ఇద్దరు ప్రార్థనా కార్డులను కలిగియున్నారని నేను అనుకుంటున్నాను. మరియు నేను వారితో కలిసి ప్రార్థించాలనుకుంటున్నాను, సేవకులైన నా సహోదరులు నాతో చేరాలని నేను కోరుతున్నాను.

205 ఇప్పుడు, నేను వారిలో ప్రతి ఒక్కరికీ అది ఎలా జరిగిందని, మరియు దాని గురించి అంతా చెప్పగలను, కానీ మిమ్మల్ని స్వస్థపరచడం మాత్రం, నా వల్ల కాదు. అయితే నేను మిమ్మల్ని ఒక విషయం అడగాలనుకుంటున్నాను. నేను వచ్చి మీ కొరకు ప్రార్థిస్తే నా ప్రభువైన యేసును మిమ్మల్ని స్వస్థపరచువానిగా

మీరు అంగీకరిస్తారా? కొందరు సేవకులు వచ్చి వారితోపాటు వరుసగా నిలబడండి, తద్వారా, వారు——వారు కూడా, ఈ మొత్తం కార్యములో పాలిభాగస్థులైయుండగలరు.

206 జనసమూహము భక్తిగౌరవములతో ఉండాలని నేను కోరుతున్నాను. దేవుడు సరిగ్గా ఇక్కడే కొన్ని గొప్ప అద్భుత కార్యాలను చేయవచ్చును. ఇప్పుడు, కేవలం అంగవైకల్యము గలవారిని మరియు బాధననుభవిస్తున్నవారిని, తీవ్రంగా అంగవైకల్యముతో ఉండి మరియు అసలు లేవలేనంతగా వంకర్లుపోయి ఉన్నవారిని మాత్రమే ఉంచండి. వారిని అక్కడే కూర్చోనివ్వండి. ఇప్పుడు అందరూ మర్యాదపూర్వకముగా ఉండండి. కొంతమంది సేవకులు సరిగ్గా ఈ వెనుకనే నిలబడండి.

207 క్రైస్తవ స్నేహితులారా, నేను క్రింద ఇక్కడ ఈ ప్రజలకు పరిచర్య చేస్తున్న సమయంలో నాతో కలిసి ఎంతమంది ప్రార్థనలో ఉంటారు? మీరు నాతో కలిసి మీ హృదయమంతటితో నమ్ముతారా? మీరు భక్తితో ఉండి మరియు మీ తలను వంచి ప్రార్థనలో ఉంటారా? మరియు ఈ రోగులను స్వస్థపరచమని మనము మన ప్రభువైన యేసును అడుగుతున్నాము మరియు...ఇక్కడ కూర్చున్నది మీ ప్రజలేయైతే ఎలాగుంటుంది, వారిలో కొందరు మొత్తం మెలిత్రిప్పబడి మరియు——మరియు అంగవైకల్యము కలిగి, మరికొందరు పూర్తిగా గ్రుడ్డివారై, తమ చేతుల్లో కర్రలు పట్టుకొనియుంటే ఎలాగుంటుంది? మన ప్రభువైన యేసు వారిని స్వస్థపరుస్తాడని నేను నమ్ముతున్నాను. ఇప్పుడు, అందరూ కూర్చోండి, అంగవైకల్యము గలవారు తప్ప అందరు కూర్చోండి. అంగవైకల్యము గలవారు మాత్రమే ఇప్పుడు ఇక్కడ ఉండాలి.

[సహోదరుడు హాల్ సంఘమునకు సూచనలిస్తున్నాడు——సంపా.]

208 ఇప్పుడు, ఇక్కడ అంగవైకల్యము కలిగియుండి మరియు అంతా మెలిత్రిప్పబడి మరియు బాధతోనున్న మీకు చెప్తున్నాను, నేను ఇక్కడ వేదిక మీద కొందరి ప్రజలపై ఆశీర్వాదములను పలుకడాన్ని మీరు చూస్తుండగా నా హృదయము మీ కొరకు తపిస్తున్నది. స్వస్థపరచబడినవారిలో అనేకులు అంగవైకల్యము కలిగియుండి మరియు అంతా మెలిత్రిప్పబడినవారు ఉన్నారు; మీరు దాని గురించి విన్నారు. ఉదాహరణకు, ఇక్కడ అరవై-ఆరు సంవత్సరాలుగా కుంటివాడైయున్న మిస్టర్. అప్షా, చిన్నప్పటి నుండి అతడు ఉన్నట్టి ఆ స్థితిలో ఉన్నవారు మీలో ఒక్కరు కూడా లేరు, మరియు మొట్టమొదట అతని వెన్నెముక విరిగినప్పుడు అతడు పదిహేడు సంవత్సరాల వయస్సుగలవాడైయుండగా స్వస్థత పొందుకోడానికి ప్రయత్నించాడు. అతడు మన దివంగత ప్రెసిడెంటుయైన, రూజ్‌వెల్ట్ ప్రెసిడెంటువలె ఉన్నాడు, అతని నడుము మొదలుకొని క్రిందవరకు అది ప్రభావం చూపింది. దేవుడు నాకు చేయమని చెప్పినదానిని మాత్రమే నేను చేయగలను, ఒక దర్శనమును చూడడం మరియు దాని గురించి అతనికి చెప్పడం, ఏమి జరుగుతుందో చెప్పడం మాత్రమే నేను చేయగలను.

209 అతడు మాత్రమే కాదు, ఇక్కడ చక్రాలకుర్చీలలో కూర్చున్నవారు ఇతరులు కూడా ఉన్నారు కానీ వారు స్వస్థపరచబడి ఈ రాత్రి చక్రాలకుర్చీలలో లేరు, మీలో చాలామందికి అది తెలుసు. ఫీనిక్స్‌లో, గడచిన వారం గాక ఆ ముందు వారం, దేవుడు వారిని చక్రాలకుర్చీలలో నుండి అసలు ఎలా బయటకు తీశాడో.

210 నేను ఇక్కడ నిలబడియుండగా, నేను మిమ్మల్ని గమనిస్తున్నాను, మీ సమస్య ఏమిటో నేను మీకు చెప్పగలను, కానీ నేను అలా చేయకపోడానికి కారణం ఏమిటంటే...అనేక సందర్భాలలో చక్రాలకుర్చీలలో ఉన్నవారితో మాట్లాడినప్పుడు, ఎవరో ఒకరు, "మంచిది, అక్కడ చూసి మరియు ఆ వ్యక్తి క్రుంటివాడని ఎవరైనా చెప్పగలుగుతారు" అని అంటారు. అది నిజము. నా పరిచర్య అటువంటిదానిలో అంత ప్రాముఖ్యంగా అనిపించదు, అది ఆరోగ్యంగా ఉన్న ఒక వ్యక్తిని చూసి మరియు అతని సమస్య ఏమిటో చెప్పడమైయున్నది, చూడండి, ఆరోగ్యంగా-కనిపించే వ్యక్తిని చూసి చెప్పడమైయున్నది, మరియు ఒకవేళ...మీరు దానిని గమనిస్తారు.

211 మరియు ఈ రాత్రి, జనసమూహముతో, అపరిచితులైన మీతో చెప్తున్నాను, క్రిందకు వచ్చి ఈ ప్రజలు కొరకు ప్రార్థించడానికి నా శక్తిని కాపాడుకోడానికి, నేను వీలైనంతవరకు దానిని ఆపడానికి ప్రయత్నించాను. ఇప్పుడు, నేను మిమ్మల్ని ఒక విషయం అడుగబోతున్నాను: అంగవైకల్యముతో మరియు మొదలగువాటితో ఉన్న మీరు, నేను సత్యమును చెప్పానని మీరు నమ్ముతున్నారా? నేను——నేను క్రిందికి వచ్చి మరియు——మరియు——మరియు మిమ్మల్ని ఆశీర్వదించమని దేవుణ్ణి అడుగబోతున్నాను, మరియు మీ కొరకు, మీలో ప్రతి ఒక్కరి కొరకు ప్రార్థించబోతున్నాను, మరియు మీరు బాగవ్వడానికి దేవుడు అనుమతిస్తాడని మీరు నమ్మాలని నేను కోరుతున్నాను. ఇప్పుడు, సరిగ్గా ఇప్పుడే ఆయన దానిని చేయవచ్చును. మీరు దానిని, అనగా మీరు లేచి నిలబడబోతున్నారన్న విశ్వాసమును అనుభూతి చెందుతున్నట్లైతే, మంచిది; మీరు దానిని అనుభూతి చెందకపోతే, మంచిది అప్పుడు ఆయన మిమ్మల్ని స్వస్థపరచబోతున్నాడని నమ్మండి. మీకు ఆ మాత్రం విశ్వాసమే ఉంటే, దానిని వెల్లడి చేయడానికి చాలా సమయం పడుతుంది, అయితే యేసు, "మీ విశ్వాసము చొప్పున, మీకు కలుగును గాక" అని అన్నాడు. అయితే ఇప్పుడు, మీరు గొప్ప విశ్వాసమును కలిగియుంటే, సరిగ్గా అప్పుడే మీరు స్వస్థత పొందుకోగలరు.

212 గ్రుడ్డివారైన కొందరు పురుషులు కర్రలు పట్టుకొని ఇక్కడ కూర్చొనియుండటాన్ని నేను చూస్తున్నాను, మీరు నమ్మాలని నేను కోరుతున్నాను. మరియు జనసమూహమంతా ఆలోచించాలని నేను కోరుతున్నాను...ఇక్కడ కూర్చున్నవారు మీ తండ్రియో లేదా మీ తల్లియో లేదా ప్రియమైన ఎవరో అయ్యుంటే ఏమిటి?

213 ఇప్పుడు మనము యథార్థముగా ఉందాము. నేను చేయగలిగే ఒకే ఒక్క పని ఏమిటంటే వెళ్ళి వారి కొరకు ప్రార్థించడమే. ఇప్పుడు, వారు సమస్య ఏమిటో మరియు ఏమి జరిగిందో తెలుసుకోవాలనుకుంటే, దేవుడు దానిని బయలుపరుస్తాడు, అది జరగడం సాధ్యమే. అయితే వారు ప్రార్థన చేపించుకోవాలని కోరుతున్నారు, మరియు నేను వెళ్ళి వారి కోసం ప్రార్థిస్తే, దేవుడు వారిని బాగవ్వనిస్తాడని వారు నమ్ముతున్నారు. మరియు వారు తమ హృదయమంతటితో దానిని నమ్మితే, అది సరిగ్గా ఇప్పుడే జరుగుతుందని నేను నమ్ముతున్నాను. మరియు వారు దానిని చేస్తే...

214 మరియు అది సరిగ్గా ఇప్పుడే జరగకపోయినా గాని, నిరుత్సాహపడకండి, అది ఇప్పటినుండి ఒక అరగంట తర్వాత జరుగవచ్చును, అది ఇప్పటినుండి ఒక

వారం తర్వాత జరుగవచ్చును, నాకు తెలియదు, కానీ మీరు దానిని నమ్మినట్లైతే అది తప్పక జరుగుతుంది. "మీ విశ్వాసము చొప్పున, మీకు కలుగును గాక." అది లేఖనమైతే, జనసమూహము, "ఆమేన్" అని చెప్పండి. ఇప్పుడు మీరు మీ హృదయమంతటితో నమ్మండి.

215 వారు పిచ్చి ఆసుపత్రులలో నుండి మరియు చేతులను బిగించి కట్టివేసే దుస్తులతో బంధించబడిన స్థితి నుండి మరియు మొదలగువాటినుండి బయటకు రావడాన్ని మనము ఎన్నోసార్లు చూశాము, మరి ఇప్పుడు వారు తమ ఇళ్ళలో ఉన్నారు, సాధారణ మనుషులుగా ఉన్నారు, చూడండి, ఇంకా ఎన్నో రకాల బాధల నుండి విడుదల పొందడాన్ని చూశాము కదా?

216 ఇప్పుడు, నేను ప్రార్థిస్తున్నప్పుడు ఆ సేవక సహోదరులు కూడా ప్రార్థించబోతున్నారు; మీరు మీ తలను వంచినట్లైతే, జనసమూహము కూడా ప్రార్థిస్తారా అని నేను ఆలోచిస్తున్నాను. సహోదరుడా హాల్, నీవు ఇక్కడ మైకు వద్దనే ఉండు. మరియు కుమారుడా, నీవు నాతో కలిసి క్రింద ఆ వరుస దగ్గరకు రా.

217 రోగుల కొరకు ప్రార్థించడానికి దేవుడు నా కుమారుణ్ణి పిలవాలని నేను కోరుకుంటున్నాను. మరియు దానిని నిర్ధారించడానికి మొదట ఏదో ఒకటి జరగడాన్ని నేను చూడగోరుతున్నాను, మీరు చూడండి. ఈ కార్యం జరుగుతున్నప్పుడు అతడు నాతో కలిసి ఉండాలని నేను కోరుతున్నాను. మంచిది.

(నీవు జనసమూహముతో మాట్లాడుతూ ఉండు.) [సహోదరుడు బ్రెన్హామ్ గారు బాధింపబడుతున్నవారి కోసం ప్రార్థిస్తుండగా సహోదరుడు హాల్ జనసమూహముతో మాట్లాడుతున్నాడు. టేపులో ఖాళీ ఉన్నది—సంపా.]

218 క్రైస్తవ స్నేహితులారా, మీ హృదయమంతటితో నమ్ముతున్నవారలారా, ఇప్పుడు ప్రతియొక్కరు చాలా భక్తిపూర్వకముగా ఉండండి, మీ స్వస్థత కొరకు దేవుడు మీలో ప్రతియొక్కరినీ ఆశీర్వదించాడని నేను నమ్ముతున్నాను. అంధుడైయున్న ఒక వ్యక్తి, తన కళ్ళను అటు ఇటు త్రిప్పుతూ ఇక్కడ తన కళ్ళను పరీక్షించుకుంటున్నాడు. మరొక స్త్రీ, ఒక నల్లజాతి స్త్రీ, ఇక్కడ తన చక్రాల కుర్చీలోనుండి తన పాదములను బయట పెడుతున్నది, కొన్ని నిమిషాల్లోనే ఆమె అక్కడ నుండి లేవబోతున్నది. ఇక్కడ మరొక స్త్రీ లేచి నిలబడింది. మంచిది. ఇప్పుడు అందరూ భక్తిపూర్వకముగా ఉండండి. పరిశుద్ధాత్మ...ప్రజలు ఆశీర్వదించబడ్డారు, నేను నా హృదయమంతటితో నమ్ముతున్నాను.

219 ఇప్పుడు, జనసమూహము, ఈ భవనములో ఉన్న ప్రతియొక్కరూ, లేచి నిలబడాలని నేను కోరుతున్నాను. సేవకులైన స్నేహితులారా, మీరు ఇప్పుడు ముందుకు వచ్చి మరియు బాధపడుతున్నవారిపై—వారిపై మీ చేతులను ఉంచాలని నేను కోరుతున్నాను, ఇక్కడున్న నా సేవక సహోదరులారా, ముందుకు వచ్చి మరియు వారిపై మీ చేతులను ఉంచండి, తద్వారా వారు చక్రాలకుర్చీలలో నుండి లేచి మరియు స్వస్థతను పొందుకోడానికి వారి విశ్వాసమును బలపరచడానికి మీరు సహాయం అందించగలుగుటకైయున్నది.

ఇప్పుడు, మనం ప్రార్థిస్తుండగా, ప్రతియొక్కరూ ఈ విధంగా మీ చేతులను దేవుని వైపుకు ఎత్తాలని నేను కోరుతున్నాను.

220 ఇప్పుడు, స్త్రీ, ఇక్కడున్న నల్లజాతి స్త్రీ, నీవు అక్కడి నుండి లేచి నిలబడాలని నేను కోరుతున్నాను. మరియు ఇక్కడున్న ఈ స్త్రీ, అలాగే అక్కడున్న మీరు, ఇప్పుడు మీరు మీ హృదయమంతటితో విశ్వసించాలని నేను కోరుతున్నాను.

క్రైస్తవులందరూ ప్రార్థించండి.

221 "మీరు ప్రార్థన చేసినప్పుడు, మీరు వేటినైతే కోరుకుంటారో, వాటిని మీరు పొందియున్నారని నమ్మండి," అని నీవు వాగ్దానము చేశావన్న ఈ ఒక్క విషయాన్ని ఎరిగియున్నవారమై ఇప్పుడు, తండ్రీ, మేము ఈ ప్రజలను నీ నామములో ఆశీర్వదించాము. బంధించబడి మరియు మెలిత్రిప్పబడి ఆ మంచం మీదనున్న ఆ దయనీయమైన స్త్రీని నీవు ఆ మంచం మీదనుండి లేపగలిగితే, ప్రభువా, నీవు వారిలో ప్రతి ఒక్కరినీ లేపగలవు. వారు స్వస్థపరచబడి మరియు బాగవ్వున్నట్లు సరిగ్గా ఇప్పుడే అనుగ్రహించుము. తండ్రీ, నీ దీన సేవకుని ప్రార్థనను ఆలకించుము. ఇప్పుడు, ప్రభువా, దానిని అనుగ్రహించుము.

222 సాతానుడా, ఈ ప్రజలను బంధించినవాడా, ఇప్పుడు వారికి ప్రార్థన చేయబడినది, దేవుని ఆశీర్వాదాలు వారి మీదికి రావాలని కోరబడినది, నీవు ఓడిపోయినవాడవు.

223 యేసుక్రీస్తు నామములో, అక్కడ నుండి లేచి నిలబడండి! ఇదిగో, పక్షవాతమునకు గురైన ఒక స్త్రీ వస్తున్నది, కుర్చీలోనుండి లేచి, పైకి వస్తున్నది, పైకి లేపబడినది. ఇటు చూడండి, చక్రాలకుర్చీలో నుండి వస్తున్నది, ఎటువంటి సహాయము లేకుండా నడుస్తున్నది---ప్రభువును స్తుతించండి! ఇదిగో మరొకరు వస్తున్నారు, పక్షవాతముతో ఒక చక్రాలకుర్చీలో ఉన్న మరొక స్త్రీ, లేచి నిలబడి, దేవుడిని స్తుతించుచున్నది. అంతటా, దేవుడిని స్తుతిస్తూ, మనము మన చేతులను పైకెత్తుదాము. అది నిజము. అక్కడ లేచి నిలబడుము. ప్రభువైన యేసు నామములో, నీ కాళ్ళ మీద నిలబడుము! చిన్న బాబు, అక్కడ నీ చెయ్యిని ముందుకు చాపి స్వస్థత పొందుకొనుము. చక్రాలకుర్చీలు వెనుకకు జరపబడినవి. ప్రజలు, ఆ చక్రాలకుర్చీలలో పడిపోతున్నారు, మరియు మహిమకరమైన---హల్లెలూయా! దేవునికి స్తుతి కలుగును గాక!

51-0505 నాకు ఇవ్వబడిన ఆజ్ఞ
కల్వరి టెంపుల్
లాస్ ఏంజిల్స్, కాలిఫోర్నియా అమెరికా

TELUGU

©2026 VGR, ALL RIGHTS RESERVED

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org

కాపిరైట్ గమనిక

సర్వహక్కులు మావి. యేసుక్రీస్తు యొక్క సువార్తను వ్యాప్తిచేయు ఒక సాధనముగా, వ్యక్తిగత ఉపయుక్తము కొరకు ఉచితముగా పంచిపెట్టుట కొరకు హో ప్రింటర్ మీద ఈ పుస్తకమును ముద్రించవచ్చును. ఈ పుస్తకము అమ్మకూడదు. అమితముగా ప్రత్యుత్పత్తి చేయకూడదు. వెబ్ సైట్ లో పెట్టకూడదు. మరలాపొందుకొనుటకు రిట్రైవల్ సిస్టంలో ఉంచకూడదు. ఇతర భాషలలోకి తర్జుమాచేయకూడదు, లేక వాయిస్ ఆఫ్ గాడ్ రికార్డింగ్స్ వారి వ్రాతపూర్వకమైన అనుమతి తెలియబడకుండ నిధులు సేకరించుటకు ఉపయోగించ కూడదు.

మరింత సమాచారము కొరకు లేక యితరత్రా పరికరముల కొరకు దయచేసి సంప్రదించగలరు:

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org